జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | మంగళవారం 3 జూన్ 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516


విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## తిరిగి చలామణిలోకి రూ. 2000 నోట్లు?

- ఇంకా ఆర్థిక వ్యవస్థలో రూ.6,181 కోట్ల విలువైన రూ.2000 నోట్లు
- 2025 మే 31 నాటికి 98.26% నోట్లు మాత్రమే వెనక్కి
- ఆర్‌బీఐ ఇష్యూ ఆఫీసుల్లో మార్చుకునేందుకు అవకాశం
- పోస్టాఫీసుల ద్వారా కూడా ఖాతాల్లో జమ చేసుకునే సౌకర్యం
- 2023 మే 19న రూ.2000 నోట్ల ఉపసంహరణ ప్రకటన





భారత్, అమెరికాల మధ్య

## వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి

- వాణిజ్యం విషయంలో రెండు దేశాలు కలిసి పనిచేయాలనే భావనతో ఉన్నాయి
- ఈ సమస్యను ఇరుదేశాలు ద్వైపాక్షికంగా పరిష్కరించుకుంటాయి
- జూన్ చివరికి ఇరుదేశాల మధ్య తాత్కాలిక వాణిజ్య ఒప్పందంపై అంగీకారం కుదిరే అవకాశం
- కేంద్ర మంత్రి పీయూష్ గోయల్



## రాజీనామా చేస్తా..


- జగన్‌కి లోకేశ్ ఓపెన్ ఛాలెంజ్
- 'వైఎస్ జగన్ గారికి ఓపెన్ ఛాలెంజ్.. మీరు చేసిన ఆరోపణలు నిరూపిస్తే నేను నా మంత్రి పదవికి రాజీనామా చేస్తా
- మీరు చేసిన ఆరోపణలు తప్పని తేలితే రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పండి చాలు.
- 'మీ ఐదేళ్ల విధ్వంస పాలనలో ఒక్క కంపెనీ తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను ఇతర రాష్ట్రాలకు తరిమేశారు.

ఇంటర్నెట్ డెస్క్

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఓపెన్ ఛాలెంజ్, ఫన్నీ.. ఫన్నీ సెటైర్లు విసిరారు ఏపీ మంత్రి నారా లోకేష్. ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారు అంటూ జగన్ చేసిన ఆరోపణలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు లోకేష్. బురద జల్లి ప్యాలస్‌లో దాక్కోవడం కా దు.. చేసిన ఆరోపణలు నిరూపించండంటూ - మిగతా3లో

## కొల్లేరు వాసుల సమస్యను
# పరిష్కరించాలి

- పర్యావరణ పరంగా కీలకమైన కొల్లేరు సరస్సును తప్పక రక్షించుకోవాలి
- "కొల్లేరు నీటిని సముద్రంలోకి తీసుకెళ్లే ఉప్పుటేరులో ఆక్రమణలు తొలగించాలి
- కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి.
- సీఎం చంద్రబాబు



అమరావతి

పర్యావరణం పరంగా కీలకమైన కొల్లేరు సరస్సును తప్పక రక్షించుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. కొల్లేరు వాసుల సమస్యలను మానవీయ కోణంలో పరిష్కరించాల్సి ఉందన్నారు. కొల్లేరుపై కేంద్ర సంస్థల ఆదేశాలు, పర్యావరణం, కాంటూరు అంశాలపై సోమవారం సీఎం సమీక్ష నిర్వహించారు. కాంటూరు పరిధి వల్ల 3 లక్షల మంది ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. కొల్లేరు కాలుష్యం కాకుండా డ్రైన్ వాటర్‌కు ట్రీట్‌మెంట్ జరగాలన్నారు. "కొల్లేరు నీటిని సముద్రంలోకి తీసుకెళ్లే ఉప్పుటేరులో ఆక్రమణలు తొలగించాలి. కొల్లేరు పరిధిలో 20 వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ఉన్నాయి. కాంటూరు సమస్య ఉన్నందున ముందుగా వీరికి న్యాయం జరిగేలా చూడాలి. రాష్ట్ర ప్రతిపాదనలను సీఈసీ, సుప్రీంకోర్టు ముందుంచి వారిని ఒప్పించాలి. పర్యావరణంతోపాటు ప్రజలకూ న్యాయం జరిగేలా కార్యాచరణ ప్రారంభించాలి. 2033 నాటికి రాష్ట్రంలో పచ్చదనం 37శాతానికి, 2047 నాటికి 50శాతం పెరగాలి" అని చంద్రబాబు అన్నారు. ఈ నెల 5న కోటి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, కలెక్టర్లు పాల్గొనాలని ఆదేశించారు. బస్టాండు, రోడ్ల పక్కన, విద్యాసంస్థలు, ఆస్పత్రులు, ప్రభుత్వ కార్యాలయాల్లో ట్రీ గార్డులతో మొక్కలు నాటాలని సూచించారు.



కమల్ హాసన్ వ్యాఖ్యలను

## రాజకీయం చేయొద్దు


- కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్
- కర్ణాటక, తమిళనాడు మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉండాలి
- ఈ విషయాన్ని రాజకీయం చేయాల్సిన అవసరం లేదు

బాబుగారూ.. మీ అనుభవం

# ఏం నేర్పింది?

- వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి
- దశాబ్దాల అనుభవానికి ఏమైంది
- ఈ ఏడాది కాలంలోనే అడ్డగోలుగా అప్పులు చేసినా ప్రజలకు ఎలాంటి మంచి చేయలేకపోయారు
- ఆ అనుభవం ఈ ఏడాదిగా ఏం రాష్ట్రానికి ఏం ఇచ్చింది?.

గుంటూరు



చంద్రబాబు పాలన ఏడాదికి చేరువవుతున్న వేళ.. వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆసక్తికర వ్యాఖ్య చేశారు. దశాబ్దాల అనుభవానికి ఏమైందని.. ఈ ఏడాది కాలంలోనే అడ్డగోలుగా అప్పులు చేసినా ప్రజలకు ఎలాంటి మంచి చేయలేకపోయారని ఎక్స్ ఖాతాలో లెక్కలతో సహా సోమవారం ఆయన ఓ పోస్ట్ చేశారు. ఏడాది పాలనలో ఏపీ ఆర్థిక స్థితి.. చంద్రబాబు ప్రభుత్వం దిగజార్చుటంపై వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. "చంద్రబాబు గారూ.. దశాబ్దాల మీ అనుభవానికి ఏమైంది?. రాజకీయానుభవంతో పాటు ముఖ్యమంత్రిగా పని చేసి పాలనను లోతుగా అర్థం చేసుకున్నానని మీరే తరచూ చెబుతుంటారు కదా. కానీ, ఆ అనుభవం ఈ ఏడాదిగా ఏం రాష్ట్రానికి ఏం ఇచ్చింది?. కేవలం ఈ ఏడాది పాలనలో మీరు చేసిన అప్పులు.. ఐదేళ్ల మా హయాంలో చేసిన అప్పుల మొత్తంలో 44 శాతంగా ఉంది. ఒకవైపు వాస్తవం ఇలా ఉంటే.. మరోవైపు ఈ ఏడాది కాలంలో అభివృద్ధి, సంక్షేమం జాడే లేదు. మీ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ సరిగ్గా లేదనే వాస్తవాలను కాగ్, మోస్పి గణాంకాలే చెబుతున్నాయి" అంటూ ఒక పోస్ట్ చేశారాయన.



## టర్కీ ఆర్థికం.. అతలాకుతలం

- 2024లో టర్కీ భారత్‌కు ఆయుధాలు, రక్షణ సామగ్రి ఎగుమతులపై రహస్య నిషేధం విధించినట్లు ఆరోపణలు
- ఈ చర్యలు భారత్-టర్కీ సంబంధాలను మరింత దిగజార్చాయి.
- టర్కీ యొక్క పాకిస్తాన్ అనుకూల వైఖరి దీనికి ప్రధాన కారణంగా చెప్పబడుతోంది
- భారత్ ఈ నిర్ణయం ద్వారా జాతీయ భద్రతను పరిరక్షించడంతో పాటు, టర్కీ యొక్క పాకిస్తాన్ మద్దతు వైఖరికి గట్టి సందేశం

అరాచక శక్తులను కాపాడటానికి

# రాజకీయాన్ని వాడుకోవద్దు

- తెనాలిలో వాస్తవ పరిస్థితులు తెలుసుకుని పర్యటన చేయాలి
- జగన్ ప్రభుత్వ హయాంలో తెనాలిని గంజాయి అడ్డగా మార్చేశారు
- దీంతో పోలీసులు సైతం మిమ్మల్ని ఆపలేరనే విధంగా గంజాయి బ్యాచ్ తయారైంది
- గంజాయి మత్తు ద్వారా ఎంతో మంది యువత చెడు మార్గం పడుతున్నారు
- మంత్రి నాదెండ్ల మనోహర్




విజయవాడ

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మంగళవారం తెనాలిలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ పర్యటనపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. సోమవారం విజయవాడలో మంత్రి నాదెండ్ల మనోహర్ విలేకర్లతో మాట్లాడుతూ.. తెనాలిలో వాస్తవ పరిస్థితులు తెలుసుకుని పర్యటన చేయాలని వైఎస్ జగన్‌కు ఆయన సూచించారు. జగన్ ప్రభుత్వ హయాంలో తెనాలిని గంజాయి అడ్డగా మార్చేశారని విమర్శించారు. దీంతో పోలీసులు సైతం మిమ్మల్ని ఆపలేరనే విధంగా గంజాయి బ్యాచ్ తయారైందన్నారు. గతంలో తన స్నేహితుడి కుమారుడిని సైతం అడ్డుకొని దాడి చేశారని ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ గుర్తు చేశారు. అయితే ఎన్నికల సమయంలో వైసీపీ అభ్యర్థి బహిరంగ సభలో ఐదు నిమిషాల్లోనే ఎన్నిక - మిగతా3లో

# భారత్, అమెరికాల మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి

**ఇంటర్నెట్ డెస్క్:** ఉక్కు, అల్యూమినియంపై 50 శాతం సుంకాలు విధిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన ప్రకటనపై అగ్రరాజ్యానికి, భారత్‌కు మధ్య వాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతున్నాయని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. ఈ ఒప్పందం విషయమై ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారత ప్రధాని నరేంద్ర మోదీ చర్చల్లో పాల్గొన్న సమయంలోనూ మాట్లాడుకున్నారన్నారు. వాణిజ్యం విషయంలో రెండు దేశాలు కలిసి పనిచేయాలనే భావనతో ఉన్నాయన్నారు. ఈ సమస్యను ఇరుదేశాలు ద్వైపాక్షికంగా పరిష్కరించుకుంటాయని వెల్లడించారు. ఇరుదేశాల మధ్య ప్రతిపాదిత మధ్యంతర వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిపేందుకు అమెరికా అధికారుల బృందం ఈ వారం భారత్‌ను సందర్శించనుందని గోయల్ తెలిపారు. జూన్ చివరికి ఇరుదేశాల మధ్య తాత్కాలిక వాణిజ్య ఒప్పందంపై అంగీకారం కుదిరే అవకాశం ఉందన్నారు.




ఈవిషయంపై భారత వాణిజ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేష్ అగర్వాల్ గత నెలలో వాషింగ్టన్‌లో అధికారులతో ప్రతిపాదిత ఒప్పందంపై చర్చలు జరిపారని గోయల్ తెలిపారు. ప్రస్తుతం ఫ్రాన్స్‌లో అధికారిక పర్యటనలో ఉన్న గోయల్ ఆ దేశంతో వాణిజ్య, పెట్టుబడి సంబంధాలను పెంచుకోవడానికి అక్కడి నాయకులు, వ్యాపార ప్రతినిధులతో చర్చలు జరుపుతున్నారు. ప్రస్తుతం భారత్ నుంచి దిగుమతి అవుతున్న ఉక్కు, అల్యూమినియంపై ఉన్న 25 శాతం సుంకాలను జూన్ 4 నుంచి రెట్టింపు చేస్తామని ఇటీవల ట్రంప్ ప్రకటించారు. అయితే దీనివల్ల భారతీయ ఆటో మొబైల్-భాగాల ఉత్పత్తుల ఎగుమతిదారులు, ఉక్కు పరిశ్రమల రంగంపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరించారు. దీంతో అగ్రరాజ్యానికి చెందిన కొన్నిరకాల వస్తువులపై ప్రతీకార సుంకాలు విధించనున్నామన్న విషయాన్ని భారత్ ప్రపంచ వ్యాణిజ్యసంస్థ దృష్టికి తీసుకువెళ్లింది. భారత స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా.. అమెరికా వస్తువులకు ఇస్తున్న రాయితీలను నిలిపివేసి, దిగుమతి సుంకాలను పెంచనున్నట్లు దీనిలో వెల్లడించింది. ఈమేరకు ప్రపంచ వ్యాణిజ్యసంస్థ యూఎస్‌కు నోటీసులు పంపగా.. వాటిని అగ్రరాజ్యం తిరస్కరించింది.

# కమల్ హాసన్ వ్యాఖ్యలను రాజకీయం చేయొద్దు

**ఇంటర్నెట్ డెస్క్:** కన్నడ భాషపై ప్రముఖ నటుడు కమల్ హాసన్ చేసిన వ్యాఖ్యలు కర్ణాటకలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. అయితే, ఈ విషయమై తాను మాట్లాడదలుచుకోలేదని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పష్టం చేశారు. ఈ అంశానికి సంబంధించిన చరిత్ర తనకు తెలియదని అన్నారు. కర్ణాటక, తమిళనాడు మధ్య స్నేహపూర్వక సంబంధాలు ఉండాలని, ఈ విషయాన్ని రాజకీయం చేయాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. 'దీన్ని మనం రాజకీయ అంశంగా మార్చొద్దు. మనం ఇరుగుపొరుగు వారము. శత్రువులం కాదు. అందరం కలిసిమెలిసి జీవించాలి. కర్ణాటక నీళ్లు తమిళనాడుకు వెళతాయి. అక్కడి వారు ఇక్కడకు వస్తుంటారు. నాకు ఈ అంశానికి సంబంధించి చరిత్ర గురించి తెలియదు. అందుకే, దీనిపై మాట్లాడదలుచుకోలేదు' అని డీకే శివకుమార్ స్పష్టం చేశారు. అంతకు మునుపు సీఎం సిద్ధరామయ్య కమల్ హాసన్‌ను విమర్శించారు. 'కన్నడ భాషకు సుదీర్ఘ చరిత్ర ఉంది. పాపం కమల్ హాసన్‌కు ఈ విషయం తెలియదు' అని ఇటీవల ఓ సమావేశంలో అన్నారు.



తన తాజా చిత్రం థగ్ లైఫ్ ప్రచార కార్యక్రమాల్లో భాగంగా బెంగళూరులో కమల్ హాసన్ మాట్లాడుతూ తమిళ భాష నుంచి కన్నడ వచ్చిందని అన్నారు. దీంతో, ఒక్కసారిగా వివాదం చెలరేగింది. వివిధ కన్నడ సంఘాలు నిరసనలకు తెరతీశాయి. కమల్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశాయి. కన్నడ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయంటూ భగ్గుమన్నాయి. క్షమాపణలు చెప్పకపోతే సినిమాను బ్యాన్ చేస్తామని హెచ్చరించాయి. కమల్ హాసన్ మాత్రం తన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. తన తప్పు ఉంటే క్షమాపణలు చెప్పి ఉండే వాడినని అన్నారు. సినిమాపై నిషేధం హెచ్చరికల గురించి కూడా స్పందించారు. తనకు న్యాయం, చట్టంపై నమ్మకం ఉందని చెప్పారు. భారత్ ప్రజాస్వామిక దేశమని అన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం కన్నడ ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్.. థగ్ లైఫ్ సినిమా రాష్ట్రంలో విడుదల కాకుండా బ్యాన్ చేసింది.

# తిరిగి చలామణిలోకి రూ. 2000 నోట్లు?

**న్యూఢిల్లీ :** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ. 2000 నోట్ల గురించి కీలక ప్రకటన చేసింది. వీటిని మే 19, 2023న ఉపసంహరించాలని నిర్ణయించినప్పటికీ, రెండేళ్ల తర్వాత కూడా ప్రస్తుతం రూ. 6,181 కోట్ల విలువైన నోట్లు ఇంకా ప్రజల వద్ద ఉన్నాయని ఆర్బీఐ డేటా సోమవారం తెలిపింది. ఈ నోట్లు ఇప్పటికీ చెల్లుబాటు అవుతాయని, అంటే వాటిని లావాదేవీల కోసం ఉపయోగించవచ్చని ఖీఃఎ స్పష్టం చేసింది. ఆర్బీఐ రూ.2000 కరెన్సీ నోట్లను మార్కెట్ నుంచి ఉపసంహరించుకున్నప్పటికీ, అవి ఇంకా పూర్తి స్థాయిలో వెనక్కి రాలేదు. ఆర్థిక వ్యవస్థలో ఇప్పటికీ వేల కోట్ల రూపాయల విలువైన రెండువేల నోట్లు ఉన్నాయని ఆర్బీఐ తాజాగా వెల్లడించింది. రిజర్వ్ బ్యాంక్ తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం, 2025 మే 31 నాటికి ఇంకా రూ.6,181 కోట్ల విలువైన రూ.2000 నోట్లు ప్రజల వద్దే ఉన్నాయని తేలింది. 2023 మే 19న రూ.2000 నోట్లను చలామణి నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్బీఐ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆనాటికి చలామణిలో ఉన్న రూ.2000 నోట్లలో ఇప్పటికే 98.26 శాతం తమ వద్దకు తిరిగి వచ్చాయని ఆర్‌బీఐ తెలిపింది.

**పోస్టాఫీస్ ద్వారా..**

అయినప్పటికీ, మిగిలిన రూ.2 వేల నోట్లను ఆర్బీఐ 19 కేంద్రాల ద్వారా ఇప్పటికీ స్వీకరిస్తోంది. ఈ ఆఫీసులు దేశవ్యాప్తంగా ఉన్నాయి. కాబట్టి ప్రజలు తమ వద్ద ఉన్న ఈ నోట్లను అక్కడ డిపాజిట్ చేసుకోవచ్చని తెలిపింది. దీంతోపాటు అక్టోబర్ 9, 2023 నుంచి వ్యక్తులు, వ్యాపారస్తులు తమ రూ. 2000 నోట్లను ఇండియా పోస్ట్ ద్వారా ఖీఃఎ ఆఫీసులకు పంపవచ్చని వెల్లడించింది. ఈ నోట్ల విలువను వారి బ్యాంక్ ఖాతాల్లో జమ చేస్తారు. ఈ సౌలభ్యం ప్రజలకు సులభంగా నోట్లను తిరిగి ఇవ్వడానికి ఉపయోగపడుతుంది. వాస్తవానికి, ఈ నోట్లను బ్యాంకుల్లో మార్చుకోవడానికి లేదా డిపాజిట్ చేయడానికి ప్రభుత్వం 2023 అక్టోబర్ 7వ తేదీ వరకు గడువు ఇచ్చింది. ఆ గడువు ముగిసిన తర్వాత, అంటే 2023 అక్టోబర్ 9వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా ఉన్న 19 ఆర్బీఐ ఇష్యూ కార్యాలయాల్లో మాత్రమే ఈ నోట్లను మార్చుకోవడానికి లేదా తమ ఖాతాల్లో జమ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. వ్యక్తులు లేదా సంస్థలు నేరుగా తమ బ్యాంకు ఖాతాల్లో ఈ మొత్తాన్ని జమ చేసుకునే వెసులుబాటు కల్పించింది. ప్రజలు ఎందుకు తిరిగి ఇవ్వలేదు అనడానికి అందుకు అనేక కారణాలు ఉండవచ్చు. కొంతమంది మరచిపోయి ఉండవచ్చు. మరికొంత మందికి సమాచారం తెలియకపోవచ్చు. ఇంకొందరు ఈ నోట్లు వ్యక్తిగతంగా నిల్వ చేసుకుని ఉండవచ్చు. కారణం ఏదైనా సరే, ఖీఃఎ ఇప్పటికీ వాటిని తీసుకునేందుకు అవకాశం ఇస్తోంది. కాబట్టి వాటిని వీలైనంత త్వరగా మార్చుకోండి.




# టర్కీ ఆర్థికం..అతలాకుతలం

**న్యూఢిల్లీ :** టర్కీ ఇటీవలి సంవత్సరాలలో పాకిస్థాన్‌తో రాజకీయ, సైనిక సంబంధాలను బలోపేతం చేసింది. 2024లో టర్కీ భారత్‌కు ఆయుధాలు, రక్షణ సామగ్రి ఎగుమతులపై రహస్య నిషేధం విధించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ చర్యలు భారత్?టర్కీ సంబంధాలను మరింత దిగజార్చాయి. అదనంగా, టర్కీ కాశ్మీర్ విషయంలో పాకిస్థాన్‌కు మద్దతు ఇవ్వడం, భారత్‌కు వ్యతిరేకంగా దౌత్యపరమైన వైఖరి అవలంబించడం వంటివి ఈ నిర్ణయానికి కారణమయ్యాయి. భారత ప్రభుత్వం ఇండిగో ఎయిర్‌లైన్స్‌ను టర్కిష్ ఎయిర్‌లైన్స్‌తో ఉన్న విమాన లీజు ఒప్పందాన్ని ఆగస్టు 31, 2025 నాటికి ముగించాలని ఆదేశించింది. ఈ నిర్ణయం టర్కీ ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా దాని ఏవియేషన్ రంగానికి గణనీయమైన ఆఘాతం కలిగిస్తుంది. ఇండిగో భారత్‌లో అతిపెద్ద ఎయిర్‌లైన్ కావడంతో, ఈ ఒప్పందం ముగింపు టర్కిష్ ఎయిర్‌లైన్స్‌కు ఆర్థిక నష్టాన్ని తెస్తుంది.టర్కీ పాకిస్థాన్‌కు అందిస్తున్న డ్రోన్‌లు, ఇతర సైనిక సామగ్రి భారత భద్రతకు ముప్పుగా భావించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్ ఈ చర్యను తీసుకుంది. వాణిజ్య, విద్యా సంబంధాలు: భారత్ టర్కీతో వాణిజ్యం, విద్యా రంగాలలో సంబంధాలను సైతం తాత్కాలికంగా నిలిపివేసే అవకాశం ఉందని కొన్ని సోషల్ మీడియా పోస్టులు సూచిస్తున్నాయి. ఐఐటీ బొంబాయి, జేఎన్‌యూ వంటి సంస్థలు టర్కీతో సహకారాన్ని పునఃపరిశీలించే అవకాశం ఉంది.ఈ నిర్ణయం భారత్?టర్కీ దౌత్య సంబంధాలపై మరింత ఒత్తిడిని కలిగిస్తుంది. టర్కీ యొక్క పాకిస్థాన్ అనుకూల వైఖరి దీనికి ప్రధాన కారణంగా చెప్పబడుతోంది.భారత్ ఈ నిర్ణయం ద్వారా జాతీయ భద్రతను పరిరక్షించడంతో పాటు, టర్కీ యొక్క పాకిస్థాన్ మద్దతు వైఖరికి గట్టి సందేశం పంపింది. ఈ చర్య భారత్ యొక్క దృఢమైన విదేశాంగ విధానాన్ని, జాతీయ ఆసక్తులను కాపాడుకోవడంలో దాని నిబద్ధతను సూచిస్తుంది.టర్కీతో విమాన లీజు ఒప్పందాన్ని ముగించాలని ఇండిగోకు భారత్ ఆదేశించడం ద్వారా టర్కీ ఆర్థిక, వాణిజ్య రంగాలపై గణనీయమైన ప్రభావం చూపనుంది. ఈ చర్య భారత్?టర్కీ సంబంధాలలో కొత్త ఒత్తిడిని సృష్టించినప్పటికీ, జాతీయ భద్రత, దౌత్య సమతుల్యతను కాపాడుకోవడంలో భారత్ యొక్క స్పష్టమైన వైఖరిని ప్రతిబింబిస్తుందిభారత ప్రభుత్వం టర్కీతో వాణిజ్య సంబంధాలపై కఠిన నిర్ణయం తీసుకుంది. జాతీయ భద్రతా ఆందోళనలు, టర్కీ యొక్క పాకిస్థాన్‌కు మద్దతు నేపథ్యంలో, ఇండిగో ఎయిర్‌లైన్స్‌ను టర్కిష్ ఎయిర్‌లైన్స్‌తో విమాన లీజు ఒప్పందాన్ని మూడు నెలల్లో ముగించాలని కేంద్రం ఆదేశించింది. ఈ నిర్ణయం టర్కీ యొక్క ఇటీవలి చర్యలు, ముఖ్యంగా పాకిస్థాన్‌కు డ్రోన్‌లు, సైనిక సహాయం అందించడం వంటి వాటిపై భారత్ ఆందోళనలకు ప్రతిస్పందనగా వచ్చింది.టర్కీ ఇటీవలి సంవత్సరాలలో పాకిస్థాన్‌తో రాజకీయ, సైనిక సంబంధాలను బలోపేతం చేసింది. 2024లో టర్కీ భారత్‌కు ఆయుధాలు, రక్షణ సామగ్రి ఎగుమతులపై రహస్య నిషేధం విధించినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ చర్యలు భారత్?టర్కీ సంబంధాలను మరింత దిగజార్చాయి. అదనంగా, టర్కీ కాశ్మీర్ విషయంలో పాకిస్థాన్‌కు మద్దతు ఇవ్వడం, భారత్‌కు వ్యతిరేకంగా దౌత్యపరమైన వైఖరి అవలంబించడం వంటివి ఈ నిర్ణయానికి కారణమయ్యాయి.భారత ప్రభుత్వం ఇండిగో ఎయిర్‌లైన్స్‌ను టర్కిష్ ఎయిర్‌లైన్స్‌తో ఉన్న విమాన లీజు ఒప్పందాన్ని ఆగస్టు 31, 2025 నాటికి ముగించాలని ఆదేశించింది. ఈ నిర్ణయం టర్కీ ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా దాని ఏవియేషన్ రంగానికి గణనీయమైన ఆఘాతం కలిగిస్తుంది. ఇండిగో భారత్‌లో అతిపెద్ద ఎయిర్‌లైన్ కావడంతో, ఈ ఒప్పందం ముగింపు టర్కిష్ ఎయిర్‌లైన్స్‌కు ఆర్థిక నష్టాన్ని తెస్తుంది.టర్కీ పాకిస్థాన్‌కు అందిస్తున్న డ్రోన్‌లు, ఇతర సైనిక సామగ్రి భారత భద్రతకు ముప్పుగా భావించబడుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్ ఈ చర్యను తీసుకుంది. వాణిజ్య, విద్యా సంబంధాలు: భారత్ టర్కీతో వాణిజ్యం, విద్యా రంగాలలో సంబంధాలను సైతం తాత్కాలికంగా నిలిపివేసే అవకాశం ఉందని కొన్ని సోషల్ మీడియా పోస్టులు సూచిస్తున్నాయి. ఐఐటీ బొంబాయి, జేఎన్‌యూ వంటి సంస్థలు టర్కీతో సహకారాన్ని పునఃపరిశీలించే అవకాశం ఉంది.ఈ నిర్ణయం భారత్?టర్కీ దౌత్య సంబంధాలపై మరింత ఒత్తిడిని కలిగిస్తుంది. టర్కీ యొక్క పాకిస్థాన్ అనుకూల వైఖరి దీనికి ప్రధాన కారణంగా చెప్పబడుతోంది.భారత్ ఈ నిర్ణయం ద్వారా జాతీయ భద్రతను పరిరక్షించడంతో పాటు, టర్కీ యొక్క పాకిస్థాన్ మద్దతు వైఖరికి గట్టి సందేశం పంపింది. ఈ చర్య భారత్ యొక్క దృఢమైన విదేశాంగ విధానాన్ని, జాతీయ ఆసక్తులను కాపాడుకోవడంలో దాని నిబద్ధతను సూచిస్తుంది.టర్కీతో విమాన లీజు ఒప్పందాన్ని ముగించాలని ఇండిగోకు భారత్ ఆదేశించడం ద్వారా టర్కీ ఆర్థిక, వాణిజ్య రంగాలపై గణనీయమైన ప్రభావం చూపనుంది. ఈ చర్య భారత్?టర్కీ సంబంధాలలో కొత్త ఒత్తిడిని సష్టించినప్పటికీ, జాతీయ భద్రత, దౌత్య సమతుల్యతను కాపాడుకోవడంలో భారత్ యొక్క స్పష్టమైన వైఖరిని ప్రతిబింబిస్తుంది.

## అమెరికా దిగుమతులపై రాయితీలను తొలగించనున్న భారత్

**న్యూ ఢిల్లీ :** జూన్ 2 అమెరికా నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులకు ఇస్తున్న రాయితీలను క్రమంగా తొలగించాలని భారత్ భావిస్తున్నది. అంతేగాక అగ్రరాజ్యం నుంచి దిగుమతి అయ్యే లోహాలపై అధిక సుంకాలు విధించడానికి కేంద్ర సర్కారు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. భారత స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా అమెరికాకు చెందిన వస్తువులపై ప్రతీకార సుంకాలు విధిస్తామంటూ ప్రపంచ వాణిజ్య సంస్థ ద్వారా నోటీసులు ఇప్పించినా.. అమెరికా స్పందించకపోవడంతో భారత్ ఈ నిర్ణయం తీసుకుంది. కాగా అమెరికాకు చెందిన కొన్ని రకాల వస్తువులపై ప్రతీకార సుంకాలు విధించనున్నామన్న విషయాన్ని భారత్ ఇటీవల ప్రపంచ వ్యాణిజ్యసంస్థకు వెల్లడించింది.భారత స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిస్పందనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రపంచ వాణిజ్యసంస్థ ద్వారా అమెరికాకు నోటీసులు ఇప్పించింది. అయితే ఆ నోటీసులను అగ్రరాజ్యం తిరస్కరించింది. భారత్ నిర్ణయం బహుపాక్షిక వాణిజ్య నియమాలకు అనుగుణంగా లేదని పేర్కొంది. ఉక్కు, అల్యూమినియంపై తమ సుంకాలు భారత్ పేర్కొన్నట్లుగా 'భద్రతా చర్యలు' కాదని, జాతీయ భద్రతా పరిగణనలపై ఆధారపడి ఉన్నాయని తెలిపింది.ఈ విషయంపై భారత్‌తో ఎలాంటి చర్చలు నిర్వహించబోమని ట్రంప్ యంత్రాంగంలోని అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో అమెరికా దిగుమతులకు ఇస్తున్న రాయితీలను దామాషా ప్రకారం తొలగించాలని భారత్ భావిస్తోంది. అమెరికా నుంచి వచ్చే లోహాలపై అధిక సుంకాలు విధించడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలపై భారీఎత్తున టారిఫ్‌లు విధించారు.భారత్ నుంచి దిగుమతి చేసుకుంటున్న ఉక్కు, అల్యూమిని యంలపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు తొలుత ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు.. ఈ సుంకాలను జూన్ 4 నుంచి 50 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. దీనివల్ల 7.6 బిలియన్ డాలర్ల విలువైన భారత్ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడనుంది. దాంతో అగ్రరాజ్యం రక్షణాత్మక వైఖరిని అవలంభిస్తోందని తప్పుపడుతూ భారత్ ప్రపంచ వ్యాణిజ్యసంస్థను ఆశ్రయించింది.సరికొత్త వాణిజ్య ఒప్పందానికి భారత్, అమెరికా అత్యంత సమీపంలోకి వచ్చినట్లు వార్తలొస్తున్న వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. అమెరికాకు వాణిజ్యలోటును తగ్గించేందుకు భారత్ చాలా రాయితీలను ఈ డీల్ ద్వారా ఆఫర్ చేసినట్లు ప్రచారం జరిగింది. కాగా ప్రస్తుతం అగ్రరాజ్యం అనుసరిస్తున్న చర్యలతో ఆ రాయితీలకు కోతలు విధించే అవకాశం ఉంది.

## 'సర్' ని ఎవరు కాపాడే యత్నం చేశారు?



**చెన్నై:** అన్నామలై యూనివర్సిటీ క్యాంపస్‌లో ఓ యువతిపై గతేడాది జరిగిన అత్యాచార కేసులో ?39 ఏళ్ల జ్ఞానశేఖరన్ అనే వ్యక్తికి జీవితఖైదు విధిస్తూ చెన్నై మహిళా కోర్టు సోమవారం, జూన్ 2) తీర్పునిచ్చింది. జ్ఞానశేఖరన్‌ను దోషిగా తేల్చిన మహిళా కోర్టు.. కనీసం 30 ఏళ్ల జీవిత ఖైదు విధిస్తూ తీర్పును వెల్లడించింది. 2024లో అన్నామలై యూనివర్సిటీ క్యాంపస్‌లో జరిగిన అత్యాచార కేసుకు సంబంధించి గత కొన్నాళ్లుగా అధికార డీఎంకే, ప్రధాన ప్రతిపక్ష అన్నా డీఎంకేల మధ్య మాటల యుద్ధం జరుగుతూనే ఉంది. అయితే ఈ తీర్పులో ఇప్పటివరకూ నిందితుడిగా ఉన్న జ్ఞానశేఖర్‌ను ఎట్టకేలకు దోషిగా తేల్చింది మహిళా కోర్టు. ఆధారాలు నిరూపణ కావడంతో జీవితఖైదు విధించింది. ఈ తీర్పు తర్వాత ప్రధాన ప్రతిపక్షం అన్నా డీఎంకే.. డీఎంకే పార్టీని టార్గెట్ చేసింది. డీఎంకే మద్దతుదారుడైన జ్ఞానశేఖరన్‌ను కాపాడటానికి అధికార పార్టీ తన వంతు కృషి చేసిందంటూ సెటైర్లు వేసింది. ఎఫ్ఐఆర్‌లో 'సర్' అని పేర్కొనడాన్ని ఇక్కడ ఉదహరిస్తూ అన్నాడీఎంకే నేత పళనస్వామి.. డీఎంకే ప్రెసిడెంట్, సీఎం ఎంకే స్టాలిన్‌పై విమర్శలు గుప్పించాడు. 'ఇంతకాలం 'సర్'ని ఎవరు కాపాడారు?, ఈ కేసులో జ్ఞానశేఖరన్ తప్ప ఎవరు నిందితులు కాదు. మరి ఇంతకాలం పాటు విచారణ జరపడానికి డీఎంకే ప్రభుత్వం ఎందుకు ఆలస్యం చేసింది?, కాపాడే ప్రయత్నం చేశారు. సాక్ష్యాలన్నీ బలంగా ఉండటంతో ఇంకేమీ చేయలేకపోయారు' అంటూ పళనిస్వామి విమర్శించారు. తమ ప్రభుత్వం ఒకసారి అధికారంలోకి వస్తే అన్నింటికీ సమాధానం దొరుకుతుందని పేర్కొన్నారు. దీనికి సీఎం స్టాలిన్ బదులిస్తూ.. ' మేము పారదర్శకంగా ఉన్నాం కాబట్టే.. తొందరగా తీర్పు వచ్చింది. కోర్టు కూడా ఈ కేసులో పోలీసుల తీరును కూడా కొనియాడింది. మాకు ఎవరూ రక్షణ ముఖ్యం కాదు.. మహిళ రక్షణ అనేది మా ప్రభుత్వానికి అత్యంత ముఖ్యం అనే విషయం గుర్తించుకోండి' అని ట్వీట్ చేశారు.

**ఇంతకీ ఈ కేసు ఏంటంటే..**

గతేడాది డిసెంబర్ 23వ తేదీన జ్ఞానశేఖరన్ అన్నామలై క్యాంపస్‌లోకి ప్రవేశించాడు. అనంతరం ఆ బాధిత విద్యార్థిని స్నేహితురాలిపై దాడికి పాల్పడ్డాడు. ఆపై లైంగిక వేధింపులకు దిగడమే కాకుండా, అత్యాచారానికి ఒడిగట్టాడు. దీన్ని వీడియోగా చిత్రీకరించి ఆ యువతిని అక్కడే బ్లాక్ మెయిల్ చేశాడు. దీనిపై యువతి ఫిర్యాదు చేయగా, డిసెండర్ 24వ తేదీన కేసు నమోదైంది. ఆరు నెలల తర్వాత వచ్చిన తీర్పులో అతనికి 30 ఏళ్ల పాటు జీవితఖైదుతో పాటు రూ, 90 వేల జరిమానా విధించింది మహిళా కోర్టు. రోడ్డు పక్కన బిర్యానీలు అమ్ముకునే జ్ఞానశేఖరన్‌పై సుదీర్ఘమైన క్రిమినల్ రికార్డు కూడా ఉన్నట్లు పోలీస్ దర్యాప్తులో తేలింది.

## 16 మంది నక్సలైట్లు లొంగుబాటు.. నక్సల్స్ రహిత గ్రామంగా కెర్లపెండ


**సుక్మా:** వచ్చే ఏడాది మార్చికల్లా దేశంలో నక్సల్స్‌ను నిర్మూలించడాన్ని కేంద్రం లక్ష్యంగా పెట్టుకోవడంతో వారి లొంగుబాట్లు కొనసాగుతున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా పోలీసుస్టేషన్‌లో 16 మంది నక్సలైట్లు సోమవారం నాడు లొంగిపోయారు. లొంగిపోయిన నక్సలైట్లపై రూ.25 లక్షల రివార్డు ఉన్నట్టు ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు. వీరిలో తొమ్మిది మంది చింతలనగర్ పోలీసు స్టేషన్ పరిధిలోకి వచ్చే కెర్లపెండ విలేజ్ పంచాయతీకి చెందిన వారు ఉన్నారు. మావోయిస్టు సిద్ధాంతాలు, స్థానిక గిరిజనులపై అకృత్యాలకు విసిగిపోయి, ప్రభుత్వ పునరావాస విధానంతో జనజీవన స్రవంతిలో కలవాలని లొంగిపోయిన నక్సలైట్లు కోరుకున్నట్టు ఎస్పీ తెలిపారు.

**నక్సల్స్ రహిత గ్రామంగా కెర్లపెండ..**

పదహారు మంది నక్సలైట్లలో 9 మంది కెర్లపెండ గ్రామానికి చెందినవారే కావడంతో ఆగ్రామం నక్సల్స్ రహిత గ్రామంగా మారినట్టు అధికారులు తెలిపారు. ప్రభుత్వ స్కీమ్ ప్రకారం కోటి రూపాయలతో ఈ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని చెప్పారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'నియద్ నల్లనార్' (యువర్ గుడ్ విలేజ్) పథకం పట్ల వీరంతా ఆకర్షితులయినట్టు చెబుతున్నారు. లొంగిపోయిన వారిలో రీటా అలియాస్ దోడి సుక్కి (36) అనే మహిళ మావోయిస్ట్ సెంట్రల్ రీజనల్ కమిటీ (సీఆర్ఎస్)లో చురుకుగా వ్యవహరిస్తోంది. రాహుల్ పునెం (18) పీఎల్‌జీఏ సభ్యుడిగా ఉన్నారు. వీరి ఒక్కొక్కరిపై రూ.8లక్షల రివార్డు ఉంది. మరొకరిపై రూ.3లక్షలు, ముగ్గురిపై రూ.2లక్షల చొప్పున రివార్డు ఉంది. కాగా, గత ఏప్రిల్‌లో బడేసట్టి గ్రామాన్ని నక్సల్స్ రహిత గ్రామంగా ప్రకటించారు.

# కేబినెట్ లో ఎర్త్...బెర్త్...
# పది రోజుల్లో విస్తరణ...


**విజయవాడ :** కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. జూన్ 4 నాటికి కూటమి ఏడాది పాలన పూర్తి చేసుకోనుంది. గత ఏడాది జూన్ 4న ఫలితాలు వచ్చాయి. టిడిపి కూటమి సూపర్ విక్టరీ సాధించింది. అయితే అభివృద్ధి పనులపై ఫుల్ ఫోకస్ పెట్టింది. అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభించింది. ఈ నెలలోనే రెండు కీలక పథకాలకు శ్రీకారం చుట్టనుంది. అయితే రాజకీయంగా పట్టు పెంచుకునేందుకు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా పెద్ద ఎత్తున నామినేటెడ్ పదవులను ప్రకటించింది. అయితే ఇప్పుడు ఏడాది పాలన సందర్భంగా కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. ఇంకా పెండింగ్లో ఉన్న నామినేటెడ్ పదవులతో పాటు మంత్రివర్గ విస్తరణ చేపట్టాలని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. మెగా బ్రదర్ నాగబాబుకు మంత్రి పదవి పై హామీ ఇచ్చారు. ఒకవేళ మంత్రివర్గ విస్తరణ జరిగితే నాగబాబు తో పాటు బిజెపి ఎమ్మెల్యే ఒకరికి క్యాబినెట్లో అవకాశం కల్పించే పరిస్థితి ఉన్నట్లు తెలుస్తోంది.రాజ్యసభ పదవుల భర్తీ సమయంలో నాగబాబుకు సర్దుబాటు చేయలేకపోయారు. ఆ సందర్భంలో ఏపీ సీఎం చంద్రబాబు ప్రత్యేక ప్రకటన చేశారు. మెగా బ్రదర్ నాగబాబును రాష్ట్ర క్యాబినెట్లోకి తీసుకుంటున్నట్లు చెప్పుకొచ్చారు. అందుకు తగ్గట్టుగానే నాగబాబు ఎమ్మెల్సీ అయ్యారు. కానీ ఇంతవరకు ఆయనకు మంత్రి పదవి ప్రకటించలేదు. ఎప్పుడు అనేది ఇంతవరకు స్పష్టత రావడం లేదు. అయితే ఇప్పుడు ఏడాది పాలన పూర్తవుతున్న తరుణంలో కొందరు మంత్రుల పనితీరుపై సీఎం చంద్రబాబు అసహనంతో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో మంత్రివర్గ ప్రక్షాళన తప్పదని అభిప్రాయం వ్యక్తం అవుతుంది. మారుతున్న లెక్కలతో మంత్రివర్గ ప్రక్షాళన తప్పదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సీఎం చంద్రబాబు సైతం ఎప్పటికప్పుడు నివేదికలు తెప్పించుకుంటున్నారు. పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచిస్తున్నారు. అయితే కొందరి మంత్రుల పనితీరులో మార్పు రాకపోవడంతో వారిని మార్చేందుకు సిద్ధపడుతున్నట్లు ప్రచారం సాగుతోంది.ప్రస్తుతం రాష్ట్ర క్యాబినెట్లో ఒక మంత్రి పదవి ఖాళీగా ఉంది. 25 మంది మంత్రులకు గాను 24 మంది



మాత్రమే ఉన్నారు. ఖాళీగా ఉన్న ఆ స్థానాన్ని నాగబాబుతో భర్తీ చేస్తారు. అదే సమయంలో బిజెపికి మరో మంత్రి పదవి కేటాయించాలన్న డిమాండ్ వస్తోంది. ఇప్పటికే కేంద్రంలో తెలుగుదేశం పార్టీకి రెండు మంత్రి పదవులు కేటాయించారు. ఈ లెక్కన ఏపీలో కూడా బిజెపికి మరో మంత్రి పదవి ఇవ్వాలని కేంద్ర పెద్దలు కోరుతున్నట్లు సమాచారం. అయితే ఇప్పుడు బిజెపికి మంత్రి పదవి ఇవ్వాలంటే ఒక మంత్రి ఉద్వాసన ఖాయం. అయితే ఒకరినే మంత్రి పదవి నుంచి తొలగిస్తే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలుస్తోంది. పనితీరు బాగాలేని ఓ ముగ్గురు నుంచి ఐదుగురు మంత్రులను తొలగిస్తే.. వారి స్థానంలో కొత్త వారికి అవకాశం ఇవ్వొచ్చని ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. అయితే అనవసరంగా తేనె తుట్టను కదుపుతారా? అన్నది ఒక అనుమానమే.పనితీరు బాగా లేకపోవడంతో.. మహానాడు విజయవంతంగా పూర్తయింది. టిడిపి శ్రేణుల్లో జోష్ నెలకొంది. ఇటువంటి పరిస్థితుల్లో ఓ ముగ్గురు మంత్రులను తప్పిస్తారని ప్రచారం జరుగుతోంది. వారి పనితీరు ఏమాత్రం ఆశాజనకంగా లేదని తెలుస్తోంది. ఇంతకుముందే సీఎం చంద్రబాబు పలుమార్లు వారిని హెచ్చరించినట్లు సమాచారం. ముఖ్యంగా గోదావరి జిల్లాకు చెందిన ఓ మంత్రి పనితీరు అస్సలు బాగోలేదని.. ఆయనపై వివాదాలు నడుస్తున్నాయని ప్రచారం సాగుతోంది. ఇంకోవైపు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ఓ మంత్రి సైతం పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నారని తెలుస్తోంది. ఈ జాబితాలో రాయలసీమ జిల్లాకు చెందిన ఓ మంత్రి కూడా ఉన్నారని సమాచారం. అయితే టీడీపీలో చాలామంది ఆశావహులు ఉన్నారు. అనవసరంగా ఇప్పుడు మంత్రి పదవులను గెలికితే అసలుకే ఎసరు వస్తుందన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. అందుకే సీఎం చంద్రబాబు ఆచితూచి నిర్ణయాలు తీసుకునే అవకాశం కనిపిస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# శ్రీ శైలం ప్రాజెక్టుకు పొంచి ఉన్న ప్రమాదం

**కర్నూలు :** తెలుగు రాష్ట్రాలకు కీలకమైన శ్రీశైలం డ్యామ్‌కు పెద్ద ప్రమాదం పొంచి ఉందని నిపుణులు చెబుతున్నారు. గతంలోనే పలు నిపుణుల బృందాలు, ప్యానళ్లు, కమిటీలు డ్యామ్‌ను పరిశీలించాయి. శ్రీశైలం ప్రాజెక్టు గేట్ల నుంచి నీరు కిందపడే ప్రాంతంలో భారీ గుంత ఏర్పడి.. అది అంతకంతకూ పెరిగి పునాదులు బయటపడే వరకు వెళ్లింది అంటున్నారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ శ్రీశైలం డ్యామ్ దుస్థితిపై గతంలోనే ఆందోళన వ్యక్తం చేసింది. అసలు శ్రీశైలం డ్యామ్ ఎందుకు ప్రమాదంలో చిక్కుకుంది?.. ఎలా ఆ సమస్యను ఎలా పరిష్కరించాలనే చర్చ జరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్ట్ దగ్గర ప్లంజ్‌పూల్ గుంత పెద్దది కావడం వల్ల డ్యామ్‌కు ప్రమాదం పొంచి ఉందని నిపుణులు చెబుతున్నారు.డ్యామ్ దగ్గర నీరు భూమిని కోసుకుంటూ వెళ్లడంతో.. డ్యామ్ అడుగు భాగానికి కూడా ఆ గుంత వ్యాపిస్తుందని.. దాని వల్ల డ్యామ్ పునాదులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందంటున్నారు. ఇలా శ్రీశైలం ప్రాజెక్టుకు పెద్ద ప్రమాదం పొంచి ఉందని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెబుతోంది. శ్రీశైలం డ్యామ్ స్పిల్‌వే నుంచి గేట్లు ఎత్తి నీళ్లు కిందకు వదిలిన సమయంలో.. ఎత్తైన ప్రదేశం నుంచి నీళ్లు నేలపై పడితే గుంతలా ఏర్పడుతుంది. ఇప్పుడు శ్రీశైలం ప్రాజెక్ట్ దగ్గర కూడా అదే జరుగుతోంది.. శ్రీశైలం డ్యామ్ గేట్లు తెరిచన సమయంలో నీళ్లు పడిన చోట భూమిపై గుంత ఏర్పడి ప్రాజెక్ట్ పునాదుల వరకు వెళుతోంది.. దానిని ప్లంజ్ పూల్ అంటారు. అలా నీళ్లు పడటంతో రివర్ బెడ్‌ను కోసేస్తోంది.. ఆ క్రమంలో గుంత పెద్దదిగగా మరుతుంది. అక్కడ గుంత చాలా లోతు ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.వాస్తవానికి 1980లోనే ఈ సమస్య ఉందని గుర్తించారు.. దాని కోసం యాప్రాన్‌ను రక్షణగా నిర్మించారు. అలాగే ఇబ్బందులు రాకుండా స్టీల్ సిలిండర్లను ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాటుతో ఎత్తు నుంచి నీళ్లు కిందపడినా భూమి కొట్టుకుపోకుండా ఉంటుంది. కానీ 2009లో వరదలతో ఆ స్టీల్ సిలిండర్లు కూడా కొన్ని కొట్టుకుపోగా.. మరికొన్ని ధ్వంసం అయ్యాయి. ఆ గుంతను సెట్ చేయడానికి, అక్కడ మళ్లీ స్టీల్ సిలిండర్లు పెట్టడానికి, ఆ ప్లంజ్ పూల్ విస్తరించకుండా తక్షణ ఏర్పాట్లు చేయడానికి.. ఎడమ, కుడి వైపుల నది ప్రవాహం ఎక్కువగా వచ్చిన సమయంలో కొండచరియలు విరిగిపడకుండా, కోతకు గురికాకుండా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. గతంలో రిపేర్లకు రెండున్న కోట్లు అడిగితే రూ.40 లక్షలే ఇచ్చారని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ చెబుతోంది. ప్లంజ్ పూల్ పూర్తిస్థాయిలో రీడిజైన్ చేయాలన్నారు. మోడ్రన్ జియో టెక్నికల్ ఎక్విప్‌మెంట్ ఉండాలని సూచించారు.. ఈ ఎక్విప్‌మెంట్ ఉంటే డ్యామ్‌కు ఇబ్బందులుంటే పసిగట్టి అలర్ట్



చేస్తుంది అంటున్నారు.గతంలోనే ఈ ప్లంజ్‌పూల్ గుంత వల్ల శ్రీశైలం డ్యామ్‌కు ఇబ్బంది ఉందని నిపుణుల బృందాలు హెచ్చరించాయి. అయితే ఇటీవల ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై అధ్యయనం కోసం రూ.14 కోట్లు మంజూరు చేసింది అంటున్నారు. ప్రాజెక్టులోని ప్లంజ్‌పూల్ సమస్యపై అధ్యయనం చేయడానికి సీడబ్ల్యూపీఆర్‌సీకి అనుమతి ఇవ్వాలని ఇంజనీర్లు ప్రభుత్వానికి నివేదిక పంపారు. అలాగే ఇటీవల దీనిపై కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) సమావేశంలో చర్చించారు. తెలంగాణ అధికారులు వెంటనే అధ్యయనం చేయించాలని కోరారు.. ఏపీ ప్రభుత్వం త్వరగా నిర్ణయం తీసుకోవాలని బోర్డు సూచించింది. ప్రాజెక్టు ఇంజనీర్లు చంద్రబాబు ప్లంజ్‌పూల్ సమస్య, మరమ్మతుల గురించి వివరించారు. దీనిపై ఏపీ ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కేఆర్ఎంబీ సూచించింది. అయితే ఆ తర్వాత ఈ సమస్య పరిష్కారం దిశగా అడుగులుపడలేదు అంటున్నారు

### నిండు కుండలా ప్రాజెక్టులు

భారీ వర్షాలతో కృష్ణమ్మ పరవళ్లు పెడుతోంది. ఎగువన కురుస్తున్న వర్షాల ప్రభావంతో?కృష్ణా బేసిన్ లోని ప్రాజెక్టులు జలకళను సంతరించుకుంటున్నాయి. జూరాల నిండుకుండలా ఉండగా? మరోవైపు శ్రీశైలం ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది.కొద్దిరోజులుగా ఏపీకి ఎగువన ఉన్న రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ ప్రభావంతో కృష్ణమ్మ పరుగులు మొదలయ్యాయి. బేసిన్ లో ఉన్న అన్ని ప్రాజెక్టులకు వరద ప్రవాహం కొనసాగుతోంది. ఈ క్రమంలో తెలంగాణ పరిధిలోని జూరాల నిండుకుండను తలపిస్తోంది. జూరాలతో పాటు సంకుశుల నుంచి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారుజూరాలకు వరద ప్రవాహం ఎక్కువగా ఉండటంతో? కొన్ని గేట్లు కొంత మేర పైకి ఎత్తిని నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మరోవైపు జూరాల జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తిని కూడా ప్రారంభించారు. ప్రాజెక్ట్ కుడి, ఎడమ కాల్వలకు నీటిని విడుదల చేస్తున్నారు.ఇక జూరాల నుంచి కృష్ణమ్మ పరుగులు పెట్టడంతో.. శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతుంది. దీంతో డ్యామ్ లోని నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది ఉదయం రిపోర్ట్ ప్రకారం?. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 826 దాటింది. నీటినిల్వ 46 టీఎంసీలకుగా నమోదైంది. ఎగువ నుంచి 55,999 క్యూసెక్కుల వరద వస్తుండగా?ఔట్ ఫ్లో 800 ఉంది. వరద ప్రవాహం కొనసాగుతున్న క్రమంలో? నీటినిల్వలు మరింత పెరిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది.శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులుగా ఉంటుంది. ఫలితంగా శ్రీశైలం డ్యామ్ నిండడానికి మరికొన్ని రోజులు పడుతుంది. పూర్తిస్థాయిలో డ్యామ్ నిండాలంటే 885 అడుగులకు నీరు చేరాల్సి ఉంటుంది. పూర్తిస్థాయిలో నిండిన తర్వాత గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తారు. ఎగువ రాష్ట్రాల్లోనే కాకుండా ఏపీలోనూ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో?. శ్రీశైలం ప్రాజెక్ట్ ఈసారి ముందుగానే నిండటం ఖాయంగానే కనిపిస్తోంది.మరోవైపు నాగార్జున సాగర్ లో పరిస్థితి చూస్తే ఇవాళ ఉదయం రిపోర్ట్ ప్రకారం నీటిమట్టం 512.4 గా ఉంది. ఇక 135.78 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఇన్ ఫ్లో 10,176 గా ఉండగా? 10,176 క్యూసెకుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.ఇక పులిచింతల ప్రాజెక్టు వద్ద పరిస్థితి చూస్తే?. 159.77 అడుగుల నీటిమట్టం ఉంది. 25.29 టీఎంసీల నీటి నిల్వ ఉంది.ఇన్ ఫ్లో నిల్ ఉండగా? ఔట్ ఫ్లో 300 క్యూసెక్కులుగా ఉంది. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు పూర్తిస్థాయిలో నిండిన తర్వాత? గేట్లు ఎత్తితే పులిచింతలకు భారీగా వరద నీరు వచ్చి చేరే అవకాశం ఉంటుంది. మరోవైపు ప్రకాశం బ్యారేజీకి స్వల్పంగా వరద నీరు చేరుతోంది

## అరాచక శక్తులను కాపాడటానికి రాజకీయాన్ని వాడుకోవద్దు

-మొదటిపేజీ తరువాయి

పూర్తయిపోతుందన్నారని.. ఈ గంజాయి బ్యాచ్‌ను చూసుకునే ఆయన అలాంటి వ్యాఖ్యలు చేశారన్నారు. లా అండ్ ఆర్డర్ అంటే ఈ బ్యాచ్‌కు భయం లేకుండా తయారయిందని చెప్పారు. ఎన్నికల పోలింగ్ రోజు సుధాకర్ అనే వ్యక్తిని మీ పార్టీకి చెందిన గంజాయి బ్యాచ్ దాడి చేయడం నిజం కాదా? అని వైఎస్ జగన్‌ను మంత్రి నాదెండ్ల మనోహర్ సూటిగా ప్రశ్నించారు. అరాచక శక్తులను కాపాడటానికి రాజకీయాన్ని వాడుకో వద్దంటూ మాజీ సీఎం వైఎస్ జగన్‌కు హితవు పలికారు. తెనాలి పర్యటనపై ఆలోచించుకోవాలని వైఎస్ జగన్‌కు ఈ సందర్భంగా ఆయన కీలక సూచన చేశారు. గత ఐదేళ్లలో ఈ బ్యాచ్ ఎంత మందిని ఇబ్బంది పెట్టారన్నారు. ఇక తెనాలిలోని ఐతా నగర్‌లో ఎంతో మంది తల్లులు భయభ్రాంతులకు గురయ్యారన్నారు. గంజాయి మత్తు ద్వారా ఎంతో మంది యువత చెడు మార్గం పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి కోసం ఒక యువకుడు తల్లినీ కొట్టడానికి కూడా వెనకాడటం లేదన్నారు. వల్లభా పురం అనే గ్రామంలో గంజాయి విచ్చలవిడిగా విక్రయిస్తున్నారని చెప్పారు. మీ హయంలో లా అండ్ ఆర్డర్ కోసం మీరు ఏమి చేశారంటూ వైఎస్ జగన్‌ను ఆయన సూటిగా నిలదీశారు. తెనాలిలో పర్యటించి వైఎస్ జగన్ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. గతంలో అమలాపురంలో కులాలు మధ్య చిచ్చు పెట్టి లబ్ధి పొందాలని చూసిన విషయాన్ని అప్పుడే మర్చిపోయారా? అంటూ వైఎస్ జగన్‌కు మంత్రి నాదెండ్ల మనోహర్ చురకలంటించారు.

## రాజీనామా చేస్తా..

-మొదటిపేజీ తరువాయి

సవాల్ చేశారు. ఈ మేరకు నారా లోకేష్ తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ఎక్స్' లో.. 'ఫేక్.. ఫ్యాక్ట్' అంటూ జగన్ ఫొటోతో కూడిన ఒక పోస్ట్ చేశారు.

ఆ పోస్ట్ లో లోకేష్ ఏం చెప్పారంటే.. 'వైఎస్ జగన్ గారికి ఓపెన్ ఛాలెంజ్.. మీరు చేసిన ఆరోపణలు నిరూపిస్తే నేను నా మంత్రి పదవికి రాజీనామా చేస్తాను. మీరు చేసిన ఆరోపణలు తప్పని తేలితే రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పండి చాలు. ఆరోపణలు చేయడం, పారిపోవడం జగన్ రెడ్డి గారికి కొత్తేమీ కాదు. ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారు అంటూ మీరు తీవ్ర ఆరోపణ చేశారు. నేను స్పష్టంగా మరోసారి చెబుతున్నా.. ఉర్సా కంపెనీకి విశాఖలోని ఐటి పార్క్ హిల్ – 3 లో ఎకరం కోటి రూపాయలు చొప్పున మూడున్నర ఎకరాలు కేటాయించాం. కాపులుప్పాడలో ఎకరం యాభై లక్షల చొప్పున 56.36 ఎకరాలు కేటాయించాం. బురదజల్లి ప్యాలస్ లో దాక్కోవడం కాదు.. చేసిన ఆరోపణలు నిరూపించండి. ఛాలెంజ్‌కు సిద్ధమా జగన్ రెడ్డి గారు?' అంటూ సవాల్ చేశారు నారా లోకేష్.

ఇంకా, నారా లోకేష్ తన పోస్ట్‌లో ఏమన్నారంటే.. 'మీ ఐదేళ్ల విధ్వంస పాలనలో ఒక్క కంపెనీ తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను ఇతర రాష్ట్రాలకు తరిమేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నాం. పెద్ద ఎత్తున పెట్టుబడులు రాబడుతున్నాం. కంపెనీలు రావడం, యువతకు ఉద్యోగ అవకాశాలు రావడం చూసి మీరు తట్టుకోలేకపోతున్నారు. ఈనో వాడండి కాస్త రిలీఫ్ వస్తుంది.' అంటూ సెటైరికల్ చురకలంటించారు నారా లోకేష్. మరి ఈ సవాల్‌ను వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకుంటారో.. లేదో చూడాలి.ఇంటర్నెట్ డెస్క్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఓపెన్ ఛాలెంజ్, ఫన్నీ.. ఫన్నీ సెటైర్లు విసిరారు ఏపీ మంత్రి నారా లోకేష్. ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారు అంటూ జగన్ చేసిన ఆరోపణలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు లోకేష్. బురద జల్లి ప్యాలస్‌లో దాక్కోవడం కాదు.. చేసిన ఆరోపణలు నిరూపించండంటూ సవాల్ చేశారు. ఈ మేరకు నారా లోకేష్ తన సోషల్ మీడియా హ్యాండిల్ 'ఎక్స్' లో.. 'ఫేక్.. ఫ్యాక్ట్' అంటూ జగన్ ఫొటోతో కూడిన ఒక పోస్ట్ చేశారు. ఆ పోస్ట్ లో లోకేష్ ఏం చెప్పారంటే.. 'వైఎస్ జగన్ గారికి ఓపెన్ ఛాలెంజ్.. మీరు చేసిన ఆరోపణలు నిరూపిస్తే నేను నా మంత్రి పదవికి రాజీనామా చేస్తాను. మీరు చేసిన ఆరోపణలు తప్పని తేలితే రాష్ట్ర యువతకు క్షమాపణ చెప్పండి చాలు. ఆరోపణలు చేయడం, పారిపోవడం జగన్ రెడ్డి గారికి కొత్తేమీ కాదు. ఉర్సా కంపెనీకి విశాఖపట్నంలో ఎకరం రూపాయికే భూములు కట్టబెట్టారు అంటూ మీరు తీవ్ర ఆరోపణ చేశారు. నేను స్పష్టంగా మరోసారి చెబుతున్నా.. ఉర్సా కంపెనీకి విశాఖలోని ఐటి పార్క్ హిల్ – 3 లో ఎకరం కోటి రూపాయలు చొప్పున మూడున్నర ఎకరాలు కేటాయించాం. కాపులుప్పాడలో ఎకరం యాభై లక్షల చొప్పున 56.36 ఎకరాలు కేటాయించాం. బురదజల్లి ప్యాలస్ లో దాక్కోవడం కాదు.. చేసిన ఆరోపణలు నిరూపించండి. ఛాలెంజ్‌కు సిద్ధమా జగన్ రెడ్డి గారు?' అంటూ సవాల్ చేశారు నారా లోకేష్. ఇంకా, నారా లోకేష్ తన పోస్ట్‌లో ఏమన్నారంటే.. 'మీ ఐదేళ్ల విధ్వంస పాలనలో ఒక్క కంపెనీ తీసుకురాకపోగా ఉన్న కంపెనీలను ఇతర రాష్ట్రాలకు తరిమేశారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తున్నాం. పెద్ద ఎత్తున పెట్టుబడులు రాబడుతున్నాం. కంపెనీలు రావడం, యువతకు ఉద్యోగ అవకాశాలు రావడం చూసి మీరు తట్టుకోలేకపోతున్నారు. ఈనో వాడండి కాస్త రిలీఫ్ వస్తుంది.' అంటూ సెటైరికల్ చురకలంటించారు నారా లోకేష్. మరి ఈ సవాల్‌ను వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకుంటారో.. లేదో చూడాలి.

## ఆ మూడు శాఖలపైనే జనసేన దృష్టి

**విజయవాడ :** జనసేన అధినేత పవన్ కల్యాణ్ తమ పార్టీకి కేటాయించిన మూడు శాఖలపై మాత్రం ఫోకస్ పెట్టారు. ఉప ముఖ్యమంత్రిగా మిగిలిన శాఖలను ఆయన ఇటీవల కాలంలో పట్టించుకోవడం లేదు. ప్రభుత్వం ఏర్పాటయిన తొలినాళ్లలో హోంశాఖపై పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు అప్పుడు సంచలనమే అయ్యాయి. హోంమంత్రికి చేతకాకుంటే తాను ఆ శాఖను తీసుకోవాల్సి వస్తుందని కూడా అని ఆయన ఒకరకంగా టీడీపీకి కేటాయించిన శాఖలపై కూడా కాస్త కటువుగానే వ్యవహరించేవారు. కానీ గత కొద్ది రోజుల నుంచి మాత్రం తమ పార్టీకి కేటాయించిన శాఖల పర్యవేక్షణకు మాత్రమే పరిమితమయినట్లు కనిపిస్తుంది. మిగిలిన శాఖల జోలికి ఆయన పోవడం లేదు.ప్రధానంగా తాను నిర్వహిస్తున్న గ్రామీణాభివృద్ధి శాఖతో పాటు అటవీ శాఖపై కూడా ఇప్పటికే పట్టు సంపాదించిన పవన్ కల్యాణ్ స్థానిక సంస్థలకు నిధులను విడుదల చేయడంలో సక్సెస్ అయ్యారు. గ్రామీణ రహదారులను మెరుగుపర్చేందుకు కూడా నిధులను కేటాయించారు. ప్రతి గ్రామంలో రక్షిత మంచినీటి సదుపాయాన్ని కల్పించేలా తగిన చర్యలు తీసుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో పాటు వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలను కూడా రాష్ట్రానికి తీసుకు వచ్చి గ్రామీణాభివృద్ధి పాలనలో గతంలో ఎన్నడూ రాని విధంగా నిధులు రప్పించే ప్రయత్నం చేస్తున్నారు. కేంద్రంలోని బీజేపీ నేతలతో ఉన్న సత్సంబంధాలతో మెరుగ్గా నిధులను రాష్ట్రానికి తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. ఇక తన పార్టీకి చెందిన కందుల దుర్గేష్ కు పర్యవేక్షిస్తున్న సినిమాటోగ్రఫీ, టూరిజంపైన కూడా పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా ఫోకస్ పెట్టారు. ముఖ్యంగా సినీ థియేటర్లలో బంద్ కు ఎగ్జిబిటర్లు పిలుపు నిచ్చిన తర్వాత పవన్ కల్యాణ్ స్వయంగా రంగంలోకి దిగారు. థియేటర్లలో సోదాలు, దాడులు చేయిస్తూ ఆహార పదార్థాల ధరలను తగ్గించేలా చర్యలు తీసుకున్నారు. తన సినిమా హరిహర వీరమల్లు రిలీజ్ కు ముందు ఈ బంద్ నిర్ణయం పై ఆగ్రహంతో పవన్ ఈ దాడులు చేయిస్తున్నారన్న విమర్శలు వినిపించినప్పటికీ థియేటర్లలో ఆహార వస్తువుల ధరలు పది నుంచి ఇరవై శాతానికి తగ్గిస్తూ యాజమాన్యాలు నిర్ణయం తీసుకోవడంతో పవన్ చర్యల వల్లనేనని ప్రజలు భావిస్తున్నారు. మరో ముఖ్యమైన శాఖ పౌర సరఫరాల శాఖ. ఈ శాఖ చాలా కీలకమైనది కూడా. పేదలతో నిత్యం టచ్ లో ఉండే శాఖ కావడంతో పవన్ దీనిపై కూడా దృష్టిపెట్టారు. పవన్ కల్యాణ్ నేరుగా రంగంలోకి దిగి రేషన్ దుకాణాలను ఈ రోజు నుంచి రెండు పూటలా నిర్వహించేలా ఆదేశాలు విడుదల చేయించగలిగారు. అంతేకాదు ఆదివారం కూడా రేషన్ సరుకులు ఇవ్వాలని తెలిపారు. రేషన్ ను గత ప్రభుత్వం వాహనాల ద్వారా అందచేయడం వల్ల ఎక్కువగా దుర్వినియోగం అవుతుందని, అందుకే రేషన్ దుకాణాల ద్వారానే పంపిణీ చేయాలని నిర్ణయించడం వెనక కూడా పవన్ కల్యాణ్ ఆలోచన ఉంది. రేషన్ దుకాణాల్లో బియ్యంతో పాటు నూనె, పప్పు వంటి వస్తువులను కూడా చౌకగా సరఫరా చేయాలని నిర్ణయించారు.మొత్తం మీద పవన్ కల్యాణ్ మూడింటిపైనే దృష్టి పెట్టినట్లు కనిపిస్తుంది. తమకు అప్పగించిన శాఖల్లో వైఫల్యం ఉండకూడదన్నది ఆయన ఆలోచనగా ఉంది.

# సంపాదకీయం

## పార్లమెంటరీ డిప్లమసీ ప్రాముఖ్యత

పహల్గాం నేపథ్యంలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసేందుకు భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిందని.. ప్రపంచానికి చెప్పటానికి మన పార్లమెంటు బృందాలు పలు దేశాలు పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేప థ్యంలో పార్లమెంటరీ దౌత్యం ప్రాముఖ్యత గురించి తెలుసుకోవడం ముదావహం. రెండు దేశాల మధ్య వుండే చుట్టరికాన్ని దౌత్య సంబంధం అంటారు. ఇది రెండు ప్రభుత్వాల మధ్య నడిచే వ్యవహారం. ఈ వ్యవహారాన్ని నడపటానికి రాయబారులు, దౌత్య కార్యాలయాలు ఉంటాయి. ఇది ఒక ఎత్తైతే, రెండు దేశాల ప్రజల మధ్య సంబం ధాలను బలోపేతం చెయ్యటానికి అనధికార మార్గా లు చాలా ఉంటాయి. ఈ అనధికార మార్గాలు ప్రభుత్వ విధానానికి అనుగుణంగానే వుంటాయి. కానీ వీటి పరిధి విశాలంగా ఉంటుంది. ఈ మార్గాల్లో పార్లమెంటరీ దౌత్యం ముఖ్యమైనది. ఒక దేశ పార్లమెంటు నెరిపే దౌత్యంతో మరో దేశం సులభంగా కనెక్ట్ అవుతుంది. ఇది ఇరు ప్రజలకు మధ్య వ్యవహారం. అందుకే పార్లమెంటరీ దౌత్యాన్ని ట్రాక్ 2 డిప్లమసి అంటారు. పార్లమెంటు సభ్యులకుండే సౌలభ్యం దౌత్యవేత్తలకు ఉండదు. దౌత్యవేత్తలు ఒక చట్రంలో పని చేస్తారు.పార్లమెంటరీ బృందాలు ఒప్పందాలు చెయ్య వు. ఒడంబడికలు కుదుర్చుకోవు. అవి చేసేదల్లా ప్రజల మధ్య సుహృద్భావ వాతావరణం కలగ చెయ్యటమే. దౌత్యవేత్తలు ఒక మాట అన్నారంటే అది ప్రభుత్వ విధానం అవుతుంది. పార్లమెంటు సభ్యులు చెప్పేది ప్రజల మనోభావన. దానిలో ఒక భావోద్వేగం వుంటుంది. దాన్ని ప్రభుత్వ విధాన ప్రకటనగా చూడరు. పైగా వారి భాష దౌత్య భాషకు భిన్నంగా వుం టుంది. అందుకే పార్లమెంటు సభ్యుల మాటలు వినే వారు బాగా కనెక్ట్ అవుతారు. పార్లమెంటరీ దౌత్యం లో మరో ముఖ్యమైన విషయం, స్వదేశంలో ప్రభు త్వానికి విపక్షాలకు అభిప్రాయ బేధాలున్నా, విదేశీ గడ్డ మీద అందరూ ఒకే మాట మీద నిలబడతారు. ఇది మన సంప్రదాయం. అందుకే పార్లమెంటు బృం దాలు స్వేచ్ఛాయుత వాతావరణంలో పనిచేసినా, వారి మాట పార్టీ విధానంతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ విధానానికి అనుగుణంగా ఉంటుంది. ఇది మన పార్లమెంటరీ సంప్రదాయపు ఔన్నత్యం. విదేశాలతో సంబంధాలు పూర్తిగా ప్రభుత్వ పరిధిలోని అంశం. ఆ విషయాన్ని పూర్తిగా అవగాహన చేసుకునే పార్లమెంటు సభ్యులు వారి దౌత్యాన్ని నెరుపుతారు.పార్లమెంటరీ దౌత్యానికి ఫ్లెక్సిబిలిటీ ఉంటుంది. ఎందుకంటే దౌత్య అధికారు లకు లేని స్వేచ్ఛ వీరికి ఉంటుంది. అందుకనే కొన్ని సందర్భాల్లో ఒక ప్రభుత్వం మరో ప్రభుత్వానికి చెప్పటానికి వెనకాడే విషయాలను పార్లమెంటరీ దౌత్యం ద్వారా సాకారం అవుతుంది. పార్ల మెంటు బృందం ఒక దేశ పర్యటనకు బయల్దేరే ముందు ఆ బృందంలో సభ్యులు ఎవరు అనేది ఆయా పార్టీల నేతలు నిర్ణయిస్తారు. ప్రస్తుత సంద ర్భంలో ఆ సంప్రదాయాన్ని ప్రభుత్వం పాటించ లేదు. ఇటువంటి సమయంలో రాజకీయ కోణం లేకపోతే బాగుండేది. దేశ ప్రయోజనం ముఖ్యమైన ప్పుడు అన్ని పార్టీలను కలుపుకొని పోవాలి కదా. అలా చేయకపోవటం అనుచితం. దానిమీద వివాదం చెయ్యటానికి ఇది సరైన సమయం కాదు. పార్లమెంటరీ బృందం పర్యటనకు ఒక దేశం వెళ్లే ముందు చాలా కసరత్తు ఉంటుంది. అక్కడ చర్చల్లో ఏ అంశాలు ప్రస్తావనకు వస్తాయి? దానికి మన వారి స్పందన ఎలా వుండాలి? అవతలి వారితో మనం ఏ అంశాలను, ఏ మేరకు కదపాలి? అన్న విషయాల మీద విదేశాంగ శాఖ అధికారులు పార్లమెంటు సభ్యుల బృందానికి బ్రీఫింగ్ ఇస్తారు. సదరు బృందం పర్యటించే దేశానికి మనకు మధ్య వున్న సంబంధాల బలం, బలహీనత లాంటి అంశా లను అధికారులు వివరిస్తారు. ఆ అవగాహనతో పార్లమెంటు సభ్యులు దేశాల మధ్య సంబంధాలను బలోపేతం చేసేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తారు. ప్రభుత్వ అధినేతలుగానీ, మంత్రులుగానీ, దౌత్య అధికారులుగానీ వ్యవహరించటానికి కొన్ని ప్రోటోకాల్స్ వుంటాయి. పార్లమెంటు సభ్యులు ఈ ప్రోటోకాల్ చట్రంలో వుండరు. వీరికుండే సౌలభ్యం దౌత్యవేత్తలకు ఉండదు. పార్లమెంటు సభ్యులకు అనేక వర్గాలతో మాట్లాడుకునే స్వేచ్ఛ ఉంటుంది. ఆ వర్గాల వారు పార్లమెంటు సభ్యులతో పాటుగా, ఆ దేశ మేధావులు, కవులు, కళాకారులు, విద్యా వేత్తలు, మీడియా సంస్థలు, అక్కడ స్థిరపడిన మన దేశపు సంతతి వారు.. వీరందరితో కలివిడిగా మాట్లాడే అవకాశం పార్లమెంటు బృందాలకు ఉంటుంది. అందుకే 'ఆపరేషన్ సిందూర్'ను ప్రపం చానికి చెప్పటానికి, ప్రపంచ ప్రజాభిప్రాయాన్ని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కూడగట్టటానికి భారత ప్రభుత్వం పార్లమెంటరీ బందాలను పలు దేశాలకు పంపిస్తోంది. ఈ మధ్యకాలంలో దేశాల ప్రజల మధ్య ద్వైపాక్షిక సత్సంబంధాలు బలోపేతం అవ్వటానికి పార్లమెంటు దౌత్యం ఒక ముఖ్యమైన ఛానల్‌గా ప్రాచుర్యంలోకి వచ్చింది. పార్లమెంటు బృందాలు మరో దేశంలో పార్లమెంటు సభ్యులకు మన దేశం పట్ల సుహృద్భావ వాతావరణం కలిగిస్తాయి. అలాగే ఇతర దేశాల పార్లమెంటు బృందాలు కూడా మన దేశంలో పర్యటించినప్పుడు వారి దేశపు విధానాలకు అవగాహనా కల్పిస్తుంటాయి. ఇది పార్లమెంటరీ వ్యవస్థలో నిరంతరం జరిగే ప్రక్రియ. పార్లమెంటరీ దౌత్యాన్ని బలోపేతం చెయ్యటానికి మన దేశంలో పార్లమెంటరీ మైత్రీ సంఘాలు వున్నాయి. అవి రష్యా, చైనా, జపాన్, దక్షిణ కొరియా, మంగోలియా, వియత్నాం, శ్రీలంక, యూరోపియన్ యూనియన్, లాటిన్ అమెరికా లాంటి ప్రాంతాలతో అనుసంధా నమై మైత్రీ కార్యకలాపాలు కొనసాగిస్తున్నాయి. మరోవైపు బహు పాక్షిక పార్లమెంటు సంబం ధాలు నెరపటానికి కొన్ని అంతర్జాతీయ వేదికలు న్నాయి. అందులో ముఖ్యమైనవి కామన్‌వెల్త్ పార్లమెంటరీ అసోసియేషన్ (సీపీఏ), మరొకటి ఇంటర్ పార్ల మెంటరీ యూనియన్ (ఐపీ యూ). ఈ వేదికలు నిర్వహించే సమావేశాలు ఒక ఎజెండా ప్రకా రం నడుస్తాయి. ఉదాహరణకు పర్యావరణ సమతుల్యం, ఆహార భద్రత, బాలల హక్కుల పరిరక్షణ, లాంటి అంశాలు. ద్వైపాక్షిక సంప్రదింపులు ఒక ఎజెండా చట్రంలో ఇరుక్కొని వుండవు. 'ఆపరేషన్ సిందూర్' ఎందుకు చేపట్టవలసి వచ్చిందీ ప్రపంచానికి చెప్పటానికి మన పార్లమెంటు సభ్యు లు సరైన ప్రతినిధులు. ఉగ్రవాద ఘాతుకాలకు మనం బలి అవుతున్నాం కాబట్టి మన పోరాటం మనం చెయ్యాలి. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ప్రపంచ దేశాలను ఒప్పించాలి. మన పార్లమెంటు బృందాలు ఉగ్రవాదం మీద మన దేశం వైఖరిని వివరిస్తారు. ఈ వివరణ కేవలం విదేశీ పార్లమెంటు లకే కాక అక్కడ ప్రజా జీవితాన్ని ప్రభావితం చేసే పలుకుబడిగల వర్గాల వారికి కూడా వివరిస్తాయి. ఉగ్రవాదం జరిపే నరమేధానికి మన దేశం ఏ విధంగా నష్టపోయింది, ఏ విధంగా ఇప్పటివరకు సహనం వహించిందీ వివరిస్తారు. ఇవి ఇరు దేశాల ప్రజల మధ్య జరిగే సంప్రదింపులు. అవతలి వారు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇవ్వటం, సందేహా లను నివృత్తి చెయ్యటం, అమాయక ప్రజలు ఉగ్ర వాదానికి ఏవిధంగా బలి అవుతున్నారో వివరిం చటం ఇందులోని ముఖ్యమైన అంశాలు. ఉగ్రవా దానికి వ్యతిరేకంగా మనం చేసే పోరాటానికి ప్రపం చ మద్దతు కూడగట్టటానికి గట్టి ప్రయత్నం. 'ఆపరే షన్ సిందూర్' అనే సైనిక చర్య ద్వారా పాకిస్తాన్‌లో వున్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాము. కానీ ఉగ్రవాదం ధ్వంసం కాలేదు. అది ధ్వంసం కావా లంటే ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. అందు కోసం పాకిస్తాన్ మీద ఒత్తిడి తేవాలి. ఉగ్రవాదం ముప్పు ఎప్పుడు, ఎక్కడ కాలు మోపుతుందన్న విష యంలో ప్రపంచమంతా అప్రమత్తంగా ఉండవల సిన ఆవశ్యకతను, బాధను అనుభవించిన జాతిగా మనం వివరించాలి. 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో పాకిస్తాన్ అదేపనిగా అణ్వస్త్రాల ప్రస్తావన తేవటం ఒక విఫల మైన రాజ్యం చేసే బాధ్యతారాహిత్య ప్రేలాపనగా ప్రపంచానికి మనం చూపెట్టాలి. ఉగ్రవాదాన్ని ప్రపంచం ఒకింత ఉదాసీనతతో చూసినా, అణ్వ స్త్రాల విషయం అలా కాదు. 1945లో హిరోషిమా, నాగసాకి నగరాల మీద అణుబాంబులు వేసినప్పటి నుంచి నేటి వరకు అణ్వస్త్రాలను యుద్ధంలో ప్రయోగించాలన్న ఆలోచన ఎవరికీ రాలేదు, ఒక్క పాకిస్తాన్‌కి తప్ప. 1945 తరువాత ప్రపంచంలో ఎన్నో యుద్ధాలు జరిగాయి. కానీ ఏనాడూ అణు బాంబుల ప్రస్తావన తెరపైకి రాలేదు. అణ్వా యుధాలు ప్రయోగించితే మానవాళి మొత్తం న్యూక్లి యర్ నిర్యాణం ఎదుర్కోవలసి ఉంటుంది. కాబట్టి అస్థిరమైన రాజకీయ వ్యవస్థ చేతిలో అణ్వాయుధాలు ఎంత ప్రమాదమో, అ లాంటి ఆయుధాలను నిర్వీ ర్యం చేయవలసిన అవ సరం గురించి ప్రపంచానికి నొక్కి వొక్కాణించాలి.

## అనితర సాధ్యాలు సంగం లక్ష్మీబాయి సేవలు



తెలంగాణ సాయుధ పోరాటంతో పాటు స్వాతంత్ర్య సంగ్రామంలో మహిళలను ముందుండి నడిపించిన ధీర వనిత ఆమె. బాలికల, స్త్రీల సంక్షేమం కోసం నిరంతరం తపించి, జీవితాంతం చిత్త శుద్ధితో పాటుపడిన సేవా నిరతికి ప్రతిరూపం ఆమె. స్వాతంత్ర్య సమర యోధురా లుగా తామ్రపత్ర గ్రహీత ఆమె. శాసన సభ్యురాలిగా, విద్యా మంత్రిణిగా, ఆంధ్రప్రదేశ్ సామాజిక, సంక్షేమ సలహా బోర్డు కోశాధికారిణిగా, హైదరాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా విభాగం కన్వీనర్‌గా, ఆంధ్ర మహిళా సభ సభ్యురా లిగా, అంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ బాధ్యు రాలిగా సమర్థ వంతంగా పనిచేసి, ప్రశంసలు అందుకున్న బహుముఖ ప్రజ్ఞా శాలి ఆమె. ఆమే ఆంధ్రప్రదేశ్ నుండి లోక్‌సభ సభ్యురాలైన తొలి మహిళగా గుర్తింపు పొందిన సంగం లక్ష్మీబాయి. సంగం లక్ష్మీబాయి(జూలై 27, 1911 – జూన్ 3, 1979) 1911, జూలై 27 న ఘటకేసర్ సమీపం లోని ఒక కుగ్రామంలో జన్మిం చారు. బాల్యం లోనే తల్లి దండ్రులు, చిన్నతనం లోనే వివాహమై భర్త చని పోవడంతో ఆమె అనాథ అయ్యారు. చాలా చురుకైన బాలిక కావడంతో మద్రాసు ఆంధ్ర మహిళా సభలో చదువుకునే అవకాశం లభ్య మైంది. కార్వే విశ్వ విద్యాల యం, ఉన్నవ లక్ష్మీ బాయమ్మ ప్రారంభించిన శారదా నికేతన్, మద్రాసు ఆర్ట్స్ కళాశాలలో చదువు కున్నారు. అక్కడ ఉన్నత చదువుల అనంతరం తిరిగి హైదరాబాద్‌కు చేరు కున్నారు. నారాయణ గూడలో ఉన్న రాజా బహదూర్ వెంకట్రామి రెడ్డి ఉమెన్స్ కాలేజ్ హాస్టల్ బాధ్యతలు చూసు కుంటూనే మరోవైపు స్వాతంత్ర్యోద్యమంలో కీలకపాత్ర పోషించారు. ఎంతోమంది మహిళలను ఉద్యమాల్లో భాగస్వాములను చేశారు. ఆమె సాంఘిక సేవలోనే పూర్తి సమయం వెచ్చించి ఆ తర్వాత రాజకీయాలలో చేరారు. ఆమె విద్యార్థిగా ఉన్న రోజులలో సైమన్ కమీషన్ ను వ్యతిరే కించారు. ఉప్పు సత్యాగ్రహం (1930–31) లో క్రియాశీలంగా పాల్గొని ఒక సంవత్సరం జైలు శిక్ష అనుభవించారు. స్వామి రామానందతీర్థ ఆధ్వర్యంలో సాగిన నిజాం వ్యతిరేక ఉద్యమంలో ముఖ్య పాత్ర వహించారు. 1932లో శాసనోల్లంఘనలో పాల్గొని అరెస్ట్ అయి రాయవెల్లూరు జైలులో శిక్ష అనుభవించారు. ఆమె వినోభా భావే యొక్క తొలి పాద యాత్రకు తెలంగాణ లో సారథ్యం వహించారు. 1950లో భూదానోద్యమ యాత్ర కోసం తెలంగాణకు వచ్చిన ఆచార్య వినోబా బావే ఉపన్యాసాలను తెలుగులోకి అనువదించారు. ఆయన సందేశాన్ని ప్రజల్లోకి తీసు కెళ్లడంతో పాటు 16 గ్రామాలు తిరిగి 314 ఎకరాల భూమిని సేకరించారు. 1947–48లో తెలంగాణ విమోచనో ద్యమం లోనూ పాల్గొన్నారు. విమోచన అనంతరం సేవా కార్యక్ర మాలలో పాల్గొన్నారు. ఆమె 1952 లో నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజక వర్గం నుంచి హైదరాబాదు రాష్ట్ర శాసనసభకు ఎన్నికయ్యారు. బూర్గుల రామకృష్ణారావు కేబినెట్‌లో విద్యాశాఖ సహాయ మంత్రిగా 1954 నుంచి 1956 వరకు బాధ్యతలు నిర్వర్తించారు. ఆమె హయాంలోనే తెలంగాణ జిల్లాల్లో బాలికల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీలు ప్రారంభ మయ్యాయి. మం త్రిగా సంపాదన మొత్తాన్ని స్త్రీ సేవాసదన్‌కు ఉపయో గించారు. 1955లో దాన్ని తన సహచరు లైన కేవీ రంగారెడ్డి, ఎ.శ్యామలా దేవి, పి.లలితాదేవి, పాశం పాపయ్య, ఎం.భోజ్‌రెడ్డితో కలిసి ఇందిరా సేవా సదన్‌గా రిజిస్టర్ చేయించారు. తద్వారా అనాథ మహిళలు, శిశువులకు ఉచిత విద్యనందించారు. సంతోష్ నగర్ చౌరస్తాలో ప్రస్తుతం ఐ.ఎస్.సదన్ గా పిలవబడుతున్న ప్రాంతంలో ఆమెకు రెండెకరాల స్థలంలో ఇల్లుండేది. తమ సొంత ఇంటిలోనే అనాథ శరణాల యాన్ని ప్రారంభించారు. అదే కాకుండా రాధికా మెటర్నిటీ హోమ్, వసు శిశువిహార్, మాశెట్టి హనుమంతు గుప్తా బాలికల ఉన్నత పాఠశాలల యొక్క స్థాపనలో ఆమె పాత్రలు మరిచి పోలేనివి.లక్ష్మీబాయి సేవల గురించి తెలుసుకున్న నాటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ స్వయంగా వచ్చి సాయం చేశారు. నాటి డిప్యూటీ సీఎం కొండా వెంకట రంగారెడ్డితో పాటు ఇందిరా గాంధీ కూడా సేవా సదనం నిర్వహణకు తోడ్పాటు అందించారు. 1957లో మెదక్ నియోజక వర్గం నుండి 2వ లోకసభకు ఎన్నికయ్యారు. 1962 లో 3వ లోకసభకు ఎన్నికయ్యారు. మూడవ సారి 1967లో 4వ లోకసభకు వరుసగా మెదక్ లోకసభ నియోజకవర్గం నుండి ఎన్నికయ్యారు. హైదరాబాదు యాదవ మహా జన సమాజం అధ్యక్షురాలిగా, అఖిల భారత విద్యార్థి సంఘం ఉపాధ్యక్షు రాలిగా, హైదరా బాదు ఫుడ్ కౌన్సిల్, ఆంధ్ర యువతి మండలి అధ్యక్షు రాలిగా పని చేశారు. ఆంధ్రప్రదేశ్ సామాజిక సంక్షేమ సలహా బోర్డుకు కోశాధి కారిణిగా, హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా విభాగ కన్వీ నరుగా ఉన్నారు. ఆమె పద్దెనిమిదేళ్ల పాటు ఆంధ్ర మహిళా సభ సభ్యురాలిగా ఉన్నారు. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, అఖిల భారత కాంగ్రెసు కమిటీ బాధ్యురాలిగా కొన్నాళ్లు పని చేశారు. స్వాతంత్ర్య సమర యోధురాలిగా గుర్తించిన భారత ప్రభుత్వం ఆమెకు తామ్రపత్రం ఇచ్చి గౌరవించింది. 1979లో మరణించే వరకు లక్ష్మీబాయి స్త్రీలు, బాలికల సంక్షేమం కొరకు నిర్విరామ, అసమాన కృషి చేశారు.

## ప్రత్యేకతల సమాహారం దుగ్గిరాల జీవనయానం



తమ తాత తండ్రుల నాటినుండి నివాసముంటున్న తమ ఆవాస స్థానాలను వదిలి, కేవలం ఒక వ్యక్తి చెప్పిన మాటలను తూ.చా తప్పకుండా పాటించి ఒక నిరసన తెలియ జేయడం కోసం లక్ష్య సాధన ధ్యేయంగా గ్రామాలనే వదిలి వెళ్ళిన ఉదంతం చరిత్రలో ఎక్కడా జరిగి ఉండదు. భారత స్వాతం త్ర్యోద్యమ సమయంలో ఒక అరుదైన స్ఫూర్తిదాయకమైన సంఘటన తెలుగు నేలపై జరిగింది. ఒకరు కాదు ఇద్దరు కాదు, పదులు కాదు వందలు కాదు, రెండు గ్రామాలకు చెందిన పదిహేడు వేల మంది ఆ సంఘటనలో స్వగ్రామాలు వదిలి సరి హద్దులు దాటి బయట సంవత్సర కాలంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటూ లక్ష్యం కోసం జీవితాలు గడపాలంటే అది సామాన్యమైన విషయం కాదు. అలా వేలాది మంది అభిమానాన్ని చూరగొని వారిని సంఘటితంగా ఒక్కటిగా నిలిపిన ఘనత ప్రముఖ స్వాతంత్ర సమర యోధుడు, తెలుగు వాడు దుగ్గిరాల గోపాలకృష్ణయ్య దక్కుతుంది. 1919 లో బ్రిటిష్ ప్రభుత్వం చీరాల, పేరాల రెండు గ్రామాలను కలిపి మునిసిపాలిటీగా విలీనం చేసినపుడు, అధిక పన్నులు చెల్లించడానికి వ్యతిరేకంగా జరిగిన సహాయ నిరాకరణోద్యమానికి గోపాల కృష్ణయ్య నాయకుడు. ఇది స్వాతంత్ర్య పోరాటంలో ఒక ముఖ్యమైన గాంధీజీ సందర్శించి అభినందించిన చీరాల పేరాల సమరం సుప్రసిద్ధం, ముఖ్య ఘట్టం. స్వాతంత్ర్య సమర యోధుల్లో ప్రముఖుడు దుగ్గిరాల గోపాల కృష్ణయ్య (జూన్ 2, 1889 – జూన్ 10, 1928) ఆయన గొప్ప నాయకుడు, సాహసికుడు, వక్త, కవి, గాయకుడు. ఆంధ్ర రత్న బిరుదు బిరుదాంకితుడు. కృష్ణా జిల్లా, పెనుగంచిప్రోలు గ్రామంలో 1889 జూన్ 2 న దుగ్గిరాల గోపాల కృష్ణయ్య జన్మించారు. ఆయన పుట్టిన మూడవ రోజునే తల్లి సీతమ్మ, మూడో ఏట తండ్రి కోదండ రామస్వామి మరణించారు. అప్పటినుండి పినతండ్రి, నాయ నమ్మల సంరక్షణలో పెరిగారు. కూచిపూడిలోను, గుంటూరు లోను ప్రాథమిక విద్య జరిగింది. హైస్కూలులో చదివే సమయంలోనే 'జాతీయ నాట్య మండలి' స్థాపించి సంగీత, నాటక కార్యక్రమాలు నిర్వహించారు. అయితే చదువుపై అంత శ్రద్ధ చూపక పోవడం చేత మెట్రిక్యులేషనులో తప్పారు. తరువాత బాపట్ల లో చదివి ఉత్తీర్ణుడయ్యారు. నడింపల్లి వెంకట లక్ష్మీ నరసింహారావు అనే ఒక మిత్రుని సాయంతో 1911లో స్కాట్లండు లోని ఎడింబరో విశ్వ విద్యాలయంలో ఎం.ఎ. చదివారు. తరువాత ఆనంద కుమార స్వామితో కలసి కొంతకాలం పని చేశారు. 1916లో తిరిగి భారతదేశం వచ్చిన దుగ్గిరాల, నాటి జాతీయ ఉద్యమానికి కేంద్రంగా వున్న బందరులోని జాతీయ కళాశాల లో ఉద్యోగంలో చేరారు. ఆ సమయంలో నందికేశ్వరుదు రచించిన 'అభినయ దర్పణం' అనే గ్రంథాన్ని "ఏష్ట్రవ వీఱతీతీశీతీ శీట +వర్‌బతీవ," అన్న పేరుతో సంస్కృతం నుండి ఆంగ్లంలోకి అనువదించారు. ఇది 1917లో 'కేంబ్రిడ్జ్ – హార్వర్డ్ యూనివర్శిటీ ప్రెస్' వారిచే ప్రచురించ బడడం విశేషం. 1920లో మహానందిలో జరిగిన ఆంధ్రమహాసభకు అధ్యక్షుడిగా ఒక అంగవస్త్రం, ఒక కండువా, మెడలో రుద్రాక్షమాలతో ప్రత్యక్షమయ్యారు. నాటి నుండి దాదాపుగా ఆయన జీవితం శ్రీరామచంద్రునికే అంకితమన్న రీతిలో సాగింది. 1921 లో గుంటూరులో ఒక సభలో "ఆంధ్రరత్న" అన్న బిరుదుతో ఆయనను సత్కరించారు. 1921లో బెజవాడ కాంగ్రెస్ సమావేశాలను దుగ్గిరాల తయారు చేసిన వెయ్యిమంది ఎర్రని చొక్కా కుంకుమ బొట్టు ధరించిన ఆ రామదండు సేవా దళమే విజయవంతం చేశారు. రామదండు దుగ్గిరాలకు నమ్మిన బంట్లుగా మిగిలారు. ఆయనలోని ప్రతిభకు అలిండియా కాంగ్రెస్ కార్యదర్శి పదవి దక్కింది. ఆ పదవి దక్కించుకున్న అతి పిన్న వయస్కుడు, తొలి ఆంధ్రుడు ఆయనే. జాతీయ కాంగ్రెస్ ఆఫీసును విజయ వాడలో పెట్టించింది దుగ్గిరాల గోపాలకృష్ణయ్యే. కుటిల రాజకీయ నేతల మధ్య ఇముడలేక, 1923 తర్వాత రాజకీయాలు తనకు వద్దని దూరంగా జరిగారు. తాను వ్యక్తిగా కొత్త జీవితానికి శ్రీకారం చుట్టారు. తెలుగు నాట జానపద కళా రూపాల పునరుద్ధరణకు, గ్రంథాలయాల వ్యాప్తికి గోపాల కృష్ణయ్య ఇతోధికంగా కృషి చేశారు. ఆయన ప్రచారం చేసిన జానపద కళారీతులు – తోలు బొమ్మలాట, జముకుల కథ, బుర్రకథ, వీధి నాటకాలు, సాము గరిడీలు, గొల్ల కలాపం, బుట్ట బొమ్మలు, కీలు గుర్రాలు, వాలకాలు, గోసంగి, గురవయ్యలు, సరదా కథ, కిన్నెర కథ, కొమ్ము బూర, జోడు మద్దెల, పల్లె సుద్దులు, తూర్పు భాగోతం, చుట్టు కాముడు, పిచ్చికుంట్లవాళ్ళ కథ, సాధనా శూరులు, పలనాటి వీర విద్యావంతులు తదితరాలు ఉన్నాయి. 'సాధన' అనే ఇంగ్లీషు పత్రిక, 'రామదండు అనే తెలుగు పత్రికలు నడిపారు. కాంగ్రెస్ వారి అవలక్షణాలను నాడే ఎత్తి చూపిన పత్రికలు అవి. అటువంటి పత్రికలను మూతపడే వరకు ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు శ్రమించారు. వ్యక్తుల్లో ఇంత సంకుచిత భావం, ఈర్ష్యా ద్వేషాలు వుంటాయని దుగ్గిరాల భావించలేదు. అటువంటి నాయకుల మధ్య కలిసి పని చేయటం కన్నా రామభక్తుడిగా శేష జీవితం గడపటం మంచిదను కున్నారు. తన భార్య ఆభరణాలు, వెండికంచం అమ్మిన డబ్బులతో కోదండ రామాలయం, రామలింగే శ్వర ఆలయం నిర్మాణం చేపట్టాలని భావించి పునాదుల వరకు నిర్మించారు. తన యావదాస్తి ఆ దేవాలయాలకే చెందాలని బహిరంగ వీలునామా రాసి ఆంధ్ర పత్రికలో ప్రకటించారు. గుంటూరులో చిన్న ఇంట్లో మకాం మారగా అప్పటికే ఆయనకు క్షయవ్యాధి సోకింది. సొంత ఇంటిలో కన్ను మూయాలన్న కోరికతోనే గుంటూరులో ఊరికి చివరిలో చిన్న ఇల్లు నిర్మించే యత్నం చేశారు. కిటికీలు, తలుపులు కాకుండానే అంత్య కాలం అందులో గడపాలని గృహ ప్రవేశ తంతు ముగించారు. తనకు అన్నింటికీ ఆ రాముడే దిక్కు. అన్నీ రామలీలలే అని చెప్పుకున్నారు దుగ్గిరాల. 28 మే, 1928న గృహప్రవేశం చేసి చుట్టూ వున్న పేదలకు అన్నదానం చేశారు. తన జీవితం అయి పోయిందని ఆయనకు అర్థమై, జూన్ 10న వైద్యుడు చూసి పరవాలేదని చెప్పినా దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నమ్మలేదు. ఆ రాత్రి తన మంచం పక్కన ఒక చాప పరచి వుంచమని కోరారు. రాత్రి పదిగంటల వేళ బాగా దగ్గుతూ, తనను మంచంమీద నుండి చాపమీదికి మార్చమన్నారు. అలా చాపమీద పరుండి తన ఇష్ట దైవమైన రాముని స్మరిస్తూ రాత్రి 10.45 సమయంలో ప్రాణం వదిలారు దుగ్గిరాల. ఆంధ్రరత్న బ్రతికింది కేవలం నాలుగు పదుల లోపే అయినా, విలువలతో కూడిన నిస్వార్థ సేవా నిరతికి ప్రతిరూపమైన దుగ్గిరాల జీవితం ఎందరికో ఆదర్శం. జూన్ 10, 1928 లో గోపాలకృష్ణయ్య మరణించారు.

# కూటమి ప్రభుత్వానికి పతనం మొదలైంది

ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కూటమి
ప్రజల ఆశలపై నీళ్లు జల్లిన చంద్రబాబు
కూటమి హయంలో రాష్ట్రం లో కరువైన అభివృద్ధి , సంక్షేమం
కూటమి మోసాలను ఎండగట్టేందుకే వెన్నుపోటు దినం కార్యక్రమం
కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు కదలి రావాలి
వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రజల్ని మోసం చేసి కళ్ళ బొల్లి మాటలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వ పతనం ఆరంభమైందని వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవింద రావు అన్నారు. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస లో తన కార్యాలయం వద్ద మీడియా తో ఆయన మాట్లాడారు. వైఎస్సార్సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు ఈ నెల 4 వ తేదీన ఆమదాలవలస లో నిర్వహించనున్న వెన్నుపోటు దినం కార్యక్రమానికి పార్టీ శ్రేణులు కదలి రావాలని ఆయన పిలుపునిచ్చారు. సూపర్ సిక్స్ హామీల అమలు పై ప్రశ్నిస్తూ,చంద్రబాబు చేస్తున్న మోసాలను నిలదీసే ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు ,అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యులు కావాలన్నారు. కూటమి ప్రభుత్వ హయంలో ఏడాదిలోనే రాష్ట్రంలో అవినీతి , అరాచక పాలనను చూస్తున్నామన్నారు. మోసపూరిత మాటలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచిందని, చంద్రబాబుకు వెన్నుపోటు పొడవడం వెన్నతో పెట్టిన విద్య అని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను ప్రశ్నిస్తూ వెన్నుపోటు దినం కార్యక్రమం తో చంద్రబాబు కళ్లు తెరిపించేందుకు ప్రజల తరపున వైకాపా ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఓటు ఎందుకు వేషామా అని అవేదన చెందుతున్నారని, ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని ఏడాది గడుస్తున్నా అమలు చేయకపోవడం కూటమి అసమర్థ పాలనను నిదర్శనమని తెలిపారు. చంద్ర బాబు పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి , సంక్షేమం కరువైయ్యాయన్నారు. హామీలను అమలు చేయకపోగా వాలంటీర్లు తొలగింపు , రేషన్ వాహనాలను తొలగించి ఎంతో మందిని రోడ్డున పడేశారన్నారు. కూటమి పాలనలో అన్ని వర్గాలకు అన్యాయమే జరిగిందని ఆరోపించారు. సంపద సృష్టించి పేదల బ్రతుకుల్లో వెలుగులు నింపుతామని చెప్పిన చంద్రబాబు పేదల జీవితాలను అంధకారంలోకి నెడుతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వైకాపా కార్యక్రమంలో వైకాపా నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళ అభివృద్ధి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన డా పసుపులేటి హరిప్రసాద్.



**జూన్ 2,తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి) :** విజయవాడలోని లేపాక్షి కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళ అభివృద్ధి చైర్మన్ గా డాఎఎ పసుపులేటి హరిప్రసాద్ బాధ్యతల ను ఈ నేపథ్యంలో డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ను జనసేన తిరుపతి పట్టణ కార్యదర్శి 44 వ వార్డు అధ్యక్షుడు సాయి దేవ్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛంతొ అందజేసి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వారి స్నేహితులు,జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మామిడి రైతులకు అండగా నిలవండి...

గిట్టుబాటు ధరను కల్పించండి..
తోతాపురిని పరిశ్రమలు కొనుగోలు చేసేవిధంగా చర్యలు చేపట్టండి
అధికారులకు సూచించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు...



**జూన్ 2, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** మామిడి సీజన్ నేపథ్యంలో మామిడి రైతులకు అధికారులు అండగా నిలవాలని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు సోమవారం ఓ ప్రకటనలో సూచించారు. అదే సమయంలో తోతాపూరి మామిడిని పరిశ్రమలు కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని, అన్నదాతలకు గిట్టుబాటు ధర కల్పించి, ఆదుకోవాలని ఆదేశించారు. ధరల పతనంతో మామిడి రైతులు దిగాలు అనే వార్త కథనం పై ఆయన స్పందించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మామిడి రైతుల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తుందని చెప్పిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు.., చిత్తూరు పార్లమెంటులో మామిడి బోర్డ్ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మామిడి రైతుల శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమిస్తుండడం అభినందనీయమన్నారు. మామిడి సీజన్లో మామిడి రైతులకు గిట్టుబాటు ధర కల్పించే అంశం పై ఇప్పటికే పలుమార్లు ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి, ఆ దిశగా.., దిశా నిర్దేశం కూడా చేసినట్లు ఆయన వివరించారు. అయితే సమీక్షా సమావేశాల సందర్భంగా తీసుకున్న నిర్ణయాలకు కట్టుబడి.., వాటిని తూచా తప్పకుండా అధికారులు అమలుపరచడం ద్వారా మామిడి రైతులకు మేలు చేసిన వారి మవుతామని అభిప్రాయపడ్డారు. అలా కాదని, అలసత్వం వహిస్తే సమస్య ఉత్పన్నమవుతుందనే విషయాన్ని జిల్లా యంత్రాంగం గ్రహించాలన్నారు. మామిడి రైతుల విషయంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించి, వారికి న్యాయం చేయాలని తెలియజేశారు. అప్పుడే ప్రభుత్వ ఆశయం కూడా నెరవేరుతుందని , మామిడి రైతుల కష్టానికి ఫలితం దొరుకుతుందన్నారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు.

## ప్రజా వినతులకు న్యాయ హామీ - జిల్లా ఎస్పీ

ప్రజా సమస్యల పరిష్కార వేదిక'లో 44 మంది అర్జీదారుల వినతుల స్వీకరణ...



**బాపట్ల మే 2 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ పాల్గొన్నారు జిల్లాలోని పలు ప్రాంతాల నుండి విచ్చేసిన 44 మంది అర్జీదారులు తమ సమస్యలపై వినతులు సమర్పించగా ఎస్పీ స్వయంగా అర్జీలను స్వీకరించి వారితో మాట్లాడారు భూ వివాదాలు కుటుంబ కలహాలు ఆస్తి తగాదాలు ఆర్థిక మోసాలు వంటి అంశాలపై వచ్చిన వినతులను చట్టపరంగా విచారించి వీలైనంత త్వరగా పరిష్కరించాల్సిందిగా సంబంధిత పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు ప్రతి అర్జీదారుడికి న్యాయం జరుగే వరకు పోలీస్ విభాగం బాధ్యతగా వ్యవహరిస్తుంది అని ఎస్పీ తుషార్ డూడి భరోసా ఇచ్చారు పిజిఆర్ఎస్ (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టమ్) ద్వారా వచ్చిన వినతులపై ఇప్పటికే తీసుకున్న చర్యల వివరాలను జిల్లా పోలీస్ కార్యాలయానికి నివేదిక రూపంలో పంపించాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పీ. జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్‌స్పెక్టర్ యు. శ్రీనివాసరావు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## రోజురోజుకి పెరుగుతున్న యోగాంధ్రకు ఆదరణ...

ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 2** అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మే నెల 21 నుంచి జూన్ 21 వరకు నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి రోజురోజుకి ఆదరణ పెరుగుతుంది. ఎంపీడీవో సిహెచ్. శ్రీనివాస బాబు, ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రతిరోజు యోగాపై శిక్షణ కార్యక్రమం జరుగుతుంది అన్నారు. మాస్టర్ ట్రైనర్స్ డాక్టర్ బీర. విజయబాబు, పోతుల. స్వామినాథ్, యోగాసనాలు, దానివల్ల ఉపయోగాల గురించి అవగాహన కల్పించారన్నారు. అలాగే జూనియర్స్ 10 సంవత్సరాలు నుండి 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు యోగా శిక్షణ ఇవ్వడం జరిగిందని ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు తెలియజేశారు. మండలంలోని వివిధ శాఖల ఉద్యోగులు, యువకులు, యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నారన్నారు. యోగ కార్యక్రమంలో 10 సంవత్సరాలు, 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు,నాయకులుప్రజలు పాల్గొన్నారు.

## చంద్రన్న కాలనీ (కొత్త పైడిపాక) ప్రత్యేక పంచాయతీ చేయాలని వినతిపత్రం అందజేత...

గునపర్తి చిన్ని, కుంచె. దొరబాబు..



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 2** పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత గ్రామమైన చంద్రన్న కాలనీ (కొత్త పైడిపాక) గ్రామాన్ని గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని చంద్రన్న కాలనీ ( కొత్త పైడిపాక) గ్రామస్తులు కోరారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జనసేన మండల అధ్యక్షులు గునపర్తి చిన్ని, టీడీపీ సీనియర్ నాయకులు కుంచె. దొరబాబు, ఆధ్వర్యంలో గ్రామస్థులు ఎంపీడీవో సిహెచ్. శ్రీనివాస బాబుని, కలిసి వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ పూర్వం నుండి ప్రత్యేక పంచాయతీగా ఉండేదని అన్నారు. నాన్ షెడ్యూల్ ఏరియాలలో పునరావాసం కల్పించారు అయితే చంద్రన్న కాలనీకి చెందిన గ్రామ ప్రజలంతా నాన్ ట్రైబల్ అని అన్నారు. మమ్ములను ఇటుకలకోట పంచాయతీలో కలిపి ఉన్నారన్నారు. చంద్రన్న కాలనీ(కొత్త పైడిపాక) గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే నూతన పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరారు. పంచాయతీకి కావాల్సిన అర్హతలు అన్నీ ఉన్నాయని తెలిపారు. లేదా నాన్ ట్రబుల్ పంచాయతీ పోలవరం లో మమ్మల్ని కలపాలని చంద్రన్న కాలనీవాసులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, మంగిన కొండబాబు తదితరులు ఉన్నారు.

## ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా కె .ఎస్ జవహర్ పదవి బాధ్యత స్వీకరణ

**దళితులకు అండగా ఉంటా**



**తాళ్లపూడి, జూన్2, ప్రజాజ్యోతి న్యూస్** విజయవాడ ఎస్సీ కమీషన్ కార్యలయంలో పదవిబాధ్యతలు చేపట్టిన కె.ఎస్. జవహర్ అనంతరం తుమ్మల పల్లి కళాక్షేత్రంలో అభినందన సభ ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా జవహర్ మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం చంద్రబాబు నాయుడు తన మీద నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. అంతేకాకుండాగతప్రభుత్వంలో అట్రాసిటీకేసులలాకాకుండా ఎస్సీ, ఎస్టీలకు ఎటువంటి విఘాతంకలిగినపార్టీలకతీతంగా తప్పకుండా న్యాయం జరిగేలాచూస్తానని అంతేకాకుండా దళితుల సంక్షేమం అభివృద్దే ప్రధాన ధ్యేయంగా ఎస్సీలకు అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సుజయకృష్ణరంగారావు ,నక్కా ఆనంద బాబు, మద్దిపాటి వెంకటరాజు,ఎంఎస్ రాజు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్,వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, బొడ్డువెంకటరమణచౌదరి,పిల్లిమాణిక్యాలరావు,బూరుగుపల్లి శేషారావు, పీతల సుజాత, బొరగం శ్రీనివాస్, రాయపాటి శైలజ, వర్ల రామయ్య, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ముళ్ళపూడి బాపిరాజు, కొవ్వూరు నియోజకవర్గయువనాయకులు ఎస్.రాజీవ్ కృష్ణ,నామా. సురేంద్రకుమార్,సిద్ధనరాధాకృష్ణ, మరియు భారీ ఎత్తున అభిమానులుకార్యకర్తలు పాల్గొన్నారు

## పూడికతీత పనులపై కమిషనర్ తనిఖీ



**బాపట్ల, జూన్ 2 (ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల పురపాలక సంఘ కమిషనర్ జి. రఘునాథ రెడ్డి ఈ రోజు 8వ వార్డు మల్లికార్జున బృందావనం వద్ద భీమునిగుంట వాగు పూడికతీత పనులను, కాపు కళ్యాణ మండపం మరియు మాణిక్యమ్మ నగర్ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రధాన డ్రైనేజీల శుభ్రతను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. 5వ వార్డు రైలుపేటలో నిర్మితమైన డ్రెయిన్, సూర్యలంక రోడ్డులోని అన్న క్యాంటీన్‌ను సందర్శించి ఆహార నాణ్యతపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావేదికలో పాల్గొన్నారు.

## కృష్ణబాబు సేవలు చిరస్మరణీయం ఎస్. రాజీవ్ కృష్ణ



**తాళ్లపూడి, జూన్2, ప్రజాజ్యోతిన్యూస్** కొవ్వూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెండ్యాల కృష్ణ బాబు మొదటి జయంతి సందర్భంగా సి ఎస్ ఆర్ నిధుల నుండి చాగల్లుమండలంబ్రాహ్మణగూడెం గ్రామంలో సుమారు 15 లక్షల రూపాయలు విలువ చేసే కాపు కమ్యూనిటీ హాలు మరియు గౌడ కమ్యూనిటీ హాలు ను ప్రారంభించిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎస్ రాజీవ్ కృష్ణ ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూనియోజకవర్గానికి కృష్ణ బాబు చేసిన సేవలనుమరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఓ.వి.పేట గ్రామస్తుల ఆధ్వర్యంలో వెంకటరమణ కు ఆత్మీయ వీడ్కోలు



**(బూర్జ) ప్రజా జ్యోతి :** మండలంలోని ఓవి పేట గ్రామంలో పశు వైద్యశాలలో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ పొన్నాడ వెంకటరమణ పదవీ విరమణ చేయడంతో ఓవి పేట గ్రామస్తులు ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సభ జరిగింది . ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ మెట్ట అమ్మాజమ్మ ముఖ్య అతిథిగా హాజరై వెంకటరమణ దంపతులను ఘనంగా సన్మానించారు, తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు సత్య మాస్టర్ మాట్లాడుతూ వెంకటరమణ రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేవారని. సుమారు ఏడు సంవత్సరాలు ఓవి పేట గ్రామంలో పనిచేసి అందరి మన్నలను పొందారని ఆయన అన్నారు. ముగింపులో పొన్నాడ వెంకటరమణ గ్రామస్తులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యరావు, రిటైర్డ్ డిప్యూటీ డిఈఓ ఇసాయి వెంకటరావు.బుడుమూరు రాజు, బుడుమూరు శ్రీరామమూర్తి .డాక్టర్ ఎస్ కరుణ గ్రామస్తులు పాల్గొన్నారు.

## జనంతో జనసేన ద్వారా ప్రజా సమస్యలకు పరిష్కార మార్గం

త్వరలో సంబంధిత అధికారులతో మాట్లాడనున్న సమన్వయకర్త రమాదేవి



**నందిగామ, జూన్ 02 - ప్రజాజ్యోతి** నందిగామ పట్టణంలో జనసేన పార్టీ ప్రధాన కార్యాలయం, జనసేన సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి ఆదేశాల మేరకు నందిగామలోని సోమవారం నిర్వహించిన జనంతో జనసేన కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు తమ సమస్యల్ని తెలియచేశారు. గత కొన్నిరోజులుగా నందిగామ నియోజకవర్గ ప్రధాన కార్యాలయం వివిధ ప్రాతంలో ఉన్న ప్రజాసమస్యలు వినతుల రూపంలో స్వీకరించడం జరిగింది. ముఖ్యంగా తాగునీరు,డ్రైనేజి సమస్యలు ,భూ సమస్యలు,పెన్షన్లు వంటివి ఎక్కువగా వచ్చాయి. త్వరలో సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. సోమవారం నిర్వహించిన జనంతో జనసేన కార్యక్రమంలో జనసేన నాయకులు ఆకుల వెంకట్ గారు,కొమ్మవరపు స్వామి గారు,అడవిరావులపాడు జనసేన నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్లు ప్రజల నుంచి నేరుగా అర్జీలు స్వీకరించారు.

# క్షయ వ్యాధిని అంతం చేయడమే లక్ష్యంగా వైద్య పరీక్షలు నిర్వహించాలి



**పోదూరు /పెనుగొండ, జూన్ 2,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్) :** జిల్లాలో క్షయ వ్యాధిని అంతం చేయడమే లక్ష్యంగా పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు.జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా సోమవారం పెనుగొండ మండలం సిద్ధాంతం టిబి యూనిట్ నందు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రధాన మంత్రి ఇంటెన్సిఫైడ్ టీబి ముక్త్ భారత్ క్యాంపెయిన్ ను జిల్లా కలెక్టర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రధానమంత్రి టీవీ ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా 60 సంవత్సరాల పైబడిన వారు, షుగర్ పేషెంట్స్, రోగానిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు, ఆల్కహాల్ తీసుకునేవారు, స్మోకర్స్, గతంలో టీబీ వ్యాధి బారిన పడినవారు, టిబీ వ్యాది గ్రాస్తుల ఇళ్లలో వున్నవారు వీరంతా పరీక్షలు చేయించుకోవా

లన్నారు.మన దేశాన్ని క్షయ వ్యాది లేని దేశంగా తీర్చిదిదాలని కోరారు. ప్రధానమంత్రి టీవీ ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం కింద ఎవరు ఎవరైనా సరే టీబీ పేషెంట్లకు పౌష్టిక ఆహారాన్నిఅందజేయడానికి దత్తతు తీసుకోవచ్చని, దీనికి తొలుత నిక్షయమిత్ర గా రిజిస్ట్రేషన్చేయించు కోవాల్సిందిగా కోరారు. టీబీ పేషెంట్లకు పౌష్టికాహార నిమిత్తం నెలకు రూ. 600 రూపాయల విలువగల పౌష్టికాహార సరుకులు ఇచ్చి నిక్షయమిత్రగా నిలవాలని కోరారు. దీనిలో భాగంగా జిల్లా కలెక్టర్ నిక్షయమి త్రాగా రిజిస్టర్ అయి 25 మంది పేషంట్లను దత్తత తీసుకోవడం జరిగిందన్నారు. గుర్తించిన 25 మందికి ఫుడ్ బాస్కెట్స్ ఆమె అందజేశారు. ఇండస్ట్రియల్ లిస్టులు, స్వచ్ఛంద సంస్థలు, స్వచ్ఛంద కార్యకర్తలు కూడా నిక్షయమిత్రగా ఉండాలని టీబీ పేషెంట్ల యొక్క ఆరోగ్యం మెరుగుపడేటట్టుగా సహకరించాలని కోరారు. చివరిగా జిల్లా కలెక్టర్ దత్తత తీసుకున్న 25 మంది క్షయరోగుల పౌష్టికాహార ఖర్చుకు సంబంధించిన చెక్కును డిప్యూటీ డిఎంహెచ్ఓకు అందజేశారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో జి.గీత బాయి, అడిసినల్ డిఎంహెచ్వో డాక్టర్ బి.భాను నాయక్, నరసాపురం ఆర్డీవో దాసిరాజు, పంచాయతీ ప్రెసిడెంట్, మెడికల్ ఆఫీసర్లు,డాక్టర్ సుప్రియ, డాక్టర్ సత్య, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 8న మద్దులమ్మ తల్లి వరద పాశం మహోత్సవం

**కంచికచర్ల, జూన్ 02 - ప్రజాజ్యోతి** కంచికచర్ల మండల పరిధిలోని గొట్టుముక్కల గ్రామంలో అటవీ ప్రాంతంలో గత 150 సంవత్సరాల క్రితం స్వయంభు గా వెలసిన మద్దులమ్మ తల్లి కి వరద పాశం ఈనెల 8న ఆదివారం పోస్తున్నట్లు ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది.మద్దులమ్మ తల్లి దేవాలయం దేవాలయం ప్రస్తుతం భక్తులు పర్యాటకులతో కిటకిటలాడుతోంది. వర్షాభావ పరిస్థితులలో ఈ తల్లికి వరద పాశం పోస్తే వర్షం తప్పనిసరిగా కురుస్తుందని పూర్వం నుంచి వస్తున్న ఆచారం. ఈ ఆచారాన్ని గొట్టుముక్కల, పరిటాల, నరసింహారావు పాలెం తదితర గ్రామాల ప్రజలు నమ్మకంతో మద్దులమ్మ తల్లికి వరద పాశం పోస్తూ ఉంటారు. మద్దులమ్మ తల్లి గుడి పక్కగా అడవి లోపల నుండి లోయ దిగు వరకు ఎన్నో సోయగాలతో పెద్ద జలపాతం ప్రత్యేకంగా జూలై నుండి జనవరి వరకు పూర్తిస్థాయిలో ఆ తర్వాత నెలలో పాక్షికంగా జలపాతం 365 రోజులు పారుతూనే ఉంటుంది. ఈ జలపాతం చూపరులను ఎంతో ఆనందదాయకంగా, ఉత్సాహంగా, ఉల్లాసంగా,ఉగ్రూతలూగిస్తూ జాలువారుతూ ఎంతో ఆకర్షణీయంగా ఉంటుంది. ఇటీవల విజయవాడ చుట్టుపక్కల ప్రాంతాల నుండి నుండి మద్దులమ్మ తల్లి గుడి ప్రాంగణంలో ఎన్నో ఆకర్షణీయమైన షూటింగులు షార్ట్ ఫిలింలు యువతీ యువకుల విహారయాత్ర వీడియో కార్యక్రమాలు ఎన్నో నిర్వహిస్తున్నారు.ఒకవైపు పచ్చని అడవి మరోవైపు నిండుగా ప్రవహిస్తున్న జలపాతం మరోవైపు సరదా సంతోషాల కోసం వచ్చే ప్రజలు ఇంకోవైపు మద్దులమ్మ తల్లిని పూజించేందుకు నిత్యం భక్తుల సందడి ఈ పరిసర ప్రాంత వాతావరణాన్ని ఎంతో ఆహ్లాదకరంగా మారుస్తుంది.ఇలా మద్దులమ్మ తల్లి గుడి 365 రోజులు ప్రజలతో కలకలలాడుతూ ఉంటుంది. ఈనెల 8 న మధ్యాహ్నం 12 గంటలకు అమ్మవారికి వేద పండితులు, పురోహితులు వరద పాశం పోస్తారు. చిరు చినుకులు పడటం ఆనవాయితీగా వస్తుంది. అమ్మవారి ఈ మహత్యాన్ని చూడ్డానికి భక్తులు వేలాదిగా వస్తారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున అన్నదానం చేస్తారు.



# పెనుగొండ మండలంలో సక్రమంగా సాగని ఉపాధి పనులు

**పోదూరు జూన్ 2,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్) :** పెనుగొండ మండలంలో ని పలు గ్రామాల్లో సకాలంలో ఉపాధి పనులు చూపక వ్యవసాయ కార్మికులకు సక్రమంగా పనులు దొరకటం లేదని వ్యవసాయ కార్మిక సంఘం పెనుగొండ మండల కార్యదర్శి ఎస్కే పాదుషా అన్నారు. ఏప్రిల్, మే నెలల్లో వెంకట్రాంపురం గ్రామంలో ఒక్కరోజు కూడా ఉపాధి పని చూపని దుస్థితి దాపురించింది అన్నారు. ఈనెల ఒకటో తేదీ నుండి వెంకట్రాంపురం గ్రామంలో రెవెన్యూ డిపార్ట్మెంట్లో పనిచేసే వీఆర్ఏ బుంగా గణేష్ ద్వారా పనులు మొదలు పెట్టారని కార్మికులు తెలిపారు. చాలామందికి పనులు అందుక సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధిపని చూపాలని డిమాండ్ నోటీసు ను గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్మికులు అందజేశారు.మునుమర్రు గ్రామంలో నెలరోజులు ఆలస్యంగా ఉపాధి పనిని మొదలు పెట్టారని, ఉపాధి కార్మికుడు కౌరు జగన్నాథం తెలిపారు. ఇప్పటి వరకు రెండు వారాలు మాత్రమే పనిని చూపించారని పెనుగొండ, సిద్ధాంతం గ్రామాల్లో కార్మికులు తెలిపారు. ములపర్రు, మునమర్రు, తామరాడ గ్రామాల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు లేక పనులు సక్రమంగా సాగడం లేదని, అధికారులు పర్యవేక్షణ సరిగా లేకపోవడంతో కార్మికులకు ఉపాధి సరిగా అందని దుస్థితి మండలంలో కొనసాగుతుందని విమర్శించారు. ఉన్నతాధికారులు తక్షణం ఉపాధి కార్మికులకు పని అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# నూతన ఎక్స్ సర్వీస్ మెన్ కమిటీ ఎన్నికలు

## పుట్టా ఆది శేషా రెడ్డి అధ్యక్షుడిగా ఎన్నిక

**శుభాకాంక్షలు తెలిపిన తాండ్ర సాంబశివరావు...**

**బాపట్ల జూన్ 2 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలోని విజయలక్ష్మీపురంలో అసోసియేషన్ కార్యాలయం లో బాపట్ల ఎక్స్ సర్వీస్ మెన్ వెల్ఫేర్ అసోసియేషన్కు ఎన్నికలు నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా నూతన కమిటీగా అధ్యక్షునిగా పుట్టా ఆది శేషా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్గా సిహెచ్ వి కృష్ణారావు, జనరల్ సెక్రటరీగా షేక్ మొహినుద్దీన్, జాయింట్ సెక్రటరీగా పీతా సారధి, కోశాధికారిగా పువ్వాడ యల్లమంద ఎన్నికయ్యారు.రాష్ట్ర అధ్యక్షుడు తాండ్ర మాట్లాడు తూ, నూతన కమిటీ సామర్థ్యవంతంగా పనిచేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పదవులు అలంకారప్రాయంగా కాకుండా, నిజమైన సేవాభావంతో వ్యవహరించాలని సూచించారు.కార్యక్రమంలో ముఖ్య సలహాదారులుగా తోట దుర్గారావు, ఆడిట్ మెంబర్లుగా షేక్ నిజాముద్దీన్, ఒక్క రామకృష్ణారెడ్డి, మునిపల్లె శ్రీనివాసరావు, సీనియర్ మహిళా సభ్యురాలిగా మాధవిలత నియమితులయ్యారు.మాజీ సైనికుల సంక్షేమం కోసం నూతన కమిటీ శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని వారు హామీ ఇచ్చారు. అనంతరం సభ్యులను పూలమాలలతో సత్కరించి మిఠాయిలు పంచారు.



## పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులకు న్యాయం చేస్తాం ఎమ్మెల్యే కోట్ల





**బేతంచెర్ల: జూన్ 02 ,(ప్రజా జ్యోతి)** బేతంచర్ల మండలానికి చెందిన సిమెంట్ నగర్ గ్రామంలో ఉన్న పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీని మేనేజ్మెంట్ వారు ఉద్దేశపూర్వకంగా, పూర్వకంగా పనులు చేయకుండా మూసివేసిన నేపథ్యంలో,ఆ సంస్థను తిరిగి ప్రారంభించి, కార్మికులకు ఉపాధి కల్పించాలని మరియు పెండింగ్లో ఉన్న వేతనాలు మరియు ఇతర బకాయిలు వెంటనే చెల్లించాలంటూ కార్మికులు యాజమాన్యంపై నిరసనగా ధర్నాకు దిగారు. ఈ ధర్నా కార్యక్రమానికి సంఘీభావంగా, డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి ప్రత్యక్షంగా హాజరై కార్మికులకు పూర్తి మద్దతు ప్రకటించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ...కార్మికుల న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా ఫ్యాక్టరీ పునఃప్రారంభం కోసం తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.ఫ్యాక్టరీ మూతపడటం వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా కష్టాలు ఎదుర్కొంటున్నాయని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే కోట్ల బేతంచెర్ల నగర పంచాయతీ గ్రామ వార్డు సచివాలయం 2ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.కార్యక్రమం మున్సిపాల్ కమిషనర్ హరిప్రసాద్ , మండల టిడిపి అధ్యక్షుడు ఉన్నం ఎల్లనాగయ్య ,టిడిపి పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మీ ,భీమేశ్వర రెడ్డి ,పోలూరు రఘువ రెడ్డి, మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి జాకిరిల్లాబేగ్ ,పాలశేఖర్ , కౌన్సిలర్ రామాంజనేయులు, టిడిపి సిమెంట్ నగర్ రాముడు ,నంద్యాల జిల్లా యువనాయకులు ఎస్సిసెల్ అధికార ప్రతినిది లొడ్డ శేఖర్ ,ఆర్ యస్ రంగాపురం టిడిపి నాయకులు వారల రాముడు ,లొడ్డ రామమద్దయ్య,

## ముందు చూపున్న నాయకుడు పవన్ కళ్యాణ్ - జనసైనికులకు పార్టీ అండగా ఉంటుంది

**జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి , శాసన మండలి సభ్యులు కొణిదెల నాగబాబు**



**పొందూరు,ప్రజా జ్యోతి న్యూస్ :** రాష్ట్ర స్థాయి నుండి గ్రామస్థాయి వరకు పార్టీ బలోపేతం కోసం పనిచేసే ప్రతీ ఒక్క కార్యకర్త పట్ల జనసేన పార్టీ అధినేత , డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ కు ఎల్లవేళలా ముందు చూపు ఉంటుందని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి , శాసన మండలి సభ్యులు కొణిదెల నాగబాబు అన్నారు. శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలం రాపాక గ్రామానికి చెందిన జన సైనికుడు పతివాడ సింహాచలం ప్రమాదవ శాత్తు రెండేళ్ల క్రితం మృతి చెందారు. ఈ మేరకు సింహాచలం కుటుంబానికి సోమవారం నాడు మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో రూ. 5 లక్షల ప్రమాద భీమా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్ , ఆమదాలవలస నియోజకవర్గం ఇన్చార్జి పేడాడ రామ్మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిసిని చంద్రమోహన్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఎల్లప్పుడూ పేదలకు అండగా ఉంటుందన్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతీ కార్యకర్తకు రూ. 5 లక్షలు ప్రమాద భీమా అందించడం వలన వారి కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు అందించినట్లు అవుతుందని తెలిపారు. కష్టాల్లో ఉన్నవారిని ఆదుకోవాలన్నదే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాపాక గ్రామానికి చెందిన జనసేన పార్టీ జాయింట్ సెక్రటరీ కొంచాడ చిన్నం నాయుడు , మండల జనసేన పార్టీ అధ్యక్షులు ఎలకల రమణ , కొంచాడ సాంబ మూర్తి ,తదితరులు పాల్గొన్నారు

## హెల్మెట్ ఉపయోగంపై యువకులకు కొత్తవలస గ్రామములో అవగాహన కార్యక్రమం నిర్వహించిన అనంతగిరి ఎస్సై డి. శ్రీనివాస్.



**అనంతగిరి జూన్. 2 ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్.శంకర్.** నేటి యువతరం వయసుతో సంబంధం లేకుండా ఇష్టం వచ్చినట్లు మోటర్ బైక్ వాహనాలు నడపడం వలన అనేక ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. యువతరాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర.రాష్ట్ర ప్రభుత్వాలు అనేక చర్యలు చేపడుతున్న. ప్రభుత్వాల ఆదేశాలను యువకులు పెడచెవిన పెట్టి నిర్లక్ష్యం చేస్తున్నారు. అందుకే రాష్ట్ర పోలీస్ యంత్రాంగం హెల్మెట్ ధరించండి. ప్రాణాలు కాపాడుకోండి అనేఅంశంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహణలో భాగంగ.మండలంలో ఎగువశోభ పంచాయతీ.కొత్తవలస గ్రామంలో సోమవారం నాడు అనంతగిరి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసరావు గ్రామ ప్రజలు. యువకులతో సమావేశమై వాహనాలు ఉన్న ప్రతి.ఒక్కరికి వాహనానికి సంబంధించిన పత్రాలు తప్పక ఉండాలని. మోటర్ వాహనం నడిపేటప్పుడు తప్పకుండా చొచధకులు హెల్మెట్ ధరించి ప్రాణాలు రక్షించుకోవాలని.ఎస్సై శ్రీనివాస్ యువతకు సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని.అవి మరిచి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ సూచనలు సలహాలు పాటించి ముందుకెళ్లాలని ఎస్.ఐ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కానిస్టేబుల్స్ రాజేంద్ర.గిరి. గ్రామ పెద్దలు మజ్జి చంచిడి. చిన్నారావు.వి శంకర్రావు పి.బాబి. మురళి తదితరులు పాల్గొన్నారు.

# సైలాడ గ్రామంలో శ్రీరామ మందిర ప్రతిష్ట మహోత్సవం






పాల్గొన్న జనసేన నాయకులు కె.ఎం.ఆర్
స్వాగతం పలికిన ఆలయ కమిటీ సిబ్బంది

**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** ఆమదాలవలస మండలం, సైలాడ గ్రామంలో ఎం.ఎస్.ఎస్ యూత్ గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సుమారు రూ. 40 లక్షల వ్యయంతో శ్రీరామ మందిరాన్ని అద్భుతంగా నిర్మించారు. గత మూడు రోజులుగా వేద పండితుల పర్యవేక్షణలో శ్రీరాముల వారి ప్రతిష్టాపన మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆమదలవలస నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కోరుకొండ మల్లేశ్వరరావు ( కె.ఎం.ఆర్ ) పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. ఈయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం వేద పండితుల మంత్రోర్చనల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కె.ఎం.ఆర్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఇటువంటి ఆలయ నిర్మాణం ఒక గ్రామానికి ఆధ్యాత్మిక పరంగా మాత్రమే కాక, సామాజిక ఐక్యతకు కూడా నిలువెత్తు గుర్తుగా నిలుస్తుందన్నారు. ఇంత అందంగా ఆలయాన్ని నిర్మించి, సమృద్ధిగా ప్రారంభించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలుతెలిపారు. రామ మందిరాన్ని ఏర్పాటు చేసి గ్రామానికి ఆధ్యాత్మిక శోభను తీసుకురావడంలో అహర్నిశలు కృషిచేసిన ఎం.ఎస్.ఎస్ యూత్ సభ్యులను ప్రత్యేకంగా అభినందించి, మందిరం ఏర్పాటుకు సహకారం అందించిన వారిని అభినందించారు

# కోట్లు విలువైన ప్రభుత్వ భూములు అమ్మేస్తున్న..
# డిప్యూటీ తహశీల్దారుపై చర్యలు తీసుకోండి..!

జిల్లా కలెక్టర్‌కు తిరుపతి రూరల్ ఎంపీపీ, వైస్ ఎంపీపీల ఫిర్యాదు

**జూన్ 2, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుపతి రూరల్ మండలం తహశీల్దారు కార్యాలయంలో ప్రధాన డిప్యూటీ తహశీల్దారు గా విధులు నిర్వహిస్తున్న మోహన్ అసలైన ఉద్యోగం వదిలిపెట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ కోట్లు విలువైన ప్రభుత్వ భూములు అమ్మేస్తున్నారని తిరుపతి రూరల్ ఎంపీపీ మూలం చంద్ర మోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విడుదల మాదవరెడ్డిలు జిల్లా కలెక్టర్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో తన ద్విచక్రవాహనంపై ప్రతి రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు తిరుగుతూ విలువైన ప్రభుత్వ భూములు, కాలువలు, కుంటలు, బంజరు భూములు, రెవెన్యూకు సంబంధం లేని మఠం భూములను సైతం భూ ఆక్రమణ దారులకు దారాదత్తం చేయిస్తున్నారన్నారు. ఆ తరువాత భూములు ఆక్రమించిన అక్రమార్కులతో కలసి ఆ భూములను అడ్డదారిలో అమ్మేసి 25 శాతం వాటా తీసుకుంటున్నారని వివరించారు. ఒక బాధ్యత గల రెవెన్యూ అధికారిగా ఉండాల్సిన వ్యక్తి రియల్ ఎస్టేట్ వ్యాపారులతో కలసి భూములు అమ్మేస్తుండటం పట్ల గ్రామాల్లోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు ఇటీవల జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో తమకు తెలియ పరిచారని చెప్పారు. డిప్యూటీ తహశీల్దారు మోహన్ తహశీల్దారు కార్యాలయంలో కన్నా రియల్ ఎస్టేట్ వ్యాపారులు, భూ ఆక్రమణదారులతోనే అధిక సమయం గడుపుతూ ఆక్రమిత భూముల వైపు పరుగెడుతున్నారని ఫిర్యాదు చేశారు. అలాగే తహశీల్దారు కార్యాలయంకు సామాన్య ప్రజలు ఏ పని మీద వెళ్లినా డిప్యూటీ తహశీల్దారు మోహన్ చుట్టు తిరిగి డబ్బులు ముట్ట



జెపితే తప్ప పనులు జరగడం లేదన్నారు. అక్కడ తహశీల్దారు కూడా డిప్యూటీ తహశీల్దారు మోహన్ చెబితే తప్ప ఏ ఫైలు ముందుకు కదలించడం లేదన్నది వాస్తవమన్నారు. ప్రజలను అన్ని రకాలుగా ఇబ్బందులు పెడుతూ ప్రభుత్వ భూములను అమ్మేస్తున్న డిప్యూటీ తహశీల్దారు మోహన్‌ను కలెక్టర్‌కు సరెండర్ చేస్తూ రాబోయే మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో తీర్మాణం చేయదలిచామన్నారు. ఆ డిప్యూటీ తహశీల్దారు చేస్తున్న అవినీతి, అక్రమాలను సరిచేసి సామాన్యులకు పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వ భూములను అమ్మేస్తున్న డిప్యూటీ తహశీల్దారు మోహన్‌పై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆ ఫిర్యాదుపై స్పందించిన జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ సమగ్ర విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని
# వైసిపి నేతల పిలుపు

**ప్రజా జ్యోతి తుగ్గలి** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ఎంతో కృషి చేశారని, ఇప్పుడు ప్రజలను నయవంచనకు గురి చేసిన కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు పోరాటా లకు వైసిపి కార్యకర్తలు సిద్ధం కావాలని, సీఎం చంద్రబాబుకు కనువిప్పు కల్గించేందుకు వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసిపి నేతలు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రమైన తుగ్గలి లోనే మాజీ ఎమ్మెల్యే తమ్మారెడ్డి నివాస గృహం నుండి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలవేసి వెన్నుపోటు వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో జడ్పిటిసి పులికొండ నాయక్, వైసీపీ నాయకులు తుగ్గలి శ్రీనివాస్ రెడ్డి, ఎర్రగుడి రామచంద్రారెడ్డి, రాతనమోహన్ రెడ్డి, జిట్టా నగేష్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, అట్లా గోపాల్ రెడ్డి, లు మాట్లాడుతూ నెల 4న ఉదయం 10 గంటలకు పత్తికొండ పట్టణంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ దేవమ్మ ఆధ్వర్యంలో జరిగే వెన్న పోటు ర్యాలీలో పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు . ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు, తొలి సంతకాలకు వన్నె తెచ్చిన నాయకులు దివంగత నేత వైఎస్సార్, ఆయన తనయుడు వైఎస్ జగన్ అని గుర్తు చేశారు. చంద్రబాబు ప్రస్థానమంతా వెన్నుపోటేనని తెలిపారు.

గత ఎన్నికలకు ముందు 'సూపర్ సిక్స్'తో పాటు 175 హామీలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకూ ఒక్క హామీ నెరవేర్చలేద న్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో 1.30 లక్షల మందికి సచివాలయ ఉద్యోగాలు, 2.50 లక్షల కుపైగా



వలంటీర్లకు అవకాశం కల్పించారన్నారు. జగన్ హయాంలో అభివృద్ధి ఎంతో జరిగింది అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకాన్ని 2023?24 విద్యా సంవత్సరం నకు కూడా అమలు చేయాలన్నారు. అలాగే రైతులకు కూడా గత సంవత్సరం కు సంబంధించి ఆర్థిక సాయం అందించాలన్నారు. 18 ఏళ్ల దాటిన ప్రతి మహిళకు నెలకు రూ 1500 ఇవ్వాలని, 50 సంవత్సరాలు దాటిన బీసీలకు పింఛన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు మండల కోఆప్షన్ సభ్యులు చాంద్బాషా, నునసారాళ్ళ గోపాల్ రెడ్డి, డాక్టర్ రంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,మమల్లకుంట సత్తప్ప, దేవరాజు, బోల్లవానిపల్లి శేఖర్ రెడ్డి, గిరి గేట్ల రఘురాం రెడ్డి, మీటే సర్పంచ్ సలహాదారుడు రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు

## పీజీఆర్ఎస్‌పై ఆడిట్ %-% కలెక్టర్ సూచన

**బాపట్ల, జూన్ 2 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** పీజీఆర్ఎస్ సమస్యల పరిష్కారంపై అధికారులు ఆడిట్ చేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి 142 వినతిపత్రాలు అందాయి. వెంటనే స్పందించిన కలెక్టర్, కొన్నింటిని తక్షణమే పరిష్కరించి, మిగతావి సంబంధిత అధికారులకు అప్పగించారు. అర్జీలను సమగ్రంగా పరిశీలించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రతి సమస్య పరిష్కారం అనంతరం లిఖితపూర్వక ధృవీకరణ పత్రాలను తెలుగు భాషలో ఇవ్వాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఫోటోతో సహా పరిష్కార వివరాలు నిబంధనల మేరకు అప్లోడ్



చేయాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాలలో భాగంగా ఈనెల 7వ తేదీ వరకు విద్యార్థుల కోసం క్విజ్, వక్తృత్వం తదితర 15 రకాల పోటీలు, 9వ తేదీ నుంచి 14 వరకు కళాశాల విద్యార్థులకు జిల్లా స్థాయి పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విజేతలను రాష్ట్రస్థాయికి పంపించనున్నామని పేర్కొన్నారు. క్షయ వ్యాధి, మలేరియా నిర్మూలనపై నెల రోజుల పాటు అవగాహన కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. వర్షాకాలంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, ప్రస్తుతం బాపట్ల జిల్లాలో కోవిడ్ కేసులు లేనప్పటికీ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జి. గంగాధర్ గౌడ్ జెఆర్‌వో, పి. గ్లోరియా ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వేతన బకాయి లు వెంటనే విడుదల చేయాలి.



**పోడూరు, జూన్ 2,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** ఉపాధి కార్మికుల వేతన బకాయిలు వెంటనే విడుదల చెయ్యాలని సిఐ టియు జిల్లా కౌన్సిల్ సభ్యులు పిల్లి ప్రసాద్ డిమాండ్ చేశారు. ఉపాధి పర్యటనలో భాగంగా సోమవారం పెనుమదం గ్రామంలో కూలీలను కలసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కార్మికులు ప్రసాద్ తో మాట్లాడుతూ ప్రతీ వక్కరికి నెలా రెండు నెలలు వేతన బకాయిలు వున్నాయని మాకు ఇల్లు గడవటం కష్టం గా ఉందని ఆవేదన వ్యక్తం చేశారన్నారు. అనంతరం ప్రసాద్ మాట్లాడుతూ పనన్నా చూపండి, తిండయినా పెట్టండి అని వామపక్ష పార్టీల పోరాటం ద్వారా ఈ పని వచ్చిందన్నారు. పని ప్రదేశంలో మందులతో ప్రాదిమిక వైయిద్యం పెట్టే విధంగా ఏర్పాటు చెయ్యాలన్నారు. పని ప్రదేశం లో దెబ్బ తగిలితే మస్తరు వేసి వేతనం చెల్లించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం వేతనాలు చెల్లించకుండా ఉపాధిపని నిర్వీర్యం చెయ్యాలని చూస్తుందని విమర్శించారు. కేరళలో విధంగా 200 రోజులు పని కల్పించి రూ 800 లు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో వేంకటలక్ష్మి కౌరు శ్రీనువరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ తో అసభ్యకర ప్రవర్తన
## 13 రోజుల రిమాండ్ విధించిన జడ్జి

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో మహిళా ఉద్యోగినితో అసభ్యకరంగా ప్రవర్తించిన కంప్యూటర్ ఆపరేటర్ సువ్వారి సన్యాసి రావుకు పొందూరు కోర్టు జడ్జి 13 రోజుల రిమాండ్ విధించారు. కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్న సన్యాసిరావు ఓ మహిళా ఉద్యోగిని తహసీల్దార్ కార్యాలయం లో బాత్ రూం కు వెళ్లిన సమయంలో ఆమె వీడియోను చిత్రీకరించాడు. దీంతో ఆ మహిళా ఉద్యోగిని తో పాటు , గతంలో ఇదే విధంగా పలువురు మహిళా ఉద్యోగుల విషయంలో సన్యాసిరావు అదే రీతిలో ప్రవర్తించడం తో వారు ఇచ్చిన పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సోమవారం పొందూరు ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి లో వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం కోర్టు లో హాజరుపరిచారు. దీంతో సన్యాసి రావు కు జడ్జి 13 రోజుల రిమాండ్ విధించారు.

## బండిమ్మ తల్లి గుడిలో చోరీ రెండు
## హుండీలుగల్లంతు.

**శృంగవరపుకోట ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేంద్ర.** తేదీ 01.06.2025 న సీతంపేట గ్రామంలో పండగ సందర్భంగా ఊరేగింపు అనంతరం రాత్రి సుమారు 12:30 గంటలకు ఊరేగింపు ముగించుకొని ఆ గుడి పూజారి గుడి తలుపులను మూసివేసి మరసటి రోజు ఉదయం 6 గంటలకు సమయంలో గుడికి వచ్చి చూడగా గుడి తలుపులను తెరిచి అందులో ఉన్న రెండు హుండీ లను దొంగలించి పక్కనే ఉన్న పశు వుల పాక ఆ రెండు హుండీలను పడేసి అందులోనున్న కొంత నగదును ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినట్లుగా ఆ గుడి పూజారైన కోళ్ల అప్పారావు గారు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నాము

## అనంతగిరి జి.సి.సి డిపోను
## పరిశీలించిన అధ్యక్షుడు సుబ్బారావు.



అనంతగిరి. జూన్. 2 ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్ శంకర్. మండల కేంద్రమైన అనంతగిరి గ్రామంలో ఉన్న గిరిజన సహకార సంస్థ డి ఫోను సోమవారం నాడు అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సోవే రీ సుబ్బారావు పరిశీలించారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న బియ్యంను ప్రజలు సక్రమంగా వినియోగించు కోవాలని కిరాణా షాపులకు విక్రయించరాదని. వినియోగదారులకు అధ్యక్షుడు కోరారు. బియ్యం తూకంలో జి.సి.సి సిబ్బందిఎటువంటి అవతవకులకు పాలపడకుండా వినియోగదారులకు సహకరించాలని ఆయన కోరారు. అధ్యక్షుడు వెంట వి. శంకర్రావు పీ. బాబి. పి. భీమన పైడిరాజు. తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల విద్యారంగానికి కొత్త దిశ %-% ఎన్ఆర్ఐ
## జూనియర్ కాలేజ్ ప్రారంభించిన ప్రజాప్రతినిధులు



**బాపట్ల జూన్ 2 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాపట్ల పట్టణం సూర్యలంక రోడ్డులో నూతనంగా నిర్మించబడిన ఎన్.ఆర్.ఐ జూనియర్ కళాశాలను ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ మరియు బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ రాజు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బాపట్లలో విద్యారంగాన్ని మరింత అభివృద్ధి చేయాలన్న దృష్టితో ఇలాంటి విద్యాసంస్థలు ఏర్పాటు కావడం అభినందనీయం అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలన్న లక్ష్యంతో ఎన్ఆర్ఐ కళాశాల ప్రారంభమైందని, ఇది స్థానిక యువతకు పెద్ద అవకాశంగా నిలవనుందని అభిప్రాయపడ్డారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం తరఫున అందించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, విద్యావేత్తలు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కూటమి బాధ్యత. పేద ప్రజలకు ఆపన్న హస్తం సీఎం సహాయనిది.

ప్రతి పేదవానికి కార్పొరేట్ వైద్యసేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం
ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**నందిగామ, జూన్ 06 - ప్రజాజ్యోతి** నందిగామ పట్టణం కాకాని నగర్ నందు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నందిగామ నియోజకవర్గానికి చెందిన 24 మంది లబ్ధిదారులకు 14లక్షల 19 వేల 958 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి మరియు కూటమి నేతతో కలిసి లబ్ధిదారులకు అందజేయడం చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజల అవసరార్థం కార్పొరేట్ స్థాయిలో వైద్య అందించడం కూటమి ప్రభుత్వంలో జరుగుతున్నదని తెలియజేసారు. రాష్ట్రము లోటు బడ్జెట్లో ఉన్న సంక్షేమం అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నది కూటమి ప్రభుత్వం అని ప్రజారంజక పాలనలో ప్రజలు సుభిక్షంగా రాష్ట్ర ప్రజలు ఉన్నారని ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య అన్నారు.ఇ కార్యక్రమంలో టీడీపీ జనసేన మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయం భూమి కబ్జా చేసే ప్రయత్నం అడ్డుకున్న ఆలయ ఈవో, చైర్మన్



**బద్వేల్ జూన్ 2 (ప్రజా జ్యోతి న్యూస్)** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని శివాలయంకు గోపవరం మండలం మడకలవారిపల్లె రెవెన్యూ విలేజ్ లో సర్వే నెంబర్లు 982/1. 982/2 లలో 9ఎకరాల 72 సెంట్లు భూమి ఉంది. ఆ భూమి కి శివాలయం చైర్మన్ పాటూరు శివశంకర్ రెడ్డి, ఆలయ ఈవో రామలింగారెడ్డి, కొండ్రెడ్డి గంగిరెడ్డిలు సర్వే చేయించి శివాలయం భూమికి సంబంధించిన హద్దులు ఏర్పాటు చేసుకున్నారు. ఆ భూమి మున్సిపాలిటీ పరిధిలో ఉండడం వలన ఆ భూమి విలువ కోట్లల్లో ఉండటంతో కబ్జాదారుల కన్ను పడింది సోమవారం గుర్తు తెలియని వ్యక్తులు శివాలయం సంబంధించిన భూమి సుమారు 15 సెంట్లు ఆక్రమించేందుకు పునాదులు తీసి ఉంచారు విషయం తెలుసుకున్న శివాలయం చైర్మన్ శివ శంకర్ రెడ్డి ఆలయ ఈఓ కలిసి సదరు స్థలాన్ని పరిశీలించి అది శివాలయం చెందిన భూమిగా నిర్ధారించి పునాదులు పై మట్టి వేయించి యధా ప్రకారం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రామలింగారెడ్డి, చైర్మన్ శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ శివాలయం సంబంధించిన భూమిలో ఎటువంటి ఆక్రమణలు చేయాలని చూసినా కట్టడాలు నిర్మించిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిద్దాం : సిపిఎం తుగ్గలి మండల కన్వీనర్ జి శ్రీరాములు




**ప్రజా జ్యోతి తుగ్గలి** ప్రజలపై అదనపు భారాలుగా ఉన్న స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని సిపిఎం మండల కన్వీనర్ జి. శ్రీరాములు,అన్నారు. సోమవారం, వారు విలేకరులతో మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో స్మార్ట్ మీటర్లను పగలకొట్టాలని పిలుపునిచ్చిన టిడిపి నాయకులు, నేడు అదే స్మార్ట్ మీటర్ల ద్వారా సామాన్య ప్రజానీకంపై అదనపు చార్జీలు వేసి, భారాలు వేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో వ్యాపార సంస్థల వినియోగదారులు, సామాన్య, మధ్యతరగతి, రైతులు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. కార్పొరేట్ కంపెనీలతో ఒప్పందాలలో భాగంగా విద్యుత్ చట్ట సంస్కరణలను తెచ్చి, స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజల నెత్తిన ట్రూ అప్ ఛార్జీలు వేయటాన్ని సిపిఎం వ్యతిరేకిస్తుందని చెప్పారు. విద్యుత్తు వినియోగ సమయాన్నిబట్టి చార్జీలు వసూలు చేస్తారని, దీన్ని ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమించి భవనాలు. దుకాణాలు నిర్మించిన అక్రమదారులకు నోటీసులు జారీకి రంగం సిద్ధం



**అనంతగిరి జూన్.2 ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్.శంకర్** మండలంలో అనంతగిరి. కొత్తవలస బోర్రా జంక్షన్. దమ్ముకు. కాశీపట్నం. చిలకల గెడ్డ గ్రామాలలో గల ప్రభుత్వ భూములను ఆక్రమించి భవన నిర్మాణాలు.కిరాణా దుకాణాలు నిర్మించి ఉన్న వ్యాపారులకు అక్రమ నిర్మాణాలు తొలగింపు గూర్చి మండల రెవెన్యూ శాఖ నోటీసులు జారీ చేసేందుకు రంగం సిద్ధం చేసింది. అరకు రహదారి వెడల్పులోభాగమే నోటీసులు జారీ ముఖ్య ఉద్దేశమని అధికారులు చెప్తున్నారు. ప్రస్తుతం ఆరు నోటీసు కింద తొలగింపులు జరుగుతాయి అనేసమాచారం. 75.మంది అక్రమ దారులను అధికారులు గుర్తించారు.

# కూటమి ఏడాది పాలన ప్రచార ఆర్భాటమే..!

ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వ వైఫల్యం
జూన్ 4న 'వెన్నుపోటు దినం'ను విజయవంతం చేయాలి
బిగుంతకల్లు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వైబివెంకటరామిరెడ్డి గారు
ప్రజలను భాగస్వామ్యం చేసుకుని నిరసన ర్యాలీ
వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ
వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్.. చంద్రబాబు గారు
కూటమి ప్రభుత్వ మోసాలపై గళమెత్తుదాం
వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకుడు నరేష్‌రెడ్డి గారు పిలుపు
'వెన్నుపోటు దినం' పోస్టర్లు ఆవిష్కరించిన వైఎస్ఆర్‌సీపీ నేతలు



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావస్తున్నా ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా అమలు చేయలేదని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి మరియు గుంతకల్లు నియోజకవర్గం. మాజీ ఎమ్మెల్యే వైబివెంకటరామిరెడ్డి అన్నారు.కేవలం ప్రచార ఆర్భాటం తప్పితే సంక్షేమం, అభివృద్ధి ఎక్కడా కానరావడం లేదన్నారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం తీవ్రంగా విఫలమైం దని మండిపడ్డారు.జూన్ 4వ తేదీన నిర్వహించనున్న 'వెన్నుపోటు దినం'కు సంబంధించి సోమవారం గుత్తి పట్టణం లోని కె ఎం ఫంక్షన్ హాల్ నందు గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వైబివెంకటరామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అనంతపురం జిల్లా వైసీపీ అధ్యక్షుడు అనంతపురం వెంకటరామిరెడ్డి మరియు ఎమ్మెల్సీ వై.శివరామి రెడ్డి, వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకుడు నరేష్‌రెడ్డి ముఖ్య అతిథీలు గా పాల్గొన్నారు.మున్సిపల్ చైర్మన్,ఎంపీపీ, మున్సిపల్ వైస్ చైర్మన్,గుత్తి పట్టణ మరియు మండల కన్వీనర్లు మాజీ పట్టణ,మండల కన్వీనర్లు ప్రజాప్రతినిధులు, వైసీపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ,నగర కమిటీలు,మండల కమిటీ లు మహిళ నాయకురాలు అనుబంధ సంఘాల్లోని నాయకులు,కార్యకర్తలతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వై.వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలకు తొలి సంతకాలకు వన్నెతెచ్చిన నాయకులు వైఎస్ రాజశేఖరరెడ్డి, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే నని అన్నారు.చంద్రబాబు ఇప్పటి వరకు నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా అయ్యారని.. హామీలు ఇవ్వడం, కాలయా పన చేయడం ఆయనకు ఆనవాయితీగా మారిందన్నా రు.గత ఎన్నికల్లో సూపర్ సిక్స్ హామీలే కాకుండా 18 ఏళ్ల నిండిన మహిళలకు ప్రతి నెలా రూ.1500 ఇస్తామని చెప్పారన్నారు. 50 ఏళ్లకే పింఛన్ అందిస్తామన్న హామీని కూడా అమలు చేయలేద న్నారు. కేవలం పింఛన్లు మాత్రమే పంపిణీ చేస్తున్నార ని,అందులో కూడా 11 నెలల్లో 3 లక్షలకు పైగా పింఛన్లకు కోత పెట్టారన్నారు. వైసీపీ హయాం లో 1.30 లక్షల మంది సచివాలయ ఉద్యోగాలు కల్పించామన్నారు. 2.50 లక్షలకు పైగా వాలంటీర్లను పెట్టి ప్రతి సంక్షేమ పథకాన్ని నేరుగా ప్రజలకు అందేలా చూశామన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన చంద్రబాబు.. సంపద సృష్టి జరిగితేనే ఇస్తామనే ధోరణిలో వెళ్తున్నారని తెలిపారు.

వ్యవస్థలను అడ్డుపెట్టు కుని అరాచకాలు

అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా పేదల కోసం ఆలోచించే పార్టీ వైఎస్ఆర్‌సీపీ అని అనంత వెంకటరామిరెడ్డి, వై.శివరామి రెడ్డి,మాజీ ఎమ్మెల్యే వైవిఆర్ తెలిపారు.కూటమి ఏడాది పాలన అరాచకాలతో నిండిపోయిందన్నారు. వ్యవస్థలను హస్తగతం చేసుకుని వైసీపీ శ్రేణులే లక్ష్యంగా అక్రమ కేసులు బనాయిస్తున్నారి మండిపడ్డారు. గతంలో మద్యం అమ్మకాల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరితే.. ఇప్పుడు ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి మద్యం దందా చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేల ఆధ్వర్యంలోనే మద్యం మాఫియా కొనసాగుతోందని తెలిపారు. మద్యం షాపుల నుంచి ప్రతి నెలా ముడుపులు అందుతున్నాయని అన్నారు. కూటమి వైఫల్యాలు, దోపిడీని ప్రశ్నించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

**సంక్షేమం ఎక్కడ? అభివృద్ధి జాడేది?**

చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సంక్షేమం ఎక్కడుంది? అభివృద్ధి జాడేది? అని అనంత ప్రశ్నించారు. వైసీపీ హయాంలో గుంతకల్లు నియోజకవర్గంలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పుడు ఉపాధి నిధులతో మినహా ఎక్కడైనా అభివృద్ధి పనులు జరుగుతున్నాయా? అని అన్నారు. గత ప్రభుత్వంలో మంజూరైన పనులే ఇప్పుడు చేస్తున్నారని గుర్తు చేశారు. కూటమి పాలనలో ప్రచారం తప్పితే అభివృద్ధి లేదన్నారు. మహానాడుకు జనాన్ని తరలించాలని అనంతపురం లో ఓ టీడీపీ నాయకుడు సచివాలయ ఉద్యోగిని ఎంతగా దుర్భాషలాడారో అందరూ విన్నారన్నారు. ఈ ప్రభుత్వంలో పార్టీ కార్యక్రమాలకు ప్రజలను సమీకరించడానికి అధికారులను వాడుకుంటు న్నారన్నారు.

జూన్ 4న 'వెన్నుపోటు దినం' నిరసన ర్యాలీ

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ జూన్ 4వ తేదీన ఉదయం 10 గంటలకు గుంతకల్లు లోని మాజీ ఎమ్మెల్యే గారి కార్యాలయం నుండి వైస్సార్ గారి విగ్రహాన్ని కి పూల మాలలు వేసి 'వెన్నుపోటు దినం' నిరసన ర్యాలీ ప్రారంభం అవుతుందని వైవిఆర్ గారు తెలిపారు. మెయిన్ రోడ్డు,కూరగాయలు మార్కెట్ , సత్యనారాయణ పేట మీదగా ఆర్డీవో ఆఫీస్ వరకు ర్యాలీ కొనసాగుతుం దని.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలను చైతన్యం చేసి నిరసన కార్యక్రమంలో భాగస్వాముల్ని చేయాలన్నారు. వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు అని ఎమ్మెల్సీబి వై.శివరామి రెడ్డి మరియు వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్ రెడ్డి తెలిపారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మాయమా టలు చెప్పడం.. అధికారంలోకి వచ్చాక దాటవేయడం చంద్రబాబుకే చెల్లని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిన విషయాన్ని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైసీపీ హయాంలో అమలు చేసిన పథకాలన్నింటినీ రద్దు చేశారన్నారు. చంద్రబాబు చేస్తున్న మోసాలపై గళమెత్తుదామని, జూన్ 4న వెన్నుపోటు దినం నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పోరాటాలు, చైతన్యానికి అనంతపురం మారుపేరు అని గుర్తు చేశారు. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం 'వెన్నుపోటు దినం' ర్యాలీకి సంబంధించి పోస్టర్లను ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు విడుదల చేశారు.

# అర్హులైన నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఆర్డీఓ కార్యాలయం దగ్గర ఐ ఎఫ్ టి యు ధర్నా




**గుంతకల్లు జూన్ 2 (ప్రజా జ్యోతి):** అర్హులైన నిరుపేదలకు ఇల్లు పట్టాలు ఇవ్వాలని సోమవారం అనంతపురం నగరంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలో వివిధ ప్రాంతాలలో అద్దె గృహాలల్లో నివసించుచున్న నిరుపేదలు ఇంటి అద్దెలు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారికి వెంటనే ఇండ్ల పట్టాలను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి నిరసనను తెలిపిన తర్వాత ఆర్డిఓ కేశవ నాయుడుకి మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల ప్రచారం, మేనిఫెస్టోలో అర్హులైన నిరుపేదలకు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు, పక్క గృహాలను తాము అధికారంలోకి వస్తేనే వెంటనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చి ఈనెల 12 తారీకు వస్తే సంవత్సరం అవుతున్న ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు పరచ కుండా కూటమి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేయడం జరుగుతున్నది.ఇంకా సూపర్ సిక్స్ పథకాలను అమలు పరుస్తామని వీటి ద్వారా పేదలు అభివృద్ధి చెందుతారని అనేక హామీలు ఇచ్చి ఎన్నికల లో అత్యధిక ఎంపీ సీట్లను ఎమ్మెల్యే సీట్లను దక్కించుకు న్నది. కానీ అధికారంలోకి వచ్చిన ఒక్క హామీని కూడా అమలు పరచకుండా ప్రజలను నిలువునా మోసం చేయడం జరుగుతున్నది.రాయలసీమ ప్రాంత అభివృద్ధికి నిధులను కేటాయించకుండా రాజధాని నిర్మాణానికి పోలవరానికి నిధులను కేటాయిస్తూ రాయల సీమ పట్ల తీవ్ర వివక్ష చూపడం జరుగుతున్నది. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గతంలో విపరీతంగా అప్పులు చేస్తున్న దని దీనివలన మరో శ్రీలంకను చేస్తున్నదని తీవ్రంగా వ్యతిరేకిం చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు జగన్మోహ న్ రెడ్డి ప్రభుత్వం కంటే ఎక్కువ అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల కేంద్రకంగా చేస్తూ ప్రజల మీద అధిక పన్నులను వేయడం జరుగుతున్నది.దీని మీద ఇప్పటికే ప్రజలలో తీవ్ర వ్యతిరేకత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మీద రావడం జరుగుతున్నది.ఐ ఎఫ్ టి యు నగర కార్యదర్శి ఎర్రి స్వామి, అధ్యక్షులు దావీద్,కుమార్, ఉదయ్ తదితరులు మాట్లాడం జరిగినది.ఈ కార్యక్రమంలో మాబు, నరసప్ప,రామిరెడ్డి,తిరుపాలు, నాగభూషణం,రత్నమ్మ,సరోజమ్మ,జయమ్మ,నల్లప్ప, ఓబులయ్య,ఈశ్వరయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## మండల మేజిస్ట్రేట్ నివేదిక ను పోలీసులు పరిశీలించి భూ కబ్జాదారులు డా.వెంకటేశులు, గోపాల్ ను అరెస్ట్ చేయాలి

**గుత్తి గ్రీవెన్స్ లో కలెక్టర్ కు బిసి నేత డా. మాధవ్ పిర్యాదు**

**గుంతకల్లు,గుత్తి జూన్ 2 (ప్రజా జ్యోతి):** సోమవారం గుత్తి పట్టణంలోని ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన గ్రీవెన్స్ నందు గుంతకల్లు మండలం తిమ్మాపురం గ్రామంలో ఆయుర్వేద కళాశాల నిర్వాహకులు డాక్టర్ బి. వెంకటేశ్వర్లు మరియు గోపాల్ సర్వే నెంబర్ 63 నందు దాదాపు ఒక ఎకరం పొలం భూకబ్జా చేసిన విషయమును ఇటీవల రెవెన్యూ సదస్సులో భాగంగా గుంతకల్లు ఎమ్మార్వో రికార్డులు పరిశీలించి సంబంధిత వ్యక్తులు బీసీ కులానికి చెందిన స్వర్గీయ సండే పోతురాజు కు చెందిన వ్యవసాయ భూమిని ఎటువంటి డాక్యుమెంట్లు లేకుండా ఆక్రమించుకొని, నిర్మాణాలు చేసినట్లు ఎండార్స్మెంట్ రూపంలో %=జ.చీూ.171/2025/దీ జమీూ%/2749/2025 నివేదిక లో పొందుపరిచారు.దీని ఆధారముగా భూకబ్జా దారుల ను అరెస్ట్ చేయాలని,గతము లో దాడికి పాల్పడి గాయ పరిచిన గోపాల్ ను పోలీసు వారి 2022 %మీూజ% రిపోర్టు ప్రకారం అరెస్ట్ చేయాలని, వీరిపై ,ల్యాండ్ గ్రాబ్రింగ్ యాక్ట్ అమలు చేయాలని పిర్యాదు చేశారు.అలాగే వ్యవసాయ పనులకు ఆటంకం కలిగించ కుండా వారిపై చర్య తీసుకోవా లని పోలీసు శాఖకు ఆదేశాలు ఇవ్వాలని బిసి ఉపాధ్యాయ నేత డా. సండే మాధవరావు తెలియచేశారు.



## జగనే అసలైన వెన్నుపోటు దారుడు

**టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర**



**ప్రజా జ్యోతి తుగ్గలి** అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిన సీఎం జగన్మోహన్ రెడ్డి అసలైన వెన్నుపోటు దారుడని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, ఆరోపించారు సోమవారం తన ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు జూన్ 4 వ తేదీన రాష్ట్ర ప్రజలందరూ జగన్ వెన్నుపోటు విముక్తి దినోత్సవం గా జరుపుకోవాలన్నారు. రాష్ట్రంలో 10 లక్షల కోట్ల పెట్టుబడుల ను లులు మాల్ అమరావతి బ్యాటరీస్ జాకీ పరిశ్రమను రాష్ట్రం నుండి తరిమేసి రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడవడం కాదా అని ప్రశ్నించారు. యువతకు ఉద్యోగం కల్పించకపోగా గంజాయి డ్రగ్స్ రాష్ట్రంలో విచ్చలవిడిగా సరఫరా చేసి యువతను నాశనం చేసినందుకు యువతకు వెన్నుపోటు పొడవడం కాదా? మరి వాళ్లను పరామర్శించడం ప్రజలను వెన్నుపోటు పడడం కాదా అని నిలదీశారు. 117 జీవో ని తీసుకువచ్చి రాష్ట్రంలో గవర్నమెంట్ స్కూల్లో చదివే ఐదు లక్షల మంది విద్యార్థులకు ప్రభుత్వ స్కూల్ నుండి గెంటివేయడం విద్యార్థులకు వెన్నుపోటు పొడవడం కాదా రాష్ట్రంలో ఒక్క టీచర్ పోస్ట్ కూడా రిక్రూట్మెంట్ చేయకుండా నిరుద్యోగులకు వెన్నుపోటు పొడవడం కాదా అని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ఏర్పాటు చేస్తానని చెప్పి నీవు అధికారంలో ఉన్నన్ని రోజులు డీఎస్సీ ప్రకటన చేయకపోవడం విద్యార్థులకు వెన్నుపోటు పొడవడం కాదా అన్నారు. 73 74 అమెండ్ అమెండ్మెంట్ ప్రకారం కేంద్రం నుంచి డైరెక్టా పంచాయతీకి వచ్చే నిధులను దాదాపుగా 8900 కోట్ల రూపాయలను పంచాయతీల నుంచి తీసుకొని పంచాయతీలకు వెన్నుపోటు పొడవడం కాదా అన్నారు. మద్యపాన నిషేధం చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యాన్ని ఏరులై పారించి దాదాపు వేలకోట్ల రూపాయలు నీ జోబులోకి నింపుకోవడం మద్యం ప్రియులకు వెన్నుపోటు పొడవడం కాదా అని తెలిపారు.

## ప్రజలను మోసగించిన కూటమి ప్రభుత్వం: మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి




**బాపట్ల జూన్ 2 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని రాష్ట్ర శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ శ్రీ కోన రఘుపతి మండిపడ్డారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి: ప్రతి విద్యార్థికి తల్లికి వందనం ప్రతి మహిళకు 15,000 వేలు వంటి హామీలు తీరలేదు. బీసీలకు 50 ఏళ్లకే పింఛన్ అమలు కాలేదు. బాపట్ల టూరిజం అభివృద్ధికి 100 కోట్ల నిధుల సంగతి చెబుతుంటే, విధివిధానాలపై స్పష్టత లేదు. తానే శాసన సభ్యుడిగా ఉన్నప్పుడు టూరిజం అభివృద్ధికి ప్రతిపాదన పంపిన విషయాన్ని గుర్తుచేశారు. ఆర్‌బీకే వ్యవస్థను నాశనం చేసి మధ్యవర్తుల వ్యవస్థ ద్వారా రైతులను ద్రోహించారు. ఇంటి వద్దకే రేషన్, అంటూ ప్రవేశపెట్టిన పథకం కొడిగట్టబడిందిబీ పాత విధానాన్నే మళ్లీ తెచ్చారు. ఇవన్నీ ప్రజల్ని మోసగించే చర్యలేనని కోన పేర్కొన్నారు జూన్ 4న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు వెన్నుపోటు దినోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బాపట్ల రథం బజార్ పార్టీ ఆఫీస్ నుండి తహసీల్దార్ కార్యాలయానికి వరకు ర్యాలీ నిర్వహించి, ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై మెమోరాండం అందజేస్తామని కోన రఘుపతి వెల్లడించారు

## ఘనంగా సంజీవ ఆంజనేయస్వామికి పూజలు

**ప్రత్యేక పుష్పాలంకరణలో స్వామివారు**

**అభిషేకాలు,సింధూర పూజలు**

**భారీ అన్న సమారాధన**



**పోదూరు, ప్రజాజ్యోతి ( జిల్లా స్టాఫ్ రిపోర్టర్)న్యూస్, జూన్ - 2 :** హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా పోదూరులో కొలువుదీరిన, భక్తుల కోర్కెలను తీర్చే సంజీవ ఆంజనేయస్వామికి సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సంజీవ ఆంజనేయస్వామి వారికి ప్రత్యేక పుష్ప అలంకరణ నిర్వహించారు. భక్తులకు సోమవారం ప్రత్యేకంగా దర్శనమిచ్చారు. జయంతి ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి అభిషేకాలు సింధూర పూజలు నిర్వహించారు. సోమవారం భారీ అన్న సమాధానం నిర్వహించారు. పోదూరు పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

## కుటుంబ సభ్యులతో కలిసి కాణిపాకం వినాయకున్ని దర్శించుకున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు జూన్ 2 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు వారి సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి,గుమ్మనూరు శ్రీనివాసులు కుటుంబ సభ్యులతో కలసి సోమవారం పవిత్ర పుణ్యక్షేత్రం అయినా కాణిపాకం వరసిద్ధి వినాయకున్ని దర్శించుకుని, ప్రత్యేక పూజా కార్యక్రమం లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గుమ్మనూరు సోదరులకు ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించి వినాయకుడి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో గుమ్మనూరు జయరాం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# బండారు జయలక్ష్మి పై జరిగిన దాడికి పూర్తి బాధ్యత తలమంచి



**కడప జిల్లా : బ్యూరో జూన్ 02(ప్రజా జ్యోతి)** కొండాపురం మండలం తిరుమలాయపల్లె గ్రామ నివాసి బండారు జయలక్ష్మీ పై జరిగిన దాడి తలమంచిపట్నం పోలీసు స్టేషన్ ఎస్.ఐ దే అని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ తెలిపారు. ఈ రోజు బాధిత మహిళ జయలక్ష్మితో పాటు మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి కలిసి కడప జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల పరిష్కార వేదికలో జయలక్ష్మి పై జరిగిన దాడి సంఘటన గురించి అర్జీ ఇవ్వడం జరిగినది.వివరాల్లోకి వెళితే బండారు జయలక్ష్మి మైల జయలక్ష్మి అమే భర్త మైల శ్రీనివాసులు, వయసు 39 సంవత్సరాలు, కొండాపురం మండలం తిరుమలాయపల్లె నివాసి , ఆమెకు 17 సంవత్సరాల క్రితం మైలవరం మండలం గంగుల నారాయణ పల్లె గ్రామ నివాసి అయిన మైల నారాయణ గారి కుమారుడు మైల శ్రీనివాసులతో పెద్దల సమక్షంలో వివాహం జరిగినది. వివాహం అయిన ఆరు సంవత్సరాల తర్వాత వారి మధ్య గొడవలు జరిగి పెద్ద మనుషుల సమక్షంలో విడిపోయారు. వాళ్ళు విడిపోయి దాదాపు పది సంవత్సరాలు అయినది. అయితే వారు విడిపోయే సమయంలో జయలక్ష్మి భర్తకు ఇచ్చిన కట్నం మరియు బంగారు తిరిగి ఇవ్వడానికి అతని వద్ద డబ్బులు లేవని, పైగా భరణం ఇవ్వడానికి కూడా డబ్బులు లేవని మైల శ్రీనివాసులు సర్వే నెంబరు 1241లో తనకున్న రెండు ఎకరాల పదకొండు సెంట్ల వ్యవసాయ భూమిని జయలక్ష్మి పేరు మీద 24.4.2015 వ తేదీన రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చి, పెద్దల సమక్షంలో విడాకులు తీసుకొని అతను మళ్లీ పెళ్లి చేసుకున్నాడు. 2015 వ సంవత్సరం నుండి జయలక్ష్మి కొండాపురం మండలం తిరుమలాయ పల్లె గ్రామంలోని తన పుట్టింటిలో ఉంటూ ఆమె భూమిని సాగు చేసుకుంటూ జీవనం చేస్తుంది. ఇప్పటికి ఆమె భర్తతో విడిపోయి పది సంవత్సరాలు అయినది. అయితే ఇప్పుడు ఆమెకు ఇచ్చిన చేనుకు ధర వచ్చినదని ఎలాగైనా జయలక్ష్మి కి చెందిన చేను కబ్జా చేయడానికి ఆమె మాజీ భర్త అతని రెండవ భార్య కృష్ణవేణి అతని అన్న కలిసి చేను ఇవ్వమని బంధువులతో చెప్పి పంపిస్తున్నారు. ఇవ్వకుంటే చంపుతామని జయలక్ష్మిని బెదిరిస్తున్నారు. ఈ విషయమై 2024 సంవత్సరంలో జిల్లా ఎస్పీ కి ప్రజా వినతుల పరిష్కార వేదికలో ఫిర్యాదు ఇవ్వగా ఎస్పీ కొండాపురం సీఐ కి ఎండార్స్మెంట్ చేసి జయలక్ష్మిని వెళ్లి కలవమన్నారు. ఆమె కొండాపురం సీ.ఐ ని కలవగా సీ.ఐ మాజీ భర్త మైల శ్రీనివాసులను పిలిపించి మందలించగా "నేను జయలక్ష్మి జోలికి వెళ్ళను, చేను జోలికి వెళ్ళను " అని సీ.ఐ తో చెప్పినారు. కొన్ని రోజులు మౌనంగా ఉండి తిరిగి మైల శ్రీనివాసులు జయలక్ష్మి ఎక్కడికి వెళ్తే అక్కడికి వస్తూ, ఆమె వెంట పడుతూ లంజదానా చేను ఎట్లా వేసుకుంటావో చూస్తా, చేను దగ్గరికి వస్తే అక్కడే చంపి పూడ్చి పెడతా లంజా, అంటూ ఆమెను బెదిరిస్తూ వేధిస్తున్నాడు. ఒంటరి మహిళ అయిన జయలక్ష్మి చిన్నకోమెర్ల గ్రామానికి (30 కిలోమీటర్ల దూరం) వెళ్ళి చేను చేసుకోలేక చిన్నకొమెర్ల నివాసి అయిన పెద్ద రంగడు అనే వ్యక్తికి గుత్తకు ఇవ్వడం జరిగినది. అయితే 30.4. 2025 వ తేదీన మైల శ్రీనివాసులు, అతని భార్య కృష్ణవేణి, అతని అన్న వెంకటరాముడులు కలిసి దౌర్జన్యంగా చేనులోకి వచ్చి నాగలికి ఎద్దులు కట్టి దున్నినారు.ఆ విషయం తెలిసి జయలక్ష్మి 100 కి కాల్ చేస్తే తలమంచిపట్నం పోలీసులకు చెప్పి పంపించారు. పోలీసులు మైల శ్రీనివాసులను మందలించి పంపించారు. అయితే తలమంచిపట్నం ఎస్సై లేరని మూడు రోజుల తర్వాత వస్తారని, అప్పుడు వచ్చి కలవండి అని చెప్పినారు. తర్వాత ఎస్సై ని కలిసి జయలక్ష్మి చేను రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు మైలవరం మండల తహశిల్దారు ఇచ్చిన రిపోర్టు చూపించగా అంతట ఎస్సై ఇవి ఎందుకు పనికిరావని, ఇలాంటివి 100 డాక్యుమెంట్లు పుట్టించవచ్చు అని" ఎగతాళిగా మాట్లాడడం ఎంతవరకు కరెక్ట్ అని ఆమె అన్నారు. ఆ తర్వాత మే నెల మొదటి వారంలో జయలక్ష్మి గుత్తకి ఇచ్చిన వ్యక్తి పెద్ద రంగడు ను తలమంచి పట్నం పోలీసు స్టేషను కు ఎస్సై లక్ష్మీ నారాయణ స్టేషనుకు పిలిపించి నీవు జయలక్ష్మి చేను గుత్తకు వేసుకుంటే, నీ మీద రౌడీషీట్ తెరుస్తా నా కొడకా అని బెదిరించి పెద్దరంగడితో గుత్తకు వేసుకోను అని వ్రాయించు కున్నారు. గుత్తకు తీసుకునే వ్యక్తిని స్టేషనుకు పిలిపించి అతని చేత రిటర్న్ స్టేట్మెంట్ తీసుకొని గుత్తచేసుకోకుండా ఊరిలో ఎవ్వరు కూడా చేన్లోకి వచ్చి పని చేయకుండా ఒంటరి మహిళ అయిన జయలక్ష్మిని ఈ విధంగా వేధించడం వెనుక ఎస్.ఐ కి ఉన్న ఇంట్రెస్ట్ ఏంటి? అని ఆమె ప్రశ్నించారు. ఈరోజు మైల శ్రీనివాసులు జయలక్ష్మిని చంపుతానంటు బెదిరిస్తున్నాడు అంటే, దీని వెనుక తలమంచి పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ అండ ఉంది. ఒకవేళ భవిష్యత్తులో జయలక్ష్మి పై ఏ విధంగా దాడి జరిగినా దానికి తలమంచి పట్టణ పోలీసు స్టేషను ఎస్.ఐ గారే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆమె అన్నారు. ఎస్.ఐ ప్రవర్తన పై న్యాయస్థానం లో చట్టపరంగా పోరాడుతామని జయలక్ష్మికి న్యాయం జరిగేంతవరకు ఆమె చేస్తున్నటువంటి న్యాయ పోరాటానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక అండగా ఉంటుందని ఆమె తెలియజేశారు.

# రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సాలరీ ఖాతాలు ఇండియన్ బ్యాంక్ లో ప్రారంభించబడ తాయి.





ఇండియన్ బ్యాంక్ మేనేజర్ దుర్గారావు.

ప్రభుత్వ ఉద్యోగులు ఈ సదుపాయాలను పూర్తిగా ఉపయోగించుకోవాలి.

వివిధ ప్రభుత్వ శాఖల ను సందర్శన చేసి, ప్రభుత్వ ఉద్యోగులకు ఈ సాలరీ ఖాతాల ప్రయోజనాలను వివరించి అవగాహన కల్పిస్తున్న బ్యాంక్ మేనేజర్. బి దుర్గారావు.

**పోదూరు,జూన్2, ప్రజాజ్యోతిన్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సాలరీ ఖాతాలు ఇండియన్ బ్యాంక్ లో ప్రారంభించబడతాయని ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావుఅన్నారు. ఇండియన్ బ్యాంక్ యాజమాన్యం గత నెల 28 వ తేదిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒక ముఖ్యమైన ఒప్పందం పై (ఎంఒయూ) సంతకం చేసిందన్నారు.ఈ ఒప్పందం ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సాలరీ ఖాతాలు ఇండియన్ బ్యాంక్‌లో ప్రారంభించబడతాయన్నారు . ఈ సందర్భంగా, ఇండియన్ బ్యాంక్ పోదురు శాఖ మేనేజర్ బొంతు దుర్గారావు సోమవారం వివిధ ప్రభుత్వ శాఖల ను సందర్శన చేసి, ప్రభుత్వ ఉద్యోగులకు ఈ సాలరీ ఖాతాల ప్రయోజనాలను ఆయన వివరించారు. సాలరీ ఖాతాదారులకు ప్రత్యేక సదుపాయాలు 1 కోటి రూపాయల వరకు ప్రమాద బీమా(మరణం, శాశ్వత లేదా పాక్షిక అంగవైకల్యం సందర్భంలో) ఇన్సూరెన్స్ ఇస్తుందన్నారు. అంతే కాకుండా 2.5 లక్షల రూపాయల కుటుంబ ఆరోగ్య, వైద్య ఖర్చులు కు ఇస్తుందన్నారు. బీమా10 లక్షల రూపాయల సహజ మరణం చెందితే రూ 10లక్షలు భీమా కల్పిస్తుందన్నారు అన్ని రకాల రుణాలపై వడ్డీ రాయితీ (గోల్డ్ లోన్లు తో సహా). సాలరీ లోన్లపై ఏ విధమైన ప్రాసెసింగ్ ఫీజ్ లేదన్నారు.ప్రభుత్వ ఉద్యోగులు ఈసదుపాయా లను పూర్తిగా ఉపయోగించుకోవాలని మేనేజర్ విజ్ఞప్తి చేశారు. ఇంత విస్తృతమైన మరియు లాభదాయకమైన సదుపాయాలు ఇతర ఏ బ్యాంక్‌లోనూ లేవని ఆయన ప్రత్యేకంగా పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వ ఉద్యోగులు ఆర్థిక భద్రత మరియు అదనపు ప్రయోజనాలను పొందగలుగుతారన్నారు. ఉద్యోగులు తమ సాలరీ ఖాతాలను ఇండియన్ బ్యాంక్‌లో త్వరలోనే ప్రారంభించాలని బ్యాంక్ మేనేజర్ కోరారు.

## నెలమూరు విద్యార్థికి జేఈఈ అడ్వాన్స్ లో ఉత్తమ ర్యాంకు.



**పోదూరు /పెనుమంట్ర, జూన్2, ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జిల్లా పెనుమంట్ర మండలంలోని నెలమూరు గ్రామానికి చెందిన పాతపాటి వెంకట వివేకవర్మ అనే విద్యార్థికి జేఈఈ అడ్వాన్స్ ఓపెన్ ప్రవేశ పరీక్ష లో 1503 ర్యాంక్, కేటగిరిలో 132 ర్యాంక్ సాధించినట్లు వివేకవర్మ తండ్రి శ్రీనివాసరాజు అన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివేకవర్మ ఇంటర్మీడియట్ రాజమండ్రి తిరుమల కళాశాలలో చదివాడని, ఇంటర్ లో 976 మార్కులు ఎంపీసీ విభాగంలో సాధించాడని తెలిపారు. జేఈఈ అడ్వాన్స్ మెయిన్స్ లో కూడా 699 ర్యాంకు వచ్చిందని తెలిపారు. ఈ పరీక్షను దేశవ్యాప్తంగా 2,50,000 మంది విద్యార్థులు వ్రాసారని తెలిపారు. వీటిలో 17వేల సీట్లు ఉంటాయన్నారు. వివేకవర్మ సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా స్థిరపడేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. వివేకవర్మ తండ్రి శ్రీనివాసరాజు ఆక్వా కల్చర్ సాగు చేస్తుండగా, తల్లి కళ్యాణి గృహిణిగా ఉన్నారు. జేఈఈ అడ్వాన్స్ లో మంచి ర్యాంకు సాధించిన వివేకవర్మకు గ్రామ సర్పంచ్ కుచ్చర్లపాటి వెంకటపతి రాజు మంగతాయారు, ఎంపీటీసీ నాగరాజు వెంకట్రామ రాజు, లక్ష్మి, గొట్టుముక్కల భాస్కర వర్మ, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## రేషన్ మాఫియాపై కట్టుదిట్టు చర్యలు తీసుకోవాలి: అన్నం సతీష్ ప్రభాకర్



**బాపట్ల జూన్ 2 (ప్రజా జ్యోతి జిల్లా స్టాంప్ రిపోర్టర్)** రేషన్ మాఫియా పేదల హక్కులను కాజేస్తోందని, దీనిపై బిజెపి కార్యకర్తలు ధీర్యంగా ముందుకు రావాలని మాజీ ఎమ్మెల్సీ మరియు బీజేపీ నేత అన్నం సతీష్ ప్రభాకర్ పిలుపునిచ్చారు. బాపట్ల పట్టణంలోని పటేల్ నగర్‌లో నూతన బిజెపి జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు.రేషన్ బియ్యం లబ్ధిదారులకు కాకుండా, డబ్బులు ఇచ్చి అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న ఘటనలు విచారకరమని అన్నారు. పాత రేషన్ పంపిణీ విధానాన్ని కూటమి ప్రభుత్వం తిరిగి తెచ్చి మాఫియాలకు అవకాశం కల్పించిందని విమర్శించారు.రేషన్ మాఫియాపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కి విజ్ఞప్తి చేస్తూ, అధికారుల నిర్లక్ష్యంపై బీజేపీ క్రమంగా పోరాటం చేస్తుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి బిజెపి కార్యాలయం ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి నూకల మధుకర్, జిల్లా అధ్యక్షుడు బంగారు బాబు, జోనల్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి, పార్లమెంటు కన్వీనర్ హేమంత్ కుమార్ తదితర నేతలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పై పోరాటానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి,

**ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ఎండగట్టి, ప్రజలకు అండగా నిలవాలి.**

**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్**





**నందిగామ, జూన్ 02 - ప్రజాజ్యోతి** నందిగామ పట్టణం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల, పట్టణ నాయకులు కార్యకర్తలతో ఆయన సమావేశం సోమవారం అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ గారు మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి పిలుపు మేరకు ఈ నెల 4వ తేదీన వెన్నుపోటు దినం కార్యక్రమన్ని నందిగామ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో ఇచ్చిన హామీలు అమలు చేయక , ప్రజలకు వెన్నుపోటు పొడిచారని ఆయన అన్నారు.దీనిపై ప్రశ్నించిన మన పార్టీ నాయకులు కార్యకర్తలపై ఎక్కడా లేని విధంగా నందిగామ నియోజకవర్గంలో అత్యధికంగా అక్రమ కేసులు బనాయించి, రౌడీ షీట్లను తెరిచి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.పార్టీ కేంద్ర కార్యాలయం నుండి, న్యాయపరంగా లీగల్ సెల్ ద్వారా రక్షణ కల్పించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.అధికార పార్టీ బెదిరింపులకు, కేసులకు భయపడక పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆయన కోరారు. కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన వారికి సముచిత స్థానం ఉంటుందని, పార్టీ అధిష్టానం ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని, కార్యకర్త కష్ట,నష్టాలను ప్రస్తుత ఇబ్బందులను పరిశీలిస్తుందని రానున్న కాలంలో మన జగనన్న ప్రభుత్వంలో మీ అందరికీ తగిన ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు.అనంతరం నూతనంగా ఎన్నిక కాబడిన పట్టణ అధ్యక్షులు మహమ్మద్ మస్తాన్, మండల అధ్యక్షులు మంచాల చంద్రశేఖర్ లను నాయకులు సత్కరించారు.మిగిలిన పట్టణ మండల కమిటీల లో నియామకం అయిన నాయకులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నందిగామ మండల, పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ,కార్యకర్తలు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు , పలువురు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 5 లక్షల కోట్లు కోసమే రచ్చ

**హైదరాబాద్ :** తెలంగాణ పాలిటిక్స్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎపిసోడ్ హాట్ టాఫిక్‌గా మారిన సంగతి తెలిసిందే. ఆమె తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు లేఖ రాయటం, ఆ తర్వాత జాగృతి ఆఫీసును ఓపెన్ చేయటం, బీఆర్ఎస్, తెలంగాణ జాగృతి కేసీఆర్‌కు రెండు కళ్లలాంటివని వ్యాఖ్యానించటం చర్చనీయాంశంగా మారింది. కవిత కొత్త పార్టీ పెడుతున్నారనే ఊహాగానాలు వినిపించాయి. ఈ నేపథ్యంలో కవిత ఎపిసోడ్‌పై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. డబ్బుల కోసమే కవిత గొడవ అని సంచలన వ్యాఖ్యలు చేశారు.

## 11న విచారణకు వస్తా

**హైదరాబాద్ :** కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే కమిషన్ బ్యారేజ్ డిజైన్, నిర్మాణం, క్వాలిటీపై దర్యాప్తు చేసింది. పే అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులను విచారించింది. వీరంతా సీఎం సమక్షంలోనే నిర్ణయాలు జరిగాయని తెలపడంతో కేసీఆర్‌కు నోటీసులు జారీ చేశారు.అధికారులు.. మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హరీశ్‌రావుకు కూడా జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు జారీ చేసింది. వీరితో పాటు గతంలో కేసీఆర్ కేబినెట్‌లో ఆర్థికశాఖ మంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్‌కు కూడా సమన్లు ఇచ్చింది. జూన్ 5న కేసీఆర్, జూన్ 6న హరీశ్‌రావు, జూన్ 9న ఈటల రాజేందర్ విచారణకు హాజరుకావాలని నోటీసులలో వెల్లడించింది.అయితే, జూన్ ఐదో తేదీకి బదులు 11న విచారణకు హాజరవుతానని కేసీఆర్ చెప్పారు. కేసీఆర్ విజ్ఞప్తి మేరకు కమిషన్ విచారణ తేదీని మార్చింది. దీంతో కేసీఆర్ ఈనెల 11న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు హాజరుకానున్నారు.కాగా కేసీఆర్‌కు నోటీసులివ్వడంపై బీఆర్ఎస్ నేతలు ఫైర్ అవుతున్నారు. కక్షపూరిత చర్యల్లో భాగంగానే కేసీఆర్‌ను విచారణకు పిలిచారంటూ పేర్కొంటున్నారు.


## విజయవంతంగా నూతన ఆర్ఓఆర్ చట్టంపై అవగాహనా కార్యక్రమాలు

**ఖమ్మం :** ఖమ్మం పోలీస్ పెరెడ్ గ్రౌండ్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. పోలీసులు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జాతియ జెండాను ఎగరవేసి పోలీసులు ఏర్పాటు చేసిన వాహనంలో తిరుగుతూ అందరికి రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షాలు తెలియచేశారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ భూమి అనేది ప్రజల స్థిరాస్థి గత ప్రభుత్వ హయాంలో చేపట్టినధరణి చట్టంలో జరిగిన అక్రమాల కారణంగా సామన్యులు, మధ్యతరగతి ప్రజలు తీవ్రమైన ఆందోళనకు గురయ్యారు. భూ వివిదాలకు తావులేకుండా, భూ యాజమాన్య హక్కులు పూర్తిగా పరిరక్షించడానికి ప్రభుత్వం ఒక చారిత్రాత్మక సంస్కరణగా భూ భారతి చట్టాన్ని ఏప్రిల్ 14, 2025న ప్రవేశపెట్టింది. ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని మండల కేంద్రాలలో నూతన ఆర్.ఓ.ఆర్ చట్టం భూ భారతిపై అవగాహన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించామని, మొదటి విడతగా ఖమ్మం జిల్లాలలోని నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, ములుగు జిల్లా వెంకటాపూర్, నారాయణపేట జిల్లా మద్దూర్ మండలాల్లో రెవిన్యూ సదస్సలు చేపట్టి, భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించాం. మన ఖమ్మం జిల్లాలో నేలకొండపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించిన రెవిన్యూ సదస్సుల్లో రైతుల నుండి 3 వేల 224 దరఖాస్తులను స్వీకరించి, ప్రత్యేక టీముల ద్వారా ప్రతి దరఖాస్తును పరిశీలించి. అర్హత కలిగిన దరఖాస్తుదారులందని సమస్యలు పరిష్కరించామని అన్నారు. అంతకుముందు ఖమ్మం నగరంలోని అమరవీరుల స్థూపం వద్ద అమర వీరులకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఆర్.జి 1 ఏరియాలో ఘనంగా “తెలంగాణ రాష్ట్ర ఆవిర్బావ దినోత్సవ వేడుకలు”

**గోదావరిఖని :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రామగుండం ఏరియా-1 ఆద్వర్యంలో ఉదయం జియం ఆఫీసు నందు ముఖ్య అతిధి ఆర్జీ-1 జిఎం లలిత్ కుమార్ మరియు సేవా అధ్యక్షురాలు శ్రీమతి అనిత లలిత్ కుమార్ జెండా ఎగుర వేసి తెలంగాణ వేడుకలను ప్రాంరంభించడం జరిగినది. అనంతరం ముఖ్య అతిథులు, యూనియన్ నాయకులు, అధికారులు, ఉద్యోగులు తెలంగాణ తల్లి చిత్రపటమునకు, ప్రొఫెసర్ స్వర్గీయ శ్రీ జయ శంకర్ సార్ మరియు అమర వీరుల చిత్ర పటాలకు, అమరవీరుల స్తూపానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించటం జరిగింది. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ గీతాలపనతో వేడుకలను ప్రారంభిం చడము జరిగింది. అనంతరం వందలాది కళాకారులు ఆధికారులు, ఉద్యోగులతో జిఎం కార్యాలయం వద్ద పచ్చా జెండా ఊపి “తెలంగాణ రన్” ప్రారంభించడం జరిగినది. ఇట్టి “తెలంగాణ రన్” జిఎం కార్యాలయం నుండి

# ఐఐటీలో హైదరాబాద్ జోన్ టాప్



**హైదరాబాద్ :** దేశంలోని 23 ఐఐటీల్లో బీటెక్, బ్యాచిలర్ ఆఫ్ సైన్స్(బీఎస్), ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాలు సోమవారం (జూన్ 2) విడుదలైన సంగతి తెలిసిందే. మే 18న ఈ పరీక్ష నిర్వహించగా.. ఈ రోజు ఉదయం ఫలితాలను ఐఐటీ కాన్పూర్ విడుదల చేసింది. దేశ వ్యాప్తంగా మొత్తం 1.80 లక్షల మంది పరీక్ష జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్ష రాసినట్లు సమాచారం. మొత్తం 360 మార్కులకు ఈ పరీక్ష నిర్వహించారు. తాజా ఫలితాల్లో ఐఐటీ ఢిల్లీ జోన్ విద్యార్థి రజిత్ గుప్తా.. 332 మార్కులతో ఆలిండియా టాప్ ర్యాంకు సాధించాడు. ఐఐటీ ఖరగ్‌పూర్ జోన్ విద్యార్థి దేవదత్ మాజీ.. ఆలిండియా మహిళా టాపర్‌గా నిలిచారు. ఇద్దరు ఐఐటీ హైదరాబాద్ విద్యార్థులు కూడా టాపర్లుగా నిలిచారు. ఈడబ్ల్యూఎస్ ఆలిండియా టాపర్‌గా వంగాల అజయ్‌రెడ్డి, ఓబీసీ ఎన్‌సీఎల్ ఆలిండియా టాపర్‌గా డీ జ్ఞాన రుత్విక్ సాయి నిలిచారు. ఐఐటీ హైదరాబాద్ జోన్ విద్యార్థి అర్నవ్ సింగ్ ఆలిండియా 9వ ర్యాంకు, వడ్లమూడి లోకేష్ ఆలిండియా 10వ ర్యాంకు, అనిరుద్‌రెడ్డి ఆలిండియా 20వ ర్యాంకు, కేరసజ్ఞ హైదరాబాద్ ఆలిండియా 78వ ర్యాంకును సొంతం చేసుకున్నారు.జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షకు దేశ వ్యాప్తంగా 1.87లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 1. 80 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాశారు.వీరిలో 54,378 మంది క్వాలిఫై అయ్యారు. అర్హత సాధించిన వారిలో అబ్బాయిలు అధికంగా ఉన్నారు. 44వేల మంది అబ్బాయిలు క్వాలిఫై అయితే, అమ్మాయిలు కేవలం 9,404 మంది మాత్రమే అర్హత సాధించారు. తాజా ఫలితాల్లో హైదరాబాద్ జోన్ నుంచి అధికంగా 12,946 మంది విద్యార్థులు టాపర్లుగా నిలిచారు. ఐఐటీ హైదరాబాద్ జోన్ పరిధిలో తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాలున్నాయి. మొత్తం 7 జోన్లు ఉండగా.. ఇందులో కేవలం హైదరాబాద్ జోన్ నుంచే టాప్ 500లో అత్యధికులు టాపర్లుగా నిలిచారు. టాప్ 10లో ఇద్దరు, టాప్ 100లో 23 మంది, టాప్ 200లో 57 మంది,టాప్ 300లో 78 మంది, టాప్ 400లో 116, టాప్ 500లో 136 ఐఐటీ హైదరాబాద్ జోన్ విద్యార్థులే ఉండటం విశేషం. కాగా ఈ ఏడాది మొత్తం 23 ఐఐటీల్లో దాదాపు 17వేలకు పైగా సీట్లు అందుబాటులో ఉన్నాయి

7 జోన్లలో క్వాలిఫై అయినవారి సంఖ్య ఇదే..
ఐఐటీ హైదరాబాద్..12,946 మంది
ఐఐటీ ఢిల్లీ..11,370 మంది
ఐఐటీ బాంబే.. 11,226 మంది
ఐఐటీ రూర్కీ.. 5,454 మంది
ఐఐటీ ఖరగ్‌పూర్.. 5,353 మంది
ఐఐటీ కాన్పూర్.. 5,295 మంది
ఐఐటీ గుహవాటి.. 2,743 మంది

# తెలంగాణా విద్యార్థి అమరుల స్వప్నాన్ని నెరవేర్చిన తల్లి సోనియా గాంధీ



**మంథని :** తెలంగాణా విద్యార్థి అమరుల స్వప్నాన్ని నెరవేర్చిన తల్లి సోనియా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ మంథని మండల అధ్యక్షుడు ఆయిలి ప్రసాద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం మంథని పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మంథని మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో మంథని లోని పోలీస్ స్టేషన్ దగ్గరలో గల కాంగ్రెస్ పార్టీ జెండా గద్దె వద్ద తెలంగాణ రాష్ట్ర అవతర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్ మాట్లాడుతూ జూన్ 2 స్వరాష్ట్ర స్వప్నం సాకారం అయిన రోజు ఆరున్నర దశాబ్దాల ఆకాంక్షలు నెరవేరిన రోజు అన్నారు. నాలుగున్నర కోట్ల ప్రజల ఆత్మగౌరవ నినాదం ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితం అలుపెరగని పోరాటా లతో సాధించిన విజయమన్నారు. స్వేచ్ఛ,సమానత్వం, సంక్షేమం, అభివృద్ధితో విరాజిల్లుతున్న మన ప్రజాపాలనకు నిలువెత్తు నిదర్శనమన్నారు. తెలంగాణ ప్రజల కలలను నిజం చేస్తూ ప్రత్యేక తెలంగాణా రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజే స్తున్నామన్నారు. తెలంగాణ ప్రజల కాంక్షను తీర్చిన తల్లి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ కి తెలంగాణా ప్రజలు ఎల్లకాలం కృతజ్ఞతలు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.స్వరాష్ట్ర సాధనలో సబ్బండ వర్గాలు, కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం గత పది సంవత్స రాల బిఆర్ఎస్ పాలనలో ప్రజల ఆకాంక్షలు కలలుగానే మిగిలిపోయాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం పూష్కార కాలంలో అడుగులు వేస్తున్న క్రమంలో అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలు ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రజా పాలనలో కార్యారూపం దాలుస్తున్నాయని అన్నారు ఉద్యమ కారులు కళలు కన్న తెలంగాణ కోసం,ఉద్యమ కారుల ఆశయ సాధనే లక్ష్యం కాంగ్రెస్ పార్టీ తప్పకుండ ముందుకు వెళ్తుంది అన్నారు. ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఏర్పాటులో సీమాంధ్ర పాలకుల కుట్రలను తిప్పి కొట్టి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో తెలంగాణా బిల్ పాస్ చేసి తెలంగాణా రాష్ట్ర ఏర్పాటులో తన వంతు పాత్ర పోషించిన అప్పటి శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి,తెలంగాణా వాది,ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల,శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని మాజీ సర్పంచ్ వోడ్నాల శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, మాజీ ఎంపీపీ కొండ శంకర్, కిసాన్ సెల్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, మాజీ యూత్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శశిభూషణ్ కాచే, ఏ.ఎం.సి చైర్మన్ శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి కూడుదుల వెంకన్న, ఊదరి శంకర్, మాజీ కౌన్సిలర్లు శ్రీపతి బానయ్య, వీకే రవి, బజ్జూరి సమ్మయ్య, హనుమంతు, కూర లింగయ్య, కాంగ్రెస్ నాయకులు పేరవేన లింగయ్య, కొప్పుల భూమయ్య, రామ్ రెడ్డి, పరుషవేన మోహన్, అక్కపాక సదయ్య, సందీప్ మాజీ సర్పంచులు ఎరుకల మధు, స్వామి, బి శ్రీనివాస్, మేడ రాజయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అయిలి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆరెల్లి వరుణ్, క్రాంతి కుమార్, పెంద్రు విజయ్, రోడ్డ రాజేశ్వర్ రావు, కొత్తం శ్రీనివాస్, ఊట్ల అనిల్, భూగొండ రవి, మాజీ జెడ్పిటిసి మూల సరోజన, మహిళా నాయకురాలు హుస్సేన్ బి, మిరియాల విజయ, సుగుణ, తెలంగాణ ఉద్యమ నాయకులు గోగుల రాజిరెడ్డి, దిగంబర్ బెజ్జంకి, సాదుల శ్రీనివాస్, ఆరేంధ రాజిరెడ్డి, మిర్యాల రామ్ రెడ్డి, తోకల మల్లేష్, మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు నాయకురాలు మరియు అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం!ఎంపీ వద్దిరాజు



**ఖమ్మం ;** క్రీడలు ఆడడం వల్ల శారీరక ధృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం, ఆరోగ్యం పెంపొందుతాయని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ఎంపీ రవిచంద్ర తన తల్లిదండ్రులు స్వర్గీయ వద్దిరాజు నారాయణ- వెంకటనర్స మ్మల జ్ఞాపకార్థం ఖమ్మం వర్తక సంఘం ఆవరణలో ఏర్పాటు చేసిన నేషనల్ ఛాంపియన్ షిప్ -2025 కరాటే పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తన తల్లిదండ్రుల చిత్రపటానికి పూలదండ వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,కరాటేను కూడా క్రీడలలో భాగంగానే చూడాల్సి ఉంటుందని,ఇందులో బాగా రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా ఎంతో మంది కీర్తి గడించిన వారున్నారన్నారు.

చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకోవాలని,శ్రద్ధ చూపాలని, ఇందులో కూడా చక్కని భవిష్యత్తు ఉందని విద్యార్థులకు ఉద్బోధ చేశారు.ఖమ్మంకు చెందిన పోలీస్ అధికారి సాధుల సారంగపాణి కూతురు మేఘన షూటింగ్ లో విశేష ప్రతిభ కనబరుస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు పతకాలు సాధించారని ఎంపీ రవిచంద్ర వివరించారు.మేఘన, సానియా మిర్జా,నిఖత్ జరీనా వంటి ప్రముఖ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకుని బాలికలు ఆయా క్రీడల్లో రాణించాలని ఎంపీ రవిచంద్ర సలహానిచ్చారు.కరాటే నేర్చుకోవడం చాలా మంచిదని స్వీయరక్షణకు ఇది దోహదపడుతుందని చెప్పారు.కరాటేలో సుధీర్ఘ అనుభవం గడించిన, వివిధ పోటీలలో విశేష ప్రతిభ చూపి ఎన్నో మెడల్స్ సాధించిన జల్లెల శ్రీనివాసరావు సుమన్ షోటోకాన్ స్పోర్ట్స్ కరాటే-డూ అకాడమీ ఇండియా పేరుతో,మా తల్లిదండ్రులు వద్దిరాజు న రాయణ-వెంకటనర్సమ్మల జ్ఞాపకార్థం ప్రతి ఏటా హైదరా బాద్, వరంగల్,ఖమ్మం నగరాలలో పోటీలు నిర్వహిస్తుండడం అభినందనీయమని ఎంపీ వద్దిరాజు చెప్పారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర బాలబాలికల కరాటే పోటీలను కొద్దిసేపు తిలకించి వారిని మరింత ఉత్సాహపరిచారు, ప్రోత్సహిం చారు, పోటీలలో ప్రతిభ చూపిన వారికి మెడల్స్, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో జడ్జి కే.మురళీమోహన్, సినీ హీరో రణధీర్,సినీ నిర్మాత తాజ్, ఖమ్మం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిన్ని కృష్ణారావు, బీఆర్ఎస్ నాయకుడు తోట వీరభద్రం,పోలీస్ ఇన్స్పెక్టర్ స్వామి తదితర ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు.

## బిజినెస్

### కారుకు సీఎన్‌జీ కిట్ విడుదల చేసిన నిసాన్




భారతదేశంలోని మెజార్టీ ప్రజలకు కారు అనేది ఓ ఎమోషన్. ఈ దేశంలో కారులో ప్రయాణించడాన్ని ఓ హోదా కింద ఫీలయ్యే వారు చాలా మంది ఉంటారు. ముఖ్యంగా మధ్యతరగతి ప్రజలు కారు ప్రయాణాన్ని ఇష్టపడినా కారు నిర్వహణ విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఈ నేపథ్యంలో ప్రముఖ కంపెనీ నిస్సాన్ తన మ్యాగనైట్ వెర్షన్‌కు తాజాగా సీఎన్‌జీ కిట్‌ను విడుదల చేసింది. భారతదేశంలో మాగ్నైట్ కోసం నిస్సాన్ సీఎన్‌జీ రెట్రోఫిట్ ఎంపికను ప్రవేశపెట్టింది. ప్రభుత్వం ఆమోదించిన సీఎన్‌జీ కిట్‌ను మోటోజెన్ అందిస్తుంది. ఈ కిట్‌ను ఫిట్మెంట్ స్టేషన్లలో మాత్రమే ఇన్స్టాల్ చేయవచ్చు.సీఎన్‌జీ కిట్ కోసం మాగ్నైట్‌కు సంబంధించిన ఎక్స్-షోరూమ్ ధర పైన నిస్సాన్ అదనంగా రూ. 74,999 వసూలు చేస్తుంది. ఇది మోటోజెన్ అందించే మూడు సంవత్సరాలు లేదా 100,000 కి.మీ ప్రామాణిక వారంటీతో వస్తుంది. ఈ సీఎన్‌జీ రెట్రోఫిట్ ఎంపిక మాగ్నైట్‌కు సంబంధించిన 1.0 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ మాన్యువల్ వేరియంట్ కోసం ప్రత్యేకంగా అందుబాటులో ఉంది. దీనిని 1.0-లీటర్ ఏఎంటీ, 1.0- లీటర్ టర్బో మాన్యువల్ లేదా 1.0-లీటర్ సీవీటీ వేరియంట్లలో ఇన్స్టాల్ చేయలేము. మాగ్నైట్లోని నాన్-టర్బో 1.0 లీటర్ పెట్రోల్ ఇంజన్ 72 హెచ్‌పీ, 96 ఎన్ఎం పీక్ టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. సీఎన్‌జీ నడుస్తున్నప్పుడు ఇంజిన్‌కు సంబంధించిన పవర్ అవుట్‌పుట్‌ను నిస్సాన్ ఇంకా వెల్లడించలేదు. నిస్సాన్ మాగ్నైట్ రూ.6.14 లక్షల (ఎక్స్-షోరూమ్) నుంచి ప్రారంభమవుతాయి. సీఎన్‌జీ కిట్ ధరతో కలిపి రూ. 6.89 లక్షల వరకు ఉంటుంది.

### స్టీల్ దిగుమతులపై సుంకాలు రెట్టింపు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య యుద్ధాన్ని కొనసాగిస్తున్నారు. తాజాగా స్టీల్ దిగుమతులపై టారిఫ్‌లను రెట్టింపు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. యుఎస్ స్టీల్ పరిశ్రమను కాపాడేందుకు ఉక్కు దిగుమతులపై సుంకాలను 25 శాతం నుంచి 50 శాతానికి పెంచుతున్నామన్నారు. పెన్సిల్వేనియాలోని యుఎస్ స్టీల్, మోన్ వ్యాలీ వర్క్స్-ఇర్విన్ ప్లాంట్‌లో ట్రంప్ మాట్లాడుతూ.. సుంకాల పెంపు దేశీయ ఉక్కు ఉత్పత్తిదారులను రక్షించడంతో పాటు, అమెరికన్ తయారీని గణనీయంగా పెంచనుందని పేర్కొన్నారు. దీని వల్ల యుఎస్ మరింత సురక్షితంగా ఉంటుందన్నారు. పెంచిన సుంకాలు జూన్ 4వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని ట్రంప్ పేర్కొన్నారు. ప్రతిపాదిత సుంకాల పెంపు అమల్లోకి వస్తే గృహ నిర్మాణం, ఆటోమోటివ్, నిర్మాణ రంగాలతో సహా ఉక్కుపై ఎక్కువగా ఆధారపడిన పరిశ్రమలకు ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రపంచవ్యాప్తగా ఉన్న ఉక్కు తయారీదారులపై తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు యుఎస్‌కు స్టీల్ ఎగుమతులు చేసే దేశాల్లో ఆందోళన నెలకొంది. ఉక్కుపై ఇప్పటికే పెంచిన సుంకాల ప్రభావం దక్షిణ కొరియా వంటి దేశాలపై కనిపిస్తోంది. మార్చి నెలలో అమెరికాకు సియోల్ నుంచి స్టీల్ ఉత్పత్తుల ఎగుమతులు గత ఏడాదితో పోలిస్తే దాదాపు 19 శాతం తగ్గినట్లు గణాంకాలు చెబుతున్నాయి 2024లో అమెరికా 26.2 మిలియన్ టన్నుల ఉక్కును దిగుమతి చేసుకుంది. యూరోపియన్ యూనియన్‌ను మినహాయించి ప్రపంచంలోనే అతిపెద్ద ఉక్కు దిగుమతిదారుగా ఉంది. భారత్ నుంచి గతేడాది ఏప్రిల్ - నవంబర్‌లో అమెరికాకు 2.3 బిలియన్ డాలర్ల స్టీల్ ఎగుమతులు జరిగాయి. అల్యూమినియం ఉత్పత్తుల ఎగుమతి 516 మిలియన్ డాలర్లుగా నమోదయ్యింది. ట్రంప్ 2018లో తొలిసారి ఎన్నికైన సమయంలోనూ భారత స్టీల్, అల్యూమినియం ఉత్పత్తులపై భారీగా సుంకాలు పెంచారు. తాజా టారిఫ్‌ల పెంపు భారత ఉక్కు పరిశ్రమపై ఎలాంటి ప్రభావం చూపనుందో వేచి చూడాలి.

# భారతదేశపు మొట్టమొదటి బుల్లెట్ రైలు ట్రయల్ రన్ ప్రారంభం



భారతదేశంలో మొట్టమొదటి బుల్లెట్ రైలు ప్రాజెక్టు 2016లో ప్రారంభమైంది. దీని కోసం ముంబై-అహ్మదాబాద్ మధ్య 508 కి.మీ. పొడవైన ట్రాక్ నిర్మిస్తున్నారు. ముంబై-అహ్మదాబాద్ మధ్య దూరాన్ని బుల్లెట్ రైలులో 2 గంటల 7 నిమిషాల్లో చేరుకోవచ్చు. ఈ మార్గంలో 352 కి.మీ గుజరాత్‌లోని తొమ్మిది జిల్లాల గుండా వెళుతుంది. మిగిలిన భాగం మహారాష్ట్రలోని మూడు జిల్లాల గుండా వెళుతుంది. భారతదేశంలో తొలిసారిగా హై-స్పీడ్ బుల్లెట్ రైలు సేవలను ప్రారంభించే దిశగా ఒక కీలక అడుగు పడింది. నేషనల్ హై స్పీడ్ రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ ముంబై %-% అహ్మదాబాద్ మధ్య 508 కి.మీ పొడవైన హై-స్పీడ్ రైలు మార్గాన్ని నిర్మిస్తోంది. ఈ మార్గంలో 352 కి.మీ గుజరాత్‌లోని తొమ్మిది జిల్లాల గుండా వెళుతుంది. మిగిలిన భాగం మహారాష్ట్రలోని మూడు జిల్లాల గుండా వెళుతుంది.

ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కింద నడుస్తున్న బుల్లెట్ రైలు పరీక్ష జపాన్‌లో ప్రారంభమైంది. వ్యూహాత్మక భాగస్వామ్యం కింద జపాన్ భారతదేశానికి రెండు షింకన్‌సెన్ రైలు సెట్‌లు %జు5, జు%3 సిరీస్‌లను బహుమతిగా ఇవ్వనుంది. ఇవి 2026 ప్రారంభంలో డెలివరీ చేయనున్నట్లు సంస్థ తెలిపింది. ఈ రైళ్లు గంటకు 320 కిలోమీటర్ల వేగంతో పరిగెత్తనున్నాయి. భారతదేశానికి చేరుకున్న తర్వాత, ఈ రైళు దేశ భౌగోళిక, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పరీక్షలు చేయించుకోవలసి ఉంటుంది. ఈ రైళ్లలో అత్యాధునిక తనిఖీ వ్యవస్థలు అమర్చబడి ఉంటాయి. ఇవి ట్రాక్ స్థితి, ఉష్ణోగ్రత సహనం, దుమ్ము నిరోధకత వంటి సమాచారాన్ని నమోదు చేస్తాయి. ఈ డేటాను భవిష్యత్తులో మేక్ ఇన్ ఇండియా కింద తదుపరి తరం జు 10 సిరీస్ బుల్లెట్ రైళ్ల తయారీలో ఉపయోగిస్తారు. ముంబై-అహ్మదాబాద్ హై-స్పీడ్ రైలు కారిడార్‌లో థానే, విరార్, బోయిసర్, వాపి, సూరత్, వడోదరతో సహా మొత్తం 12 స్టేషన్లు ఉంటాయి. ఈ కారిడార్ ప్రయాణ సమయాన్ని కేవలం 2 గంటల 7 నిమిషాలకు తగ్గిస్తుంది. ఇది ప్రస్తుతం దాదాపు 7 గంటలు. ఈ ప్రాజెక్టులో జపాన్ రైలు భద్రత, విశ్వసనీయత ప్రమాణాలను అవలంబిస్తున్నారు. 2016లో భారతదేశం-జపాన్ మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం, ఈ ప్రాజెక్టు ఖర్చులో దాదాపు 80% జపాన్ యెన్ రుణం ద్వారా అందిస్తోంది. ఈ ప్రాజెక్ట్ వేగవంతమైన ప్రయాణానికి మాత్రమే పరిమితం కాకుండా, దీని ద్వారా దేశంలో ఉపాధి అవకాశాలు, సాంకేతిక నైపుణ్యాలు, పర్యాటకం, వ్యాపారం కూడా ప్రోత్సహించడం జరుగుతుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత, భారతదేశంలో వేగవంతమైన, సురక్షితమైన, నమ్మదగిన ప్రజా రవాణా నూతన యుగం ప్రారంభమవుతుందని భావిస్తున్నారు.

## బంగారం ధర మళ్లీ తగ్గింది



దేశంలో ఈ రోజు 24 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ. 9,730లుగా ఉంది. అదే 22 క్యారెట్ల గోల్డ్ రేట్ గ్రాముకు రూ.8,919లు కాగా, 18 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.7,298లు పలుకుతోంది. అయితే, మీరు బంగారం కొనాలని అనుకున్నట్లయితే ఈ రోజు ధరలు తెలుసుకోవడం అనేది అత్యవసరం. కనుక ఏయే నగరాలు, పట్టణాల్లో గోల్డ్ రేట్స్ ఎలా ఉన్నాయో తెలుసుకొని మీ షాపింగ్ ప్లాన్ చేసుకోవచ్చు. నేడు బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. ప్రస్తుతం తులం బంగారం ధర లక్షకి చేరువలో 97 వేలకి పైగా ట్రేడవుతుంది. గత వారంలో హెచ్చుతగ్గులు చూసిన బంగారం ధర నేటికీ ఎలాంటి మార్పు లేకుండా స్వల్ప తేడాతోనే కొనసాగుతూ వస్తోంది. జూన్ రెండో తేదీ సోమవారం బంగారం ధరలు ఇలా ఉన్నాయి. దేశంలో ఈ రోజు 24 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ. 9,730లుగా ఉంది. అదే 22 క్యారెట్ల గోల్డ్ రేట్ గ్రాముకు రూ.8,919లు కాగా, 18 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.7,298లు పలుకుతోంది. అయితే, మీరు బంగారం కొనాలని అనుకున్నట్లయితే ఈ రోజు ధరలు తెలుసుకోవడం అనేది అత్యవసరం. కనుక ఏయే నగరాలు, పట్టణాల్లో గోల్డ్ రేట్స్ ఎలా ఉన్నాయో తెలుసుకొని మీ షాపింగ్ ప్లాన్ చేసుకోవచ్చు. ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.89,340, 24 క్యారెట్ల ధర రూ.97,450 గా ఉంది.ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది.చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.89,190, 24 క్యారెట్ల రేటు రూ.97,300 గా ఉంది.బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది.హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది. వరంగల్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది. ఖమ్మంలోనూ 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది.నిజామాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది.విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,190, 24 క్యారెట్ల ధర రూ.97,300 గా ఉంది. భారతదేశం - నేటి వెండి ధర గ్రాము రూ.110.80లు కాగా, కిలో వెండి ధర రూ.1,10,800లుగా ఉంది.

# సెప్టెంబర్ 30 నుంచి మహిళల వరల్డ్ కప్

## స్పోర్ట్స్




ఐపీఎల్ మజాను ఆస్వాదిస్తున్న అభిమానులకు మరో గుడ్‌న్యూస్. మహిళల వన్డే వరల్డ్ కప్ షెడ్యూల్ విడుదలైంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ టోర్నీ సెప్టెంబర్ 30న మొదలు కానుంది. ఇరుదేశాల్లో మెగా టోర్నీ జరిపేందుకు ఐసీసీ సన్నాహకాలు చేపట్టిన ఐసీసీ సోమవారం షెడ్యూల్‌ను ప్రకటించింది. ఇరుదేశాల్లో ఐదు వేదికలపై 13వ ఎడిషన్ వరల్డ్ కప్ మ్యాచ్‌లు ఉంటాయని తెలిపింది.ఈసారి టైటిల్ కోసం ఎనిమిది జట్లు పోటీ పడుతున్నాయి. భారత్, శ్రీలంక, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లు నువ్వానేనా అన్నట్టు తలపడనున్నాయి. సెప్టెంబర్ 30న జరుగబోయే ఆరంభ పోరులో బంగ్లాదేశ్‌తో భారత జట్టు తలపడనుంది. తొలి సెమీ ఫైనల్ అక్టోబర్ 29న గువాహటి లేదా కొలంబోలో, రెండో సెమీస్ అక్టోబర్ 30న బెంగళూరులో జరుగుతాయి. రెండు రోజుల విరామం అనంతరం నవంబర్ 2 న జరుగబోయే ఫైనల్‌తో విజేత ఎవరో తేలిపోనుందని ఐసీసీ చెప్పింది.

**భారత్‌కు నాలుగు.. లంకకు ఒకటి**

వరల్డ్ కప్ పోటీలకు భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. అయితే.. సింహభాగం మ్యాచ్‌లు ఇండియాలోనే జరుగునున్నాయి. దాదాపు 12 ఏళ్ల తర్వాత మహిళల వరల్డ్ కప్ టోర్నీకి భారత్ ఆతిథ్యం ఇస్తోంది. కాబట్టి ఐసీసీ.. ఇండియాలోని నాలుగు స్టేడియాల్లో.. లంకలోని ఒక స్టేడియంలో మ్యాచ్‌ల నిర్వహణకు ఆమోదం తెలిపింది. మన దేశంలోని చిన్నస్వామి స్టేడియం(బెంగళూరు), ఏసీఏ స్టేడియం(గువాహటి), హోల్కర్ మైదానం(ఇండోర్), ఏసీఏ-వీడీసీఏ స్టేడియం(విశాఖపట్టణం)లో వరల్డ్ కప్ మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. శ్రీలంక విషయానికొస్తే.. కొలంబోలోని ఆర్.ప్రేమదాస స్టేడియం మెగా టోర్నీ మ్యాచ్‌లకు వేదిక కానుంది. 2022లో విజేతగా నిలిచిన ఆస్ట్రేలియా డిఫెండింగ్ ఛాంపియన్‌గా అడుగుపెట్టనుంది.

## చరిత్ర సృష్టించిన సూర్యకుమార్ యాదవ్



ఐపీఎల్ 2025లో ముంబై ఇండియన్స్ స్టార్ ఆటగాడు సూర్యకుమార్ యాదవ్ సరికొత్త చరిత్ర సృష్టించాడు. క్యాష్ రిచ్ లీగ్‌లో ఓ సింగిల్ సీజన్‌లో 700 అంతకంటే ఎక్కువ పరుగులు సాధించిన తొలి ముంబై ఇండియన్స్ బ్యాటర్‌గా, ఐపీఎల్‌లో ఈ ఘనత సాధించిన తొలి నాన్ ఓపెనర్‌గా రికార్డు నెలకొల్పాడు.

నిన్న (జూన్ 1) పంజాబ్ కింగ్స్‌తో జరిగిన క్వాలిఫయర్-2 మ్యాచ్‌తో కలుపుకొని స్కై ఈ సీజన్‌లో 16 మ్యాచ్‌లు ఆడాడు. ఇందులో 167.92 స్ట్రయిక్‌రేట్‌తో 65.18 సగటున, 5 హాఫ్ సెంచరీల సాయంతో 717 పరుగులు చేశాడు. స్కై ఈ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. సూర్యకుమార్ తర్వాత ఓ ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన ముంబై ఇండియన్స్ ఆటగాడిగా సచిన్ టెండూల్కర్ ఉన్నాడు. సచిన్ 2010 సీజన్‌లో 618 పరుగులు చేశాడు. ఈ సీజన్‌లో స్కై సచిన్ రికార్డును అధిగమించాడు.

ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన టాప్-6 ఆటగాళ్లు..

సాయి సుదర్శన్-15 మ్యాచ్‌ల్లో 759 పరుగులు
సూర్యకుమార్ యాదవ్- 16 మ్యాచ్‌ల్లో 717 పరుగులు
శుభ్‌మన్ గిల్-15 మ్యాచ్‌ల్లో 650 పరుగులు
మిచెల్ మార్ష్- 13 మ్యాచ్‌ల్లో 627 పరుగులు
విరాట్ కోహ్లి-14 మ్యాచ్‌ల్లో 614 పరుగులు
శ్రేయస్ అయ్యర్-16 మ్యాచ్‌ల్లో 603 పరుగులు

ఈ సీజన్‌లో స్కై మరో ఘనత కూడా సొంతం చేసుకున్నాడు. వరుసగా 16 ఇన్నింగ్స్‌ల్లో 25 ప్లస్ స్కోర్లు చేశాడు. క్యాష్ రిచ్ లీగ్ చరిత్రలో ఎవరూ వరుసగా ఇన్ని ఇన్నింగ్స్‌ల్లో 25 ప్లస్ స్కోర్లు చేయలేదు. స్కై తర్వాత అత్యధికంగా రాబిన్ ఉతప్ప వరుసగా 10 ఇన్నింగ్స్‌ల్లో 25 ప్లస్ స్కోర్లు చేశాడు (2014లో కేకేఆర్ తరఫున). స్కై, ఉతప్ప తర్వాత సాయి సుదర్శన్ (9, 2023-24, గుజరాత్), విరాట్ కోహ్లి (9, 2024-25, ఆర్సీబీ) అత్యధిక ఇన్నింగ్స్‌ల్లో (వరుసగా) ఈ ఘనత సాధించారు.

## చరిత్ర సృష్టించిన ఆదిల్ రషీద్




ఇంగ్లండ్ స్పిన్ బౌలర్ ఆదిల్ రషీద్ చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ క్రికెట్‌లోని మూడు ఫార్మాట్లలో అత్యధిక వికెట్లు తీసిన ఇంగ్లండ్ స్పిన్నర్‌గా అవతరించాడు. వెస్టిండీస్‌తో నిన్న (జూన్ 1) జరిగిన రెండో వన్డేలో ఈ ఘనత సాధించాడు. ఈ మ్యాచ్‌లో 4 వికెట్లు తీసిన రషీద్ తన వన్డే వికెట్ల సంఖ్యను 221కి పెంచుకున్నాడు. రషీద్ టీ20ల్లో 131, టెస్ట్‌ల్లో 60 వికెట్లు తీశాడు. మొత్తం కలిపి రషీద్ తన అంతర్జాతీయ కెరీర్‌లో 298 ఇన్నింగ్స్‌ల్లో 412 వికెట్లు తీశాడు. ఇంగ్లండ్ క్రికెట్ చరిత్రలో మరే స్పిన్నర్ ఇన్ని వికెట్లు తీయలేదు. నిన్నటి మ్యాచ్‌లో రషీద్ గ్రేమ్ స్వాన్‌ను (223 ఇన్నింగ్స్‌ల్లో 410 వికెట్లు) అధిగమించి అత్యధిక వికెట్లు తీసిన ఇంగ్లిష్ స్పిన్నర్‌గా అవతరించాడు.


అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక వికెట్లు తీసిన టాప్-5 ఇంగ్లండ్ స్పిన్నర్లు..

ఆదిల్ రషీద్-412 (298 ఇన్నింగ్స్‌లు)
గ్రేమ్ స్వాన్-410 (223)
మొయిన్ అలీ-366 (318)
అండర్‌వుడ్-329 (175)
జాన్ ఎంబురే-223 (164)

ఓవరాల్‌గా ఇంగ్లండ్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన రికార్డు దిగ్గజ పేసర్ జేమ్స్ ఆండర్సన్ పేరిట ఉంది. ఆండర్సన్ ఇంగ్లండ్ తరఫున 560 ఇన్నింగ్స్‌ల్లో 991 వికెట్లు తీశాడు (మూడు ఫార్మాట్లు కలిపి). ఆండర్సన్ తర్వాత స్టువర్ట్ బ్రాడ్ (485 ఇన్నింగ్స్‌ల్లో 847 వికెట్లు), ఇయాన్ బోథమ్ (283 ఇన్నింగ్స్‌ల్లో 528 వికెట్లు), డారెన్ గాఫ్ (252 ఇన్నింగ్స్‌ల్లో 466 వికెట్లు) ఇంగ్లండ్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లుగా ఉన్నారు. ఈ జాబితాలో ఆదిల్ రషీద్ ఐదో స్థానంలో ఉన్నాడు. ఇంగ్లండ్ తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో మొదటి నలుగురు పేసర్లే కావడం విశేషం.

ఇదిలా ఉంటే, నిన్న వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది. తద్వారా మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0 తేడాతో కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ కీసీ కార్టీ సెంచరీతో (103) చెలరేగడంతో 47.4 ఓవర్లలో 308 పరుగులు చేసింది. అనంతరం జో రూట్ భారీ సెంచరీతో (166 నాటౌట్) చెలరేగడంతో ఇంగ్లండ్ 48.5 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఆదిల్ రషీద్ 4 వికెట్లు తీసి వెస్టిండీస్‌ను ఆలౌట్ చేయడంలో కీలకపాత్ర పోషించాడు. ఈ సిరీస్‌లో నామమాత్రపు మూడో వన్డే లండన్‌లోని కెన్నింగ్‌స్టన్ ఓవర్‌లో జూన్ 3న జరుగనుంది.

# హేటర్స్‌కి అదిరిపోయే కౌంటర్ ఇచ్చిన ధనుష్



## మీరు ఎంత నెగెటివ్ అయిన చేసుకోండి

కోలీవుడ్ హీరో ధనుష్ ఒక్కో మెట్టు ఎక్కుతూ స్టార్ స్టేటస్ చేరుకున్నారు. కెరీర్‌లో ఎన్నో ఒడి దుడుకులూ ఆయన ఎదుర్కొన్నారు. ప్రస్తుతం ధనుష్ హీరోగా శేఖర్ కమ్ముల కుబేర అనే చిత్రం తెరకెక్కించగా, ఇందులో నాగార్జున, రష్మిక కీలక పాత్రలను పోషించారు. ఈ మూవీని జూన్ 20న రిలీజ్ కానున్న నేపథ్యంలో చెన్నైలో ఆడియో లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధనుష్ మాట్లాడిన మాటలు, కొందరికి ఇచ్చిన కౌంటర్లు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. అలానే శేఖర్ కమ్ముల ఇచ్చిన స్పీచ్, నాగార్జున మాటలు కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ వేడుకలో ధనుష్ తన రాబోయే సినిమాలపై వస్తోన్న నెగిటివ్ ప్రచారాన్ని గట్టిగానే ఖండించారు. కొందరు వ్యక్తులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం తన రాబోయే సినిమాలల గురించి నెగిటివ్ ప్రచారం చేస్తున్నారు. ఎవరెన్ని చేసినా తనను ఏం చేయలేరని.. తన అభిమానులు తనపై వచ్చిన నెగిటివ్ ప్రచారాన్ని హ్యాండిల్ చేయగలరంటూ ధనుష్ గట్టిగా కౌంటర్ ఇచ్చారు. తన సినిమా విడుదలకు నెల రోజులు ఉండగానే నెగిటివ్ ప్రచారం చేస్తున్నారని, అయిన ఏం చేయలేరని ధనుష్ అన్నారు. మీరు నాపై ఎంత నెగెటివ్ ప్రచారం చేసిన నా సినిమా విడుదల ఆపలేరు. నా అభిమానులు నాతోనే ఉంటున్నారు. నా గురించి నెగిటివ్ ప్రచారాన్ని చేసేవారు దయచేసి పక్కకు వెళ్లి ఆడుకోండి.మాకు ఇలాంటి సర్కస్ లు వద్దు. ఇక్కడ నా అభిమానులు మాత్రమే కాదు.. నా సహచరులు కూడా ఉన్నారు. వారందరు కూడా 23 ఏళ్లుగా నాతోనే ఉన్నారు. నా గురించి నెగిటివ్ రూమర్స్ ప్రచారం చేసి నన్ను అడ్డుకుంటామని మీరు అనుకుంటే దానికి మించిన మూర?త్వం ఇంకొకటి ఉండదు. గతంలో నేను చాలా ఇబ్బందులు పడి ఇప్పుడు ఈ స్థాయిలో ఉన్నాను. ఈ సినిమా తప్పక సూపర్ హిట్ అవుతుందని ధనుష్ అన్నారు. కుబేర చిత్రంపై ఇప్పటికే మంచి హైప్ నెలకొంది. భారీ అంచనాల మధ్య రూపొందిస్తున్న ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నారు. అమిగోస్ క్రియేషన్స్, శ్రీ వెంకటేశ్వర సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.



# ‘బేబి’ డైరెక్టర్ సినిమాలో కిరణ్ అబ్బవరం

‘బేబి’ దర్శకుడు సాయి రాజేశ్.. మరో ప్రేమకథతో వచ్చేందుకు రెడీ అయ్యాడు. కాకపోతే ఈసారి స్టోరీ అందించడంతో పాటు నిర్మాతగా వ్యవహరించాడు. కిరణ్ అబ్బవరం, గౌరీ ప్రియ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న ఈ సినిమాకు ‘చెన్నై లవ్ స్టోరీ’ అనే టైటిల్ ఫిక్స్ చేయడంతో పాటు తాజాగా గ్లింప్స్ రిలీజ్ చేశారు. దాదాపు రెండు నిమిషాలున్న వీడియోతో స్టోరీ ఏంటనేది చూచాయిగా చెప్పేశారు. హీరోయిన్ తొలి ప్రేమ ఎంత గొప్పదో చెబుతుంది. హీరోకి మాత్రం తొలిప్రేమపై నమ్మకం ఉండదు. తొలిప్రేమ అంత తోపేం కాదు అనే టైప్. అలాంటి వీళ్లిద్దరూ ప్రేమలో ఎలా పడ్డారు? ఈ మజిలీలో ఎలాంటి అనుభవాలు ఎదుర్కొన్నారు? అనేదే స్టోరీలా అనిపిస్తుంది. రెగ్యులర్‌గా హైదరాబాద్‌లో కాకుండా ఈసారి స్టోరీ సెటప్ అంతా చెన్నైలో ఉండనుంది. అంటే ‘ప్రేమలు’ అనే మలయాళ సినిమాలో హైదరాబాద్‌ని చూపించినట్లు.. ‘చెన్నై లవ్ స్టోరీ’లో చెన్నైని చూపించబోతున్నారు. గ్లింప్స్‌లో మెరీనా బీచ్, లైట్ హౌస్ చూపించారు. ఇకపోతే ఈ చిత్రానికి ఎస్కేఎన్, సాయి రాజేశ్ నిర్మాతలు కాగా.. రవి నంబూరి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. మణిశర్మ సంగీతమందిస్తున్నారు. త్వరలో రిలీజ్ వివరాలు ప్రకటించనున్నారు.



# అప్పుడేమో డిజాస్టర్.. ఇప్పుడేమో రికార్డులు తిరగరాస్తోంది!

‘ఖలేజా’ సినిమాతో నిండా మునిగాడు నిర్మాత సింగనమల రమేశ్. కొమురం పులి, ఖలేజా సినిమాలతో ఏకంగా రూ.100 కోట్లు నష్టపోయానని ఆ మధ్య తన బాధను వ్యక్తం చేశాడు. మహేశ్‌బాబు హీరోగా నటించిన ఖలేజా సినిమా షూటింగ్ జాప్యం ఒక కారణమైతే ప్రేక్షకులు దాన్ని డిజాస్టర్‌గా మల్చడం మరో కారణం. కానీ ఆ సినిమా ఇప్పుడు అద్భుతాలు సృష్టిస్తుండటం విశేషం! 2010లో త్రివిక్రమ్ డైరెక్షన్‌లో వచ్చిన ఖలేజా బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. కానీ తర్వాత టీవీల్లో మాత్రం జనాలు బాగానే చూసేవారు. అసలే కొంతకాలంగా రీరిలీజ్ ట్రెండ్ నడుస్తోంది. బిజినెస్‌మ్యాన్, సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, పోకిరి, ఒక్కడు.. ఇలా మహేశ్ సినిమాలే చాలావరకు రీరిలీజ్ అయ్యాయి. తాజాగా మహేశ్ తండ్రి, సూపర్‌స్టార్ కృష్ణ జయంతిని పురస్కరించుకుని ఖలేజాను 4కె వర్షన్‌లో రీరిలీజ్ చేశారు. ఇంకేముంది, మరోసారి జనం థియేటర్లకు క్యూ కట్టారు. కొత్త సినిమాలను సైతం పక్కకు నెట్టి ఖలేజా సినిమాను వీక్షిస్తున్నారు. కేవలం మూడు రోజుల్లోనే ఈ మూవీ రూ.11.83 కోట్లు రాబట్టినట్లు అధికారిక ప్రకటన వెలువడింది. రీరిలీజ్‌లో అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన తెలుగు చిత్రంగా ఖలేజా నిలిచింది. ఇది చూసిన అభిమానులు.. ఈ రికార్డులన్నీ కేవలం నీ వల్లే అవుతాయి సామి అంటూ కామెంట్లు చేస్తున్నారు.



# అనుష్క ‘ఘాటి’ రిలీజ్ ఎప్పుడంటే?

టాలీవుడ్ టాప్ హీరోయిన్ అనుష్క శెట్టి వెండితెరపై కనిపించి రెండేళ్లవుతోంది. ఈసారి ఆమె పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనుంది. ఘాటి చిత్రంతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఇందులో విక్రమ్ ప్రభు ప్రధాన పాత్రలో నటిస్తున్నాడు. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను ఏప్రిల్ 18న రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ పలు కారణాల వల్ల సినిమా విడుదల ఆలస్యమైంది. దీంతో తాజాగా కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. జూలై 11న ప్రపంచవ్యాప్తంగా ఘాటి చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు అధికారిక పోస్టర్ రిలీజ్ చేశారు. అందులో అనుష్క, విక్రమ్ ప్రభు నదిలో సంచులు మోసుకుంటూ వెళుతున్నారు. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై వంశీ కృష్ణారెడ్డి, రాజీవ్ రెడ్డి నిర్మిస్తున్నారు. నాగవెల్లి విద్యాసాగర్ సంగీతం అందిస్తున్నాడు. ఘాటి తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం , హిందీతో సహా పలు భాషల్లో విడుదల కానుంది. ‘వేదం’తర్వాత అనుష్క శెట్టి, దర్శకుడు క్రిష్ కలిసిన చేస్తున్న రెండో చిత్రమిది. అనుష్క, క్రియేషన్స్‌తో నాలుగోసారి కలిసి వర్క్ చేయడం మరో విశేషం. అనుష్క ఈ సినిమాతో పాటు మలయాళంలో కథనార్: ద వైల్డ్ సోర్సరర్ చేస్తోంది. ఇవి కాకుండా మరో నాలుగైదు సినిమాలు కూడా చేస్తున్నట్లు తెలుస్తోంది. కానీ అవేవీ బయటకు చెప్పకుండా అభిమానులను సస్పెన్స్‌లో ఉంచుతోంది.

# అందాల నిధి.. ఆశలన్నీ ఆ సినిమా పైనే..

చాలా కాలం తర్వాత అడియన్స్ ముందుకు రానుంది హీరోయిన్ నిధి అగర్వాల్. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ ఆశలన్నీ ఆ సినిమా పైనే ఉన్నాయి. తాజాగా సోషల్ మీడియాలో ఈ వయ్యారి షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. తెలుగు సినీప్రియులకు నిధి అగర్వాల్ ప్రత్యేకంగా పరిచయం అవసరంలేదు. టాలీవుడ్ ఇండస్ట్రీలో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న నిధి అగర్వాల్.. ప్రస్తుతం సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తుంది. ఇప్పటివరకు ఈ అమ్మడు నటించిన చిత్రాలన్నీ బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్స్ అయిన సంగతి తెలిసిందే. దీంతో ఈ బ్యూటీకి తెలుగులో అంతగా ఆఫర్స్ రాలేదు. కానీ తమిళంలో మాత్రం వరుస అవకాశాలు అందుకుంది. ఇప్పుడు తెలుగులో ఈ అమ్మడు నటిస్తోన్న లేటేస్ట్ మూవీ హరి హర వీరమల్లు. త్వరలోనే ఈ మూవీ అడియన్స్ ముందుకు రానుంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాపైనే నిధి ఆశలు పెట్టుకుంది. ఇప్పటివరకు వరుస డిజాస్టర్స్ అందుకున్న నిధి.. ఇప్పుడు భారీ హిట్టు కోసం వెయిట్ చేస్తుంది. ఇప్పటికే హరి హర వీరమల్లు సినిమాపై భారీ హైప్ నెలకొంది. మరోవైపు సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది నిధి. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. అలాగే ఇటీవల తన ప్రేమ, పెళ్లి గురించి వస్తున్న రూమర్స్ పై గట్టిగానే రియాక్ట్ అయ్యింది. సినిమాల్లో నటించే హీరోయిన్స్ గురించి చాలా రూమర్స్ వస్తాయని.. ముఖ్యంగా పర్సనల్ లైఫ్ మీదనే ఎక్కువగా ఫోకస్ చేస్తుంటారని.. ఏది అనిపిస్తే దాన్ని బయటకు అనేస్తారని.. ఇదంచా చాలా కామన్ అని అన్నారు.



Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com